


సంక్రాంతి సంచిక

ఆంధ్రసచిత్రవారపత్రిక

17-1-75 ✻ 55 పైసలు

మీరు చొక్కా మార్చుకొన్నప్పుడల్లా సుమారుగా రూ.1/- ఆదా చేయండి



మామూలు చొక్కాను గంజి పెట్టి ఉతికించి, ఇస్త్రీ చేయించి సరియైన రూపాన్ని కలిగించేందుకు సామాన్యంగా మీరు పెట్టే ఖర్చు ఆ మాత్రం ఉండే ఉంటుంది. నీటుగా ఉండేందుకు ఇది కొంచెం ఖరీదయిన ప్రయత్నమే మరి. పైగా 'టెరీన్'® బట్టలు లభిస్తూండగా అది అనవసరమైన ప్రయత్నమే కూడా. ఎందుకంటే, 'టెరీన్' బట్టలను ఇంట్లో హాయిగా ఉతుక్కోవచ్చు. గంజి పెట్టే పని లేదు. ఇస్త్రీ కొద్దిగా చేసినా, అసలు చెయ్యక పోయినా పరవా లేదు. బట్టలను కొనేటప్పుడు, వాటిపై 'టెరీన్' గుర్తు కోసం చూడడంలో ఎంతో లాభముంటుంది. 'టెరీన్' బట్టలు కొంచెం ఖరీదైనవే కావచ్చు. అయితే, మామూలు బట్టలకన్న అవి మూడింతలు మన్నిక గలవి. అంటే, 'టెరీన్'తో ఒక చొక్కాను కుట్టిస్తే, అదనంగా మరో రెండు చొక్కాలు సంపాదించినట్లే లెఖ్ఖ. ఈ రోజుల్లో అతి ఖర్చుకు పోకుండా, నీటుగా ఉండేందుకు ఏకైక మార్గం 'టెరీన్' బట్టలను కొనుక్కోవడమే.

బట్టలపై 'టెరీన్' ట్రేడ్‌మార్క్‌ను చూసినప్పుడు మీరు వాటి నాణ్యత గురించి ఆలోచించే పనే ఉండదు.

TERENE

®'టెరీన్'— కెమికల్స్ అండ్ ఫైబర్స్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

శ్రీ లక్ష్మీనారాయణ ఫిలింస్


శ్రీ రామాంజనేయ యుద్ధం

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: బాపు నిర్వహణ: ఎన్.ఎస్.మూర్తి

నిర్మాతలు: పొట్లూరి వెంకటనారాయణరావు,
ఎన్.బి.కె. ఉమామహేశ్వరరావు





ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)
శుక్రవారం : 17–1–'75
ఆనందనామ సం. పుష్యమాస శు. పంచమి
సంపుటము : *68* సంచిక : *18*
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

★

సంవత్సర చందా – రు. 31–20 పై.
ఆరుమాసాల చందా – రు. 15–60 పై.
విడిప్రతి వెల 55 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520003.

విషయానుక్రమణిక

త్వరలో "రంగుల వల" సీరియల్

బ్యాలెట్ పత్రం తెప్పించుకోవాల్సి యుంది.

దీపావళి కథలను మా పాఠకులు యీ వరుస క్రమంలో ఎన్నుకున్నారు. (1) దీపావళి, (2) పట్టుచీర, (3) స్వాభిమానం, (4) కుంటి[illegible]. రచయితల పేర్లను ఆ వరుసలో యీ క్రిందనే యిస్తున్నాము. వారికి లోగడ మేము ప్రకటించిన విధంగా రూ. 600, రు. 500, రు. 450, రు. 350 లను ఆ వరుసలో బహుమతులుగా పంపుతాము.

ఈసారి బహుమతులు పొందిన వారు కూడా కొత్త రచయితలు కావడం ఒక్కటే విశేషం. వీరిలో ముగ్గురు విద్యార్థులు, యింకా ప్రపంచానుభవంలో 'ఓనమాలు' నేర్చుకుంటున్నవారు కావటం కూడా విశేషం. ఈ కథల్లో [illegible]; [illegible] [illegible] కథ, [illegible] [illegible], [illegible] [illegible] [illegible] రచనల్లో యుంటున్న [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] కూడా [illegible] [illegible] [illegible].

* * *


మేము విశ్వసిస్తున్నట్లే యీ ఏడాది కూడా పాఠకులు యిచ్చిన 'తీర్పు' [illegible]. బ్యాలెట్ పత్రం [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

* * *


పాఠకులకు, రచయితలకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు అందరికీ మా సంక్రాంతి శుభాకాంక్షలు!



'దీపావళి' కథ రాసిన శ్రీ కా. శే. ప్రసాద్ పూర్తి పేరు కాటుమంచి శేషప్రసాద్. కాకినాడలో ఆటోమొబైల్ యింజనీరింగ్‌లో తొలి ఏడాది విద్యాభ్యాసం చేస్తున్న యీ యువకుడు (యిప్పటి ప్రకాశంజిల్లా) పెద చెరుకూరులో 1954 లో పుట్టారు. అయితే దీపావళి కథ కర్ణాటకరాష్ట్రం 'మాండ్య'లో వుండగా రాసి, అక్కడనుంచే పోటీకి పంపారు. పారితోషికం అందుకొనేవరకు కాకినాడ కాలేజీలో చేరారు.



'పట్టుచీర' కథ రాసిన శ్రీ కొల్లూరు కోటేశ్వరరావు కూడా విద్యార్థియే. బి. కాం. ఫైనలియర్ విద్యార్థి. వయసు 20 సంవత్సరాలు. అయిదుగురు అన్నదమ్ముల మధ్య మూడోవాడైన యీ యువ రచయిత చార్లెస్ డికెన్స్ [illegible] [illegible] కలవాడు. పట్టుచీర యితని తొలి రచన. ప్రయాణాలు చేయటం, స్నేహాలు చేసుకోవటం యితని సరదాలు. క్రికెట్ యితని వ్యాసంగం.



'స్వాభిమానం' రచయితగారి పూర్తి పేరు అయ్యలసోమయాజుల రామకృష్ణశర్మ కాని అంతా ఏ. యస్. ఆర్. శర్మ అంటుంటారు. అమలాపురం కాలేజీ పట్టభద్రుడైన యీయన బీహార్ రాష్ట్రంలో మాంఫుర్ హెడ్ వర్క్సులో ఉద్యోగం చేస్తున్నారు. వీరు లోగడ అంటే సుమారు దాదాపు పన్నెండు కాలం క్రితం ఆంధ్ర పత్రిక వార పత్రికలో 'రెండు పడులు', 'రెండు గదులు' అనే కథలు వ్రాశారు. వీరి వయస్సు 34 సంవత్సరాలు. శరత్ సాహిత్యంపై అభిరుచి[illegible].



'కుంటి[illegible]' కథారచయిత శ్రీ ప్రతాప రవిశంకర్ స్వగ్రామం [illegible] [illegible] పుట్టారు. గుంటూరులో బి. కాం. రెండోయేడు చదువు, చదువుకుంటూనే కథలు విస్తారంగా రాస్తున్న 20 సంవత్సరాల వర్ధమాన రచయిత. ఈ యువ రచయిత కథ ఒకటి పోయిన ఏడాది ఆంధ్ర పత్రిక వారపత్రికలో వచ్చింది. పేరు 'ప్రేమలేఖలు'.

ఉత్తరాలు

ముఖచిత్రం

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఏ. కోటేశ్వరరావు, (విజయవాడ)

సినిమాలు

27-12-74 నాటి పత్రికలో ఎం. [illegible] [illegible] "[illegible] కథ" [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

జి. [illegible] (అనకాపల్లి)

కథలు

"స్వరాజ్యం లేని [illegible]" కథ ద్వారా నేటి సమాజంలోని స్త్రీల మనస్తత్వాన్ని కళ్ళకు కట్టి [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible] [illegible] (హైదరాబాద్)

* * *

"[illegible] [illegible]" [illegible]. ఈ కథలో [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible] వచనం అనవసరంగా వున్నది.

నందిగామ [illegible]

ఫిలిం బ్యాలట్ : పాఠకులకు విజ్ఞప్తి

- ఏటా నిర్వహిస్తున్నట్లే ఈ ఏడుకూడా ఫిలింబ్యాలట్ నిర్వహిస్తున్నాము. పాఠకులు ఉత్సాహంగా పాల్గొంటారని ఆశిస్తున్నాము.
- బ్యాలట్‌పత్రాన్ని నింపేముందు యీ నిబంధనలు గమనించమని కోరుతున్నాము.
- ఆంధ్ర సచిత్ర వార పత్రికలో ప్రకటించిన బ్యాలట్ పత్రాన్ని మాత్రమే వాడాలి. వేరే కాగితం పై వ్రాసినవి చెల్లవు.
- పత్రంలో ఎన్నుకున్నవారి పేర్లు స్పష్టంగా, విడివిడిగా సిరాతోనే వ్రాయాలి. పంపినవారి పూర్తి పేరు, చిరునామా వుండితీరాలి. కవరుపై 'సినిమా బ్యాలట్' అని వ్రాయడం అవసరం. బ్యాలట్ పత్రాలను సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అన్న చిరునామాకి పంపాలి.

ముగింపు తేదీ : 7-2-75

— — — — — — ఇక్కడ కత్తిరించండి — — — — — —

ఆంధ్రసచిత్ర వారపత్రిక ఫిలిం బ్యాలట్ పత్రం

[1] ఉత్తమ చిత్రం	
[2] ఉత్తమ దర్శకుడు	
[3] ఉత్తమ నటుడు	
] ఉత్తమ నటి	
[5] ఉత్తమ సహాయ నటుడు	
[6] ఉత్తమ సహాయ నటి	
[7] ఉత్తమ హాస్య నటుడు	
[8] ఉత్తమ సంగీత దర్శకుడు	

పంపినవారి పేరు..

పూర్తి చిరునామా..


....

— — — — — — ఇక్కడ కత్తిరించండి — — — — — —

సంక్రాంతి జ్వాలలు

దాశరథి

చీకటి చీర కట్టుకుని
ఆకలి రైక తొడుక్కుని
శోకంతో కుమిలిపోతున్న లోక కన్యను
చెరపడుతున్నాడు కాల రాక్షసుడు
చుక్కలు చూస్తున్నాయి
నక్కలు కూస్తున్నాయి
ఆదుకోలేక అమాయక జీవులు
అడుగు వెనక్కు వేస్తున్నాయి
నిరాశలు నిప్పుమరటలై రేగుతున్నాయి
దురాశలు దుందుభులై
మోగుతున్నాయి
ఆశకు ఆయువు తీరిపోయిందా ?
అవని అశాంతి యవనికలో
దాగిపోయిందా ?
ఇది కథకాదు, కాలుతున్న సొద
ఇది యెదలో సాగుతున్న రొద ;
దీన్ని కలకాలం భరించలేం కద !
అందుకే సమరం సాగింతాం, పద !
చూపుల సెర్చిలైట్లకు అడ్డంగా
దాపురించిన ఈ అంధకార గంగ
ఆలోచనా లోచన కాంతి పథంలో
అదృశ్యమైపోతుంది ఒక్క క్షణంలో
ఈ భయంకర బాధామయ ధాత్రి
ఇక ప్రియంకరమౌతుంది ఈరాత్రి;
వ్యాపిస్తున్నై సంక్రాంతి జ్వాలలు
అవి మానవతా మందార మాలలు !!



"సంక్రాంతికి అమ్ముకుంటానని టన్ను ముగ్గు కాంట్రాక్టు తీసుకున్నావ్‌గా నెత్తిన కొంగేసుకున్నావే ? !"

"ఏంచెప్పను స్వామీ! అందులోసగంముగ్గు మా ఆవిడే వాడేసుకుంది."



"సుబ్బి సుబ్బి గౌబ్బెమ్మా! శుభము నివ్వావే!"

ధనుర్మాసంనుండే గొబ్బిపూజలు ప్రారంభవుతాయి. ఈ పూజలు సంక్రాంతి భోగిపండుగతో అంతమవుతాయి. 'మాసానాం మార్గశీర్షోహం' అన్నాడు శ్రీకృష్ణ భగవానుడు. అలాంటి మార్గశీర్ష మాసంలో ఈ ధనుర్మాసం వస్తున్నది. ధనుర్మాసంలో భూదేవి అంశంగా జన్మించిన గోదాదేవి తన పరిసరాలను వ్రేపల్లెగా, చెలికత్తెలను గోపకన్యలుగా భావించుకుని విలిబుత్తూరులోని రంగనాథస్వామినే శ్రీకృష్ణమూర్తిగా, తానే గోపికగా భావించుకుని ఆ శ్రీమన్నారాయణునిలో ఐక్యమొందాలనే తపనతో నెల్లాళ్ళు శ్రీ వ్రతాన్నాచరించి భోగిరోజున ఆ దేవదేవునిలో ఐక్యమైపోయింది. శ్రీ వ్రతమునే ధనుర్మాస వ్రతమని కూడా అంటారు. ఈ ధనుర్మాసవ్రతం నాటినుండే అందరికీ ఆదర్శప్రాయమైపోయింది.

ఉదయాన్నే గోమయంతో కళ్ళాపుజల్లి వాకిళ్ళల్లో వికసించిన పుష్పాకృతిలో ముగ్గువేసి గోమయంతో గొబ్బిళ్ళనుచేసి పసుపూ కుంకుమలతో ఆ గొబ్బిళ్ళను అలంకరించి పైన గుమ్మడి పూవులను పెడతారు. ఆ ముగ్గును గొబ్బిముగ్గు అంటారు.

'గొబ్బి' అనే పదం 'గోవు' శబ్దంనుండి పుట్టిందని కొందరంటున్నారు. 'గర్బ' శబ్దభవమని అనడం కూడా కద్దు. 'గోపి' శబ్దంలోంచి వచ్చిన పదమే 'గొబ్బి' అని మరి కొందరు అంటున్నారు.

'గుమ్మడేడే గోపిదేవి
గుమ్మడేడే కన్నతల్లి
గుమ్మడిని పొడచూపగదెమ్మా
అమ్మా గోపమ్మా'

—అని మేల్కొల్పుతారు తెలుగు పడతులు 'గొబ్బిళ్ళ'ను.

పరమశివుడు అభిషేకప్రియుడైతే శ్రీ మహావిష్ణువు అలంకారప్రియుడు. అందుకే ఈ ధనుర్మాసం నెల్లాళ్ళ విశేషంగా విష్ణ్వాలయాల్లో అలంకరించబడి అర్చనలందుకొంటాడా శ్రీమన్నారాయణుడు. ఈ నెలరోజుల్లో తెలుగుదేశంలో ఎక్కడచూసినా కళారాధన, కళాపోషణ విరివిగా కనిపిస్తాయి. గృహిణి ఉదయాన్నే మేల్కొని గోమయంతో కళ్ళాపుజల్లి ఉత్తమ కళాసృష్టిని ప్రారంభిస్తుంది. అంతకు ముందు ఎక్కువగా గృహాల్లో గృహాంగణాల్లో మాత్రమే చోటు చేసుకునే ముగ్గులు బజారు కెక్కుతాయి. వివిధ రంగులతో అత్యంత శోభాయమానమైన పలురకాల ముగ్గులు వారి కళాపిపాసకూ, కళాభిజ్ఞతకూ, కళాభిరుచికీ సంకేతాలు. ఈ ముగ్గుల్లోని కళాతత్వము, జాతీయత, రమ్యత, శాస్త్రీయత, ఆరోగ్య ఆధ్యాత్మిక సూత్రాలు చాలా విధాలుగా ప్రశంసనీయాలే.

అనుదినమూ ఏకకాలంలో ఊరంతా గోమయంతో కళ్ళాపు జల్లబడి, ముగ్గులు వేయబడడంతో ఈ కాలంలో సాధారణంగా సాంక్రమిక వ్యాధులకు గురిచేసే చాలా సూక్ష్మక్రిములు నశించిపోయి, తద్వారా సంభవించనున్న అనారోగ్యతనుండి రక్షించుకోబడటం జరుగుతుంది. క్రిమిహారిఅయిన గోమయం విషవాయు పిశాచికాది దోషాలను పోజేస్తుంది. రాతిముగ్గు అయినా, గుల్లముగ్గు అయినా క్రిమి సంహారులుగానే పనిచేస్తాయి. ఇవి ఉష్ణాన్ని కలిగించగలవు.

ఆ రంగురంగుల ముగ్గుకు మధ్యన గొబ్బిళ్ళు పెట్టి వేడుకలు చేస్తారు. కన్నె పిల్లల హడావిడి ఇంకా సంక్రాంతి వారం పదిరోజులుందనగానే మరింతగా ఎక్కువ అయిపోతుంది. అప్పుడు 'సంధ్యగొబ్బి' పెట్టడం ప్రారంభిస్తారు. సంధ్యా సమయంలో పెట్టబడే గొబ్బిళ్ళు గనుక 'సంధ్య గొబ్బి' అనే పేరు వచ్చింది మామూలుగా రోజూ ఉదయాన్నే చేసే గొబ్బిళ్ళకన్నా ఇవి కాస్త పెద్దవిగా ఉంటాయి. ఆ పడుచు పిల్లలంతా గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతారు దీనినే గొబ్బితట్టులంటారు.

'సుబ్బి గొబ్బెమ్మా శుభము నివ్వావే
తామర పువ్వంటి తమ్ముణ్ణివ్వావే
చేమంతి పువ్వంటి చెల్లెల్నివ్వావే
మల్లె పువ్వంటి మామ నివ్వావే
అరటి పండంటి అత్త నివ్వావే'

అని పాడుతూ 'మొగలిపువ్వంటి...' వరకురాగానే ఆ కన్నెపిల్లల కళ్ళల్లోంచి సిగ్గువచ్చి బుగ్గలమీదికి ఎక్కిపోతుంది. అంతలోనే కొందరు కొంటెకోణంగులు గవ్వలు నింపిన డబ్బాను మ్రోగించినట్లుగా 'గలగలా' నవ్వేస్తుంటారు. పెద్ద ముత్తయిదువల మందలింపులతో ఆగలగలాలాడేనవ్వుల్లోనే 'మొగుణ్ణివ్వావే' కలసిపోతుంది.

ఇలాంటి పాటలెన్నో ఈ సందర్భంగా పాడబడుతాయి. ఈ పాటలను బట్టి గోదాదేవివలెనే తమ కోర్కెల్నిఫలింపజేసుకోడానికిగాను ఈ గొబ్బి పూజలు చేసి వేడుకలు జరుపుతున్నారని అర్థమవుతున్నది.

—శ్రీరామ లక్ష్మీనారాయణమూర్తి

1974 లో తెలుగు చిత్ర పరిశ్రమ తీరుతెన్నులు

1974 సంవత్సరంలో మొత్తము 70 తెలుగు చిత్రాలు విడుదలైనాయి. అందులో 60 చిత్రాలు డైరెక్టు టేక్, 10 డబ్బింగ్. గత సంవత్సరంలో వలెనే యీ సంవత్సరంలో కూడా చిత్రాల సంఖ్య సమానంగా వుంది. అయితే యీ సంవత్సరం విడుదలైన 60 డైరెక్టు టేక్ చిత్రాలలో 20 చిత్రాల వరకు మరొక భాషనుండి పునర్నిర్మింపబడినచిత్రాలు. నవలాధారంగా 7 చిత్రాలు విడుదలైనాయి. తెలుగు చిత్రపరిశ్రమలో తొలిసారిగా సినిమాస్కోప్ వర్ణ చిత్రాలు రెండు విడుదలైనాయి. ఈ రెండింటి లోనూ హీరో కృష్ణ నటించడము, హీరో కృష్ణ యీ సినిమాస్కోప్ చిత్రాలు నిర్మించి తెలుగు చిత్రపరిశ్రమకు కీర్తిని గడించడము విశేషము.

గత సంవత్సరంలో 13 మాత్రమే కలర్‌చిత్రాల్లు విడుదలకాగా యీ సంవత్సరం 24 వర్ణ చిత్రాలు విడుదలైనాయి.

విడుదలైన మొత్తం 60 డైరెక్టు టేక్ చిత్రాలలో 10 చిత్రాలకు లాభాలు రాగా 10 చిత్రాలు నిర్మాణపు ఖర్చులను రాబట్టుకోగలవని అంచనా వేయబడుతోంది. జిల్లాలవారి అమ్మకాలు కూడ కొంత సహాయపడ్డాయి. కథా సంవిధానం, ఫ్యామిలీ సెంటిమెంట్‌తో కూడిన చిత్రాలు, భారీ సెట్టింగ్‌లు పెద్ద నటీనటులు లేకపోయినా విజయవంతం కావడం గమనించదగిన విషయం. జానపద చిత్రం ఒక్కటి మాత్రమే విడుదలైంది. పౌరాణిక చిత్రం ఒక్కటైనా విడుదల కాలేదు. చిన్న బడ్జెట్ చిత్రాలు (ఓ సీత కథ, నీడలేని ఆడది, ఇంటింటోతు భార్య, ఆడ పిల్లల తండ్రి, నోము మొదలైనవి) విజయవంతంకాగా హంగులు, రంగులు వున్న చిత్రాలు కొన్ని ఆశించినంత విజయాన్ని సాధించలేక పోయాయి. ఈ సంవత్సరం అందరూ కొత్త తారలతో నిర్మింపబడిన నీడలేని ఆడది చిత్రం విజయవంతమైంది. జయసుధ, కె. విజయ, జయప్రద, రంగనాద్, గిరిబాబు, పద్మప్రియ, దేవదాసు, శరత్‌బాబు, హరికృష్ణ, బాలకృష్ణ, మొదలగు వారు తెలుగు తెరపై ప్రకాశించారు.

చిత్ర నిర్మాణము : అన్ని వస్తువుల ధరలతో బాటు పెట్రోలు, వస్త్రాలు, ప్లైవుడ్, పెయింట్స్ లేబర్‌వేజెస్, పెరుగుదల కారణంగాను, విద్యుచ్ఛక్తి కోత కారణంగాను, ముడిఫిలిం, కెమికల్స్ కొరత కారణంగాను, వర్క్‌టు రూల్ వంటి సమస్యల కారణంగా 1974 సంవత్సరాంతములో చిత్ర నిర్మాణం వ్యయం పెరిగింది. ఇక చిత్రాల సంఖ్య తగ్గవచ్చునేమో ?

విషాద సంఘటనలు

తెలుగుచిత్ర పరిశ్రమలో ఎంతో కాలంగా ఉంటూ ప్రజా మన్ననలు, ప్రభుత్వ అవార్డులు పొందిన నాగయ్య, ఘంటసాల, వి. రామచంద్రరావు, జూనియర్ శ్రీరంజని, కోదండపాణి, మీర్జాపురం రాజా, డి. ఎల్. నారాయణ, యస్. వి. రంగారావు, రమణారెడ్డి—అమరజీవులైనారు.

పరిశ్రమ-ప్రభుత్వము:- ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనపు వినోదపు పన్ను విధించడముతో, సామాన్య మానవుడికి అతి చౌకగా వినోదం పొందే సినిమా కూడా మిగిలిన అన్ని వస్తువుల ధరలతోపాటు తారాస్థాయి. ప్రవేశ రుసుము చెల్లించ లేకపోవడం జరిగింది. ఈ అదనపు పన్ను క్రింది తరగతి ప్రేక్షకుని క్రుంగదీసింది.


1970,' 71,'72 సంవత్సరాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన నందీ అవార్డుల బహుమతీ ప్రదానం యీ సంవత్సరం సెప్టెంబరులో జరిగింది. హైదరాబాద్‌లో నిర్మించబడే చిత్రాలకు సబ్సిడీ 50,000 నుండి 1,00,000 లకు పెంచడము జరిగింది. 1973 లో విడుదలైన చిత్రాలకు కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన బహుతులలో యే ఒక్క బహుమతికి మెరిట్ సర్టిఫికెట్‌కైనా తెలుగుచిత్రం నోచుకోలేదు. దీనిని తీవ్రంగా విమర్శించడము జరిగింది. పద్మభూషణ్ శ్రీ బి. యస్. రెడ్డికి, రెండవసారి ఊర్వశి అవార్డు గెలుపొందిన శ్రీమతి శారదకు యీ సంవత్సరంలో ఆంధ్రఫిలిం ఛాంబర్ సన్మానం జరిపింది. నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు మూడు దశాబ్దాల నట జీవితం యీ సంవత్సరంలో పూర్తి చేసుకున్నారు.

కాగితం కరువు కారణంగా ప్రభుత్వం విధించిన ఆంక్షల మేరకు వాల్ పోస్టర్లు, లీవ్ లెట్స్ మొదలగు వాటి సైజు తగ్గింది.

పంపిణీశాఖ:—గత సంవత్సరంకంటే యీ సంవత్సరంలో పంపిణీశాఖలో చాలా మార్పులు వచ్చాయి. డిస్ట్రిబ్యూటర్లు, హక్కుదార్లు, ప్రాంతాల వారి హక్కుదార్లు, జిల్లాల వారి హక్కుదార్లు, జిల్లాల వారి పంపిణీదారులు పరిశ్రమలోకి ప్రవేశించారు. జిల్లాలవారి అమ్మకాలు ఎక్కువైనాయి. కొనుగోలుదారులు కూడా ఎక్కువైనారు. ఈ విధంగా కొత్త వారు పరిశ్రమలోకి ప్రవేశించడం ద్వారా 75 లక్షలు పరిశ్రమలోకి రాబడినవి.


—శ్రీ కాట్రగడ్డ నరసయ్య.

మీరు, మీ జీవితంలో బాధ్యతలు లేక, సంతోషముగా గడపవలసిన కాలాన్ని, మొటిమలు, మచ్చల మందు కొరకు వెదకుతూ గడిపి వేస్తారా....లేక వాటిని తక్షణం వదిలించుకుంటారా?



రక్త దోషాంతక్,

మొటిమలు, మచ్చలకు మూలకారణములను తొలగించే సాటిలేని లోపలికి తీసుకునే మందు



స్వచ్ఛమైన, ఆరోగ్యమైన రక్తము మీకు తాజా అయిన, దోషములేని, తెల్లని శరీరపు కాంతిని ఇస్తుంది. అందుకు భిన్నంగా, కలుషిత రక్తమువలన మొటిమలు, మచ్చలు కలుగుతాయి.

కలుషిత రక్తమునకు కారణములు ఏమిటి?

1. విష పదార్థములు: మీ పొట్ట సరిగా లేకపోతే, హాని చేసే విష పదార్థములు రక్తములోనికి పంపబడతాయి. ఫలితము: కలుషిత రక్తము.

రక్త దోషాంతక్, మీ పొట్టను శుభ్రము చేసి, విష పదార్థములను నాశనము చేసి, మీ రక్తమును స్వచ్ఛముగా ఉంచి అనేక రకాల మూలికల సారములను కలిగి ఉంటుంది.

2. ఎక్కువ పైత్యరసము: మీ లివర్ సరిగా పని చేయకపోతే, మీ రక్త ప్రసరణ ఎక్కువ ఎసిడిక్ సరఫరా, పనికిరాని పైత్యరసములను పొందుతుంది. ఫలితము: కలుషిత రక్తము.

రక్త దోషాంతక్, మీ లివర్‌ను శుభ్రము చేసి, మీ రక్తమును స్వచ్ఛముగా ఉంచుతుంది.

3. ప్రాణవాయువు కొరత: ప్రాణవాయువు మీ ఊపిరి తిత్తులలోని రక్తమును శుభ్రపరుస్తుంది. ఊపిరి తిత్తులు సరిగా లేకపోతే, తగినంత ప్రాణవాయువు ఉండదు. ఫలితము: కలుషిత రక్తము.

రక్త దోషాంతక్ ఊపిరి తిత్తులపైన పనిచేస్తుంది. దీనివల్ల, మీ శరీరములో శుభ్రమైన రక్తము ప్రవహిస్తుంటుంది.

రక్త దోషాంతక్ మాత్రమే, మొటిమలను, మచ్చలను నాశనము చేయటానికి లోపలనే 3 విధములుగా పని చేస్తుంది మరియు మీ ముఖమునకు ఆరోగ్యమైన, అందమైన వెలుగును ఇస్తుంది.

రక్త దోషాంతక్‌ను ఒక 20 రోజులు మాత్రమే ఉపయోగించి, మీ మొటిమలు, మచ్చలపైన కలిగే అసాధారణమైన అభివృద్ధిని గమనించండి.

"మచ్చలు, మొటిమలు, నా జీవితంలో బాధ్యతలు లేక ఎంతో సంతోషముగా గడపవలసిన కాలాన్ని ఒక పీడకంగా మార్చాయి" అని బెడ్‌ఫోర్డ్‌షైర్, ఇంగ్లండుకు చెందిన శ్రీమతి గ్రేస్ పటేల్ చెప్పినారు.



"దాదాపు అవసరమయ్యే ప్రతి వస్తువుల నన్నిటిని ప్రయత్నించాను...లోషన్లు, క్రీములు, సబ్బులు, పాలు మొదలగునవి కాని ఏదీ పనిచేయ లేదు. వివాహము అయి భారతదేశం వచ్చేక, తెలిసిన వారొకరు రక్త దోషాంతక్ ప్రయత్నించమని సలహా ఇచ్చేరు. నాకు ఈ ఓరియంటల్ వస్తువులలో ఏ మాత్రమూ నమ్మకము లేదు. కానీ ఎందుకు ప్రయత్నించకూడదని అనుకున్నాను. ఇప్పుడు నా ముఖమునకు ఏమైందో మీరే చూడండి. గత 6 నెలలుగా ఒక్క మొటిమ కూడా లేదు".

ఆఫాలి ఫార్మాసెటికల్స్ లిమిటెడ్

రక్త దోషాంతక్

అప్పే గ్రూపువారి ఎంటర్‌ప్రైజ్
స్టేషన్ రోడ్, అహమద్‌నగర్

పాపాయి నవ్వింది

గొల్లా సత్యనారాయణ

పాపాయి అందంగా లేదని పార్వతికి బాధగా వుంది. ముందు పుట్టిన అబ్బాయిలు యెంతో అందంగా వుంటారు. భర్త అందగాడు; తాను సరేసరి చదువుకొనే రోజుల్లో కాలేజీ బ్యూటీ...యిద్దరు అబ్బాయిల తర్వాత అమ్మాయి పుట్టాలని, ఆ అమ్మాయి అందరి అందం పుణికి పుచ్చుకోవాలని కలలు కనింది.

అమ్మాయి పుట్టింది గాని అందంగా లేదు ... చప్పిడిముక్కు — చామన ఛాయ — పొట్టిగా బొద్దుగా వుంది. అదే పార్వతికి వ్యథగా వుంది.

పాపాయి పార్వతి వొడిలో తనకివేమి పట్టనట్టుగా నిశ్చింతగా నిద్రపోతుంది. ఆ నిద్ర చూడగానే పార్వతికి చిరుకోపం వచ్చింది. 'యీ మొద్దుకెలా పెళ్లిచేయాలో! ... దానికేమి కన్నవారిదే కదా కష్టం భర్తను వెదికి తీసుకరావటం! ...'' పార్వతి చికాకుతో తలయెత్తి చూచింది. యెదురింటి తోటలో వాళ్ల ఛీఫ్ భార్య శ్యామసుందరి తోటమాలికి యేమో చెప్పతుంది. వాడు వినయంగా తోటలోని పూలు దోసిలితో తెచ్చి ఆమెకు యిస్తున్నాడు. మబ్బు చాటున వున్న సూర్యుని వెల్తురు ఆమె ముఖం మీద ప్రకాశ వంతంగా పడింది. నల్లగా, లావుగా, చప్పిడి ముక్కుతో పొట్టిగావున్న శ్యామసుందరి దేనికో నవ్వుతూంది... ఆమెను చూడగానే పార్వతికి యేదో విడివడని సమస్య తీరి పోయినట్లని పించింది. వాళ్ల పాపాయిలో ఆమె పోలికలు కొట్టవచ్చినట్లుగా వున్నాయి. పార్వతికి చిన్న నవ్వు వచ్చింది ... ఆమె తమ కెక్కడా సంబంధం లేదు ... కాని ఆమె పోలికలు పాపాయికి వచ్చాయి. పెద్దయితే అచ్చం ఆమెలానే వుంటుంది కాబోలు ... పాపాయి



కడుపులో పడినప్పటి నుండి రోజూ ఆమెనే చూస్తూ, ఆమె రూపాన్ని యేవగించుకుంటూ వుంది. కడుపుతున్నప్పుడు దేన్ని యెక్కువ తలచుకుంటే అలాంటి పిల్లలే పుట్టుతారని యెక్కడో చదివినట్లు జ్ఞాపకం వచ్చింది. యిదియేమి కర్మరాబాబు అని నిట్టూర్చి మెల్లిగా పాపాయిని మంచం మీద పడుకోబెట్టి లేవబోయింది ...

''పార్వతీ...'' అన్న పిలుపు విని ఆగి పోయింది. యే రూపాన్ని చూడగూడదను కుంటూందో ఆ శ్యామసుందరి ఆమె యింటి గుమ్మంలో నిలబడి యుంది. పార్వతి హడావుడిగా లేచి తమ బాస్ భార్యను మర్యాద చేయబోయింది.

''వుష్ ... పాపలేస్తుంది ...'' అంటూ కుర్చీ మంచం దగ్గరికి లాక్కుంటూ కూర్చుంది శ్యామసుందరి. నిద్రపోతున్న పాపాయి ముఖంలోకి ఆనందంతో చూస్తుండి పోయింది.

పార్వతి శ్యామసుందరిని తేరిపారచూచింది. యేనాడూ లేని విమర్శనా దృష్టి వచ్చింది ఆ రోజు. నలుపువైపు మొగ్గుతూ వున్న చామన ఛాయ— మోతాదును మించిన లావు-పొట్టితనం. కొట్టవచ్చినట్లున్న చప్పిడి ముక్కు— కాని ఆమె ముఖం ఆనందంతో విప్పారియుంది. తలకు పోసుకున్న తలలో పాపిడి మధ్యలో తెల్లటి వెంట్రుకలు— పట్టుచీర— మెడలో ముత్యాల హారం...అలా చూస్తూ వుండి పోయింది. శ్యామసుందరిలో యేదో తృప్తి, నిండుతనం ప్రస్ఫుటంగా కానవస్తున్నాయి.

తన మీద నిలచిన చూపులనప్పుడే గమనించినట్లు శ్యామసుందరి "ఏమిటోయి అలా చూస్తున్నావు? ముసలితనంలో యీ ఆమెకీ అలంకారాలు యెందుకని కదూ? యీరోజు మా మేరేజిడే..."అంటూ యెంతో సిగ్గుపడి పోయింది. చిన్న చిరునవ్వు నవ్వింది. "అంతే కాదు. యీ రోజు నా లక్కీడే... యీ రోజే మా శ్రీవారు నన్ను కాలేజీలో చూచారు. వారు నాకంటే మూడేళ్ళ సీనియరు. ప్రిన్సిపాల్ రూములో నుండి వస్తున్న నన్ను చూచారట. అమాంతం నన్ను ప్రేమించారట..."

పార్వతి నవ్వింది. శ్యామసుందరి గలగలా నవ్వేసింది. "అంత అందంగా వుండే చిట్టిబాబుగారు యీ అనాకారిని ఎలా ప్రేమించారని ఆశ్చర్య పోతున్నావు కదూ!... మా పెళ్లి అయిన యీ ముప్పయి సంవత్సరాలలో నా విశాల నేత్రాలు, వంకీలు తిరిగిన జుట్టు— మధురమైన భావాలు మా శ్రీవారు పొగడని రోజు లేదు...చాలామంది డబ్బుచూచి నన్ను చేసుకున్నారనుకుంటారు. కాని మా పెళ్లి నాటికి మా నాన్నగారు పేద బడిపంతులు. అప్పుడే వుద్యోగంలో కాలుపెట్టిన శ్రీవారు... యింత త్వరలో పెద్ద ఆఫీసరవటానికి నేను, నేను వారింట్లో కాలు పెట్టినవేళ అంటారు. కాని వారి సామర్థ్యం అని యెప్పుడూ ఒప్పుకోరు పార్వతీ!"ఆమె కన్నులు తృప్తి ఆనందంతో మెరిసి పోతున్నాయి.

పార్వతికి కనువిప్పు కలిగినట్లయింది. ఆమె చెప్పినవన్నీ నగ్న సత్యాలు... యీ రోజు ఆమె కుమారులు, అల్లుళ్లు ఆఫీసర్లు. ఎంతో ఆనందంగా వున్నారు. చిట్టిబాబుగారికి శ్యామసుందరి అంటే ప్రాణం. వారిది ఆదర్శ దాంపత్యం... అందానికీ సుఖ జీవనానికి సంబంధం లేదు...

పాపాయి కదలినట్లయి పార్వతి పాపను చూచింది. రెండు కన్నులూ తెరచి తన వైపు చూచి కేరింతాలు కొట్టింది. తన్నుగురించి గాని తల్లిమనసులోని బెంగ గాని పాపకు పట్టినట్లు లేదు. పాపవి విశాల నేత్రాలు— వంకీలు తిరిగిన జుట్టు. నవ్వితే యెంత అందంగా బుగ్గలు సొట్టలు పడుతున్నాయి. తొడలు పనసతొనలు ... అంతవరకు తాను గుడ్డిదయింది. పాప యెంత అందంగా వుంది!

శ్యామసుందరి లేచి నిల్చుంది. పాప రెండు బుగ్గలు చిదిమి ముద్దుపెట్టుకుంది. "వని వుంది వస్తానోయి! మీ పాప నవ్వులు తీయని వెన్నెలలోయి...లక్కీ బేబి ... ఎవరి గృహం పావనం చేస్తుందో!" మరల ముద్దాడి వెళ్లిపోయింది.

పార్వతి హృదయంలో మబ్బులు వీడిపోయాయి. పాపాయి పార్వతిని చూచి మురిపెంగా నవ్వింది.

దగాపడ్డ తమ్ముళ్ళు

దేవరకొండ మురళి



"ఏం తీసుకుంటావు ?"

"కాఫీ చాలు."

"బ్రతికించావు." నవ్వి అన్నాడు రాజారావు. "నిరుద్యోగి అయిన పోస్టు గ్రాడ్యుయేట్ దగ్గర కాఫీకి సరిపడే కంటె ఎక్కువ డబ్బులుండవు"

వసుధ నవ్వలేదు.

సర్వరుకి రెండు కాఫీ చెప్పాడు. సర్వరు వెళ్లిపోయాడు.

రాజారావుకి ఎక్కడ మొదలు పెట్టాలో తెలియలేదు. చేతివేళ్లు చూసుకుంటూ అన్నాడు. "పరీక్షలనుకుంటాను. బాగా దువుతున్నావా ?"

అవుతాను"

ఆగి రాజారావే అన్నాడు నెమ్మదిగా మీగురించి ఇంట్లో ఏమనుకుంటున్నారు?"

"ఏమీ అనుకోవటం లేదు" టక్కున వచ్చింది జవాబు "మా నాన్నగారు నాకు వేరే సంబంధాలు చూస్తున్నారు."

"రెండు నెలల్లో ముహూర్తాలు అయిపోతాయిట. ఈలోపలే చేసెయ్యాలని పట్టుదలగా ఉన్నారు."

రాజారావేం మాట్లాడలేదు.

"మీ దగ్గర్నుంచి ఏ కబురూ లేకపోతే వివరు మటుకేం చేస్తారు?" ఈ మాటలని రాజారావుకేసి చూసింది. చిరునవ్వుతో చేతులు కట్టుకుని, తనవంకే సూటిగా చూస్తున్నాడు.

కోపం వచ్చింది వసుధకి. తన మాటలకే కాబోలు అంతసంతోషం !

"ఏం చెయ్యమంటావు వసుధా?"కుర్చీలో జారగిల బడి కూర్చున్న మనిషిలేచి నిటారుగా అవుతూ అన్నాడు. "పెళ్లి చేసుకోవటానికి ముఖ్యమయిన అర్హత మంచి ఉద్యోగం. చేసుకున్న తరువాత ఆర్థికంగా ఎవరిమీదా ఆధారపడకూడదు."

"ఒప్పుకున్నాను"అంది కొంచెం చల్లబడి.

"కాబట్టి ముందా అర్హత సంపాదించుకోవాలి నేను. తర్వాతే పెళ్లి."

"ఆమాటే చెప్పవచ్చుకదా, నాన్నగారికి?"

"నాకు మంచి వుద్యోగం దొరికేదాకా నీ పెళ్లి ఆపమని అడిగే అధికారం నాకు లేదనిపించింది."

"అధికారం!" వసుధ గొంతు వణికింది. "మరి, ఏ అధికారంతో ఇప్పుడు కబురుచేసి నాతో మాట్లాడుతున్నారు ?"

"అధికారంతో కాదు. మనం ఇలా మాట్లాడుకోవటం కొత్తకాదు. కాబట్టి అధికారంకాక మరేదైనా, నువ్వు ఉందనుకుంటే ఉంది. లేదనుకుంటే లేదు."

విసురుగా లేచింది. "నేను వెడ్తాను."

"అరెరే, ఏమిటిది? కూర్చో! ప్లీజ్!" కంగారుగా ఆమె చెయ్యి పట్టుకున్నాడు.

"వదలండి" ఆమె కళ్లలో నీళ్లు తిరుగుతున్నాయి.

"దయచేసి కూర్చో! ఎవరైనా చూస్తే బావుండదు. ప్లీజ్" ఆమె చెయ్యి వదిలేసాడు.

అప్పటికే లోపల చెదురుగా కూర్చునిఉన్న వాళ్లు వీళ్లకేసి చూస్తున్నారు.

తల వంచుకుని కూర్చుంది. ముఖం కందిపోయి వుంది.

సర్వరువచ్చి కాఫీకప్పులు మంచి నీళ్ల గ్లాసులు బల్లమీద ఉంచి వెళ్లిపోయాడు.

"తీసుకో" అన్నాడు తనో కప్పు తీసుకుంటూ.

మౌనంగా కప్పు అందుకుంది.

"ముందు మంచినీళ్లు తాగు" అన్నాడు



Thomas/DCM 15 m/tel

నవ్వుతూ.

"అఖ్కర్లేదు. థాంక్స్" అంది.

"ఐయాం సారీ వసుధా. నాకు ఎలా మాట్లాడాలో బొత్తిగా తెలీదు. ఆ సంగతి తెలిసికూడా ఎందుకంత కోపం తెచ్చుకుంటావు ?"

"నవ్వేడిపించటం ఒక్కటే తెలుసు మీకు" అంది కళ్లు తుడుచుకుని. అతను కుడిచెయ్యి టేబుల్ మీద ఆన్చే వుంచాడు — తను మళ్లీ లేస్తే పట్టుకోటానికా అన్నట్టు. అదిచూసి సిగ్గుపడింది వసుధ.

"నేనసలు చెపుదామనుకున్నది చెప్పనే లేదు. ఈ లోపల హడలెత్తించావు నన్ను" అన్నాడు.

"అలాగే చెపుదురుగాని ముందు చెయ్యి తియ్యండి బల్లమీద."

"ఓ! అలాగే" అని చెయ్యి వెనక్కి తీసుకుని నవ్వాడు.

"ఇప్పుడు చెప్పండి."

జేబులోంచి కవరు ఒకటి తీసిచ్చాడు ...

కవరు తెరిచి లోపల కాగితాన్ని బయటికి తీసి చదువుకుంది. హైదరాబాద్‌లో ప్రభుత్వ యాజమాన్యంలో నడుస్తున్న పెద్ద పారిశ్రామిక సంస్థ నుంచి వచ్చిన లెటర్ అది. స్టెనోగ్రాఫర్స్ ఖాళీలకి నలుగుర్ని సెలక్ట్ చేసినట్టు వుంది అందులో. సెలక్ట్ అయిన వారిలో రాజారావు పేరుకూడా వుంది. పేరు దగ్గర టిక్ చేసివుంది. లెటర్‌కేసి మెరుస్తున్న కళ్లతో చూస్తూ ఉండిపోయిన వసుధతో అన్నాడు "ఏమిటి ఆలోచిస్తున్నావు? సమయం మించి పోయిందనా ?"

రాజారావుకేసి చిలిపిగా చూస్తూ మాటకు మాట అప్పచెప్పింది. "మీరు మించిపోయిందనుకుంటే మించిపోయింది. లేదనుకుంటే లేదు."

* * *

కాలింగ్ బెల్ రెండోసారి మో?

తలుపు తెరిచిన శంకరం

నిలబడి వున్న శ్రీనివాస్‌ని చూసి త

" రండి. రండి. ఇప్పుడేనా రావటం అన్నాడు.

"ఒంటరిగా రాలేదు బావగారూ"అన్నాడు శ్రీనివాస్ లోపలికి వస్తూ. అప్పుడు చూశాడు శంకరం శ్రీనివాస్ వెనక గోడప్రక్కగా నిలబడివున్న సత్యవతిని.

"శంకరం! లోపలికెళ్లి నీ పని చూసుకో!" ఆఫీసు గదిముందు నిలబడి ఆజ్ఞాపిస్తున్నట్టుగా అన్నాడు. విశ్వనాథం.


తండ్రి మాట విని తలవంచుకుని లోపలికి వెళ్లిపోయాడు శంకరం. శ్రీనివాస్ దగ్గరికొచ్చి "కూర్చోవోయ్. ఇంటి దగ్గర్నుంచేనా రావటం ?" అన్నాడు తనో కుర్చీలో కూర్చుంటూ.

"నువ్వు లోపలికి వెళ్లు చెల్లాయ్" అన్నాడు శ్రీనివాస్ సూట్‌కేస్ చెల్లెలికిస్తూ.

లిప్తపాటు కాలంలో మామగారి కేసి భయం భయంగా చూసి, సూట్‌కేస్ అందుకుని అడుగులో అడుగువేస్తూ లోపలికి వెళ్లి ...ంది సత్యవతి.

...ా ప్రశ్నల తరువాత సూటిగా వ్యవ... దిగాడు విశ్వనాథం. "నగల ...స్తారా ?"

నెల రోజుల్లో మీకు మొత్తం డబ్బు ...స్తాము" అన్నాడు సాధ్యమైనంత



వినయంగా.

"మళ్ళీ ఇదొక నాటకమా?" కోపంగా లేచి నిల్చున్నాడు విశ్వనాధం.

"కోపం తెచ్చుకోకండి. ఇందులో నాటకం ఏమీ లేదు. నాకు ఉద్యోగం దొరికింది. నేనే మీకు డబ్బు తెచ్చి ఇస్తాను."

చిన్నప్పటి నుంచి ఎందులోను రాజీపడని, ఎవరిచేత, ఆఖరికి కన్నతండ్రిచేత కూడ చిన్న మెత్తుమాట పడటం సహించలేని అన్నయ్య, మామగార్ని బతిమాలుతుంటే, తలుపుచాటు నుంచి కళ్ళ నీళ్లు తుడుచుకుంది సత్యవతి.

"ఉద్యోగం దొరికిందా? జీతం ఎంత? నాలుగువేలా?" అని వెటకారంగా అడిగాడు విశ్వనాధం.

బలవంతాన కోపం అణచుకున్నాడు శ్రీనివాస్. తప్పదు.

"ఆరువందల దాకా వుంటుంది జీతం. హైదరాబాద్‌లో పెద్ద ఇండస్ట్రీలో సె ... గ్రాఫర్‌గా సెలక్ట్‌చేశారు నన్ను. నిన్నే వ ... లెటర్" అంటూ చేబులోంచి లెట ... చూపించాడు.

ముక్కుమీదకు జారివున్న కళ్లజోడులోంచి శ్రీనివాస్ వైపు ఒకసారి అనుమానంగాచూసి, కళ్లజోడు సర్దుకుని లెటర్‌కేసి దృష్టిసారించాడు.

నిజమే. సెలక్ట్ చేసిన నలుగురిలోను శ్రీనివాస్ పేరు ఉంది. పేరు దగ్గరటిక్ చేసి ఉంది.

ఎందుకైనా మంచిదని ఆమూలాగ్రంగా చదవసాగాడు. నుదుట పట్టిన చెమటను కర్చీఫ్‌తో తుడుచుకుంటూఅన్నాడు శ్రీనివాస్. "నేను ఉద్యోగంలో జేరగానే అప్పు ఇవ్వటానికి మా నాన్నగారి స్నేహితుడొకరు ఒప్పుకున్నారు నెల నెలా కొంత తీర్చేపద్ధతి మీద."

"ఇదేమిటి?" అన్నాడు విశ్వనాధం.

"ఇది చదువు" అన్నాడు వేలితో చూపిస్తూ.

శ్రీనివాస్ అది చదువుకున్నాడు.

... నోట్ దిసీజ్ నాట్ ఎపాయింట్ ... ."

... ా!" తేలిగ్గా నవ్వేసి అన్నాడు. ... చేస్తున్న మా ఫ్రెండ్‌కి ఫోన్‌చేసి ... ్నను. ఎపాయింట్‌మెంట్ ఆర్డరు వేరే ఇస్తారు. పదిహేను రోజుల్లో వస్తుందని చెప్పారు."

"మొత్తానికి సాధించావోయ్, ఆలస్యమైనా" అన్నాడు విశ్వనాధం ప్రసన్నంగా. ఆయన బుర్ర నగలడబ్బు గురించి ఆలోచించడం మానేసి ఇప్పుడు కొత్త పధకాలు వేస్తోంది.


"ఇంతకీ నీ వయసెంతన్నావ్?"


"వెళ్లొస్తానండి."

*   *   *

"ఇంత ఆలస్యం అయిందేం ఇవాళ? డాక్టరుగారు లేరా?" ఇంట్లోకి వచ్చిన పరశురాం నడిగింది తల్లి. ఆమె గొంతు నూతిలోంచి వస్తున్నట్టుగా వుంది. "ఉన్నారు ఆలస్యం అయింది" అని జేబులోంచి మందు పొట్లాలు తీసి ఒకటి తల్లికిచ్చి మిగిలినవి తలగడ క్రింద పెట్టాడు. రోజూ వెళ్లే ఆయుర్వేదం డాక్టరింటికే కాకుండా, ఇంగ్లీషు డాక్టరు దగ్గరికి వెళ్లిన సంగతి చెప్పదలుచుకోలేదు.

"కాళ్లు కడుక్కునిరా. అన్నం తిందువు





గాని'' అంటూ మంచం మీదనుంచి లేవబోయింది.

''నేను పెట్టుకు తింటాన్లే లేవకు.'' అని కాళ్లు కడుక్కునివచ్చి పీట వాల్చుకుని కూర్చున్నాడు.

బయట ఎండలో తిరిగి రావటంచేత ఇంటి లోపల అంతా చీకటిగా కన్పిస్తోంది. ఎటు చూసినా చీకటి. కళ్లు నులుముకున్నాడు.

ఇంగ్లీషు డాక్టరు మాటలు చెవులో గింగురు మంటున్నాయి

''పనికిమాలిన వైద్యాలన్నీ చేసి జబ్బుని ముదరబెటారు మిస్టర్! సాధ్యమైనంత త్వరలో, ఆమెని శానిటోరియంలో జేర్పించు.''

అతి కష్టంమీద అన్నంముద్ద లోపలికి దిగుతోంది.

''నీకేదో ఉత్తరం వచ్చింది చూడు. పెట్టాను అంది తల్లి హీన ఏముంది? మళ్లీ ఏర్రిగెట్ ..., లేక టెస్ట్‌కి రమ్మనో అయి వుంటుంది అనుకున్నాడు. అన్నం తింటూనే ఎడంచెయ్యి జాపి గూట్లో ఉన్న కవరు అందుకుని తెరిచాడు

అంతే! ''అమ్మా!'' అని గావుకేక పెట్టాడు కంచం ముందునించి లేచిపోతూ.

''ఏమిట్రా, ఏమిటి? ఏమైంది'' ఉలిక్కిపడి లేచి కూర్చుంది తల్లి గుండెలు దడదడలాడుతుంటే.

అప్పటికే తల్లి ఒళ్లో జేరిపోయాడు. ఉద్వేగాన్ని అణుచుకుంటూ ''నాకు ... ఉద్యోగం వచ్చిందమ్మా!'' అన్నాడు.

కళ్లక్రింద ఉన్న వల్లని చారలమీదుగా జలజలా రాలిపడ్డాయి కన్నీళ్లు. కొడుకు తల నిమురుతూ కొంతసేపు ఉండిపోయింది. తరువాత నీరసంగా నవ్వుతూ అంది.

''పిచ్చి వెధవా! ఎందుకంత కంగారు? ముందువెళ్లి అన్నం తిను.''

* *

దగాపడ్డ తమ్ముళ్ళు

హుషారుగా ఈలవేస్తూ ... త నుంచే దూసుకుపోతున్న ముర... పుచ్చుకుని నిలవేశాడు నరహరి.

''ఓ సారీ గురూ! చూళ్లేదు'' అన్నా... మురళి

'కళ్ళు నెత్తికెక్కాయేంరా నీకు? నాలు... రోజులు నించి పత్తా..., పైగా ఎదురుగుండా వస్తూ కూడా ...''

''సారీ అన్నానుగా. వదిలేయ్‌రా! ఇంటి దగ్గర్నుంచేనా?''

''ఎంప్లాయ్‌మెంట్ ఎక్సేచేంజి నుంచి — రెన్యువల్‌కి వెళ్లాను.'' అన్నాడు నరహరి.

''ఇంక మనం ఎంప్లాయ్‌మెంట్ ఎక్ఛేంజికి రెన్యువల్స్‌కి ఓ నమస్కారం పెట్టి వదిలేశాం'' అన్నాడు మురళి గర్వంగా.

''అదేమిట్రోయ్! అప్పుడే సిల్వర్ జూబిలీ అయిపోయిందా నీకు?'' సిల్వర్‌జూబిలీ అంటే పాతికేళ్ళు దాటాయని అర్థం. నిరుద్యోగుల్లో పాతికేళ్లు దాటినవాళ్లు జీవచ్ఛవాల క్రిందే లెక్క.

''నోర్మూయ్యరా శకునపక్షి! ఇంకా అర్థమై చావలేదా!'' విసుగ్గా అన్నాడు. నాకు జాబ్ దొరికింది భాయ్, హైదరాబాద్‌లో. నిన్ననే వచ్చింది లెటర్.'' జేబులోంచి లెటర్ తీసి చూపించాడు.

లెటర్ చదివి ''కంగ్రాట్స్ గురూ!'' అన్నాడు నరహరి. కంఠంలో మార్పు వచ్చింది.

మురళి ఇదేం గమనించకుండా చెప్పుకుపోతున్నాడు.

''నిక్ ఆఫ్‌ది మూమెంట్‌లో వచ్చిందిరా హరీ! ఈ నెల చివర్లో మనకి సిల్వర్ జూబిలీ అయిపోతుంది. తర్వాత ఏముంది? ...ిందార్పణం'' అన్నాడు చేతులు పైకెత్తి ...ి.

...ుడు జాయిన్ అవ్వాలి?'' అడిగాడు ... లోపల ఏదో అసంతృప్తి. దానికి ...ు అసూయ.

...కా తెలీదు. డబ్బు చూసుకుని వారం ...ల్లో హైదరాబాద్ వెడతాను కనుక్కోవటానికి. అన్నట్టు, మీ ఫాదర్‌కి చెప్పి హైదరాబాద్‌కి బెర్త్ రిజర్వ్‌చేయించి పెట్టు గురూ!'' అన్నాడు దర్పంగా. నరహరి తండ్రి రైల్వేలో పని చేస్తున్నాడు.

''ఈ మాత్రం దానికి రాత్రి ప్రయాణం ఎందుకు? గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లు'' లోపల ఏడుస్తూనే సలహా ఇచ్చాడు నరహరి.

''గుడ్ అయిడియా'' ఉత్సాహంగా అన్నాడు మురళి.

''నే నింతవరకు ఎక్కలేదు కూడా. ఈసారి తప్పకుండా గోల్కొండ ఎక్స్‌ప్రెస్ లోనే వెడతాను.''

* * *


రాజధాని నగరంలో, పదవి అనే బాతు పెట్టిన బంగారు గుడ్డులా మెరిసి పోతున్న బంగళాలోని ఎయిర్ కండిషన్ ఆఫీసు గదిలో తెల్లని పాలనురగలాంటి ఖద్దరు లాల్చీ తొడుక్కుని, నాలుగు వేళ్లకీ పచ్చల పగడాల వుంగరాల్తో, గర్‌వారే చేపల వలలోని నైలాన్ దారాల్లా, నరాలు పైకి తేలి వున్న హస్తం ఒకటి ఫోన్ రిసీవర్‌ని విలాసంగా పైకెత్తింది.

''హలో! ఎవరు మాట్లాడేది!''


''సెక్రటరియా!'' (స్వగతం) వీడెవరో

మీ జుట్టుకి చమురు చుక్క కన్నా ఎక్కువ మేలు కల్గించేది ఏదైనా వుందా

ఉంది, ఒక చుక్క చమురు అదనంగా ఒక చుక్క పరిశుద్ధ సిల్వీక్రిన్



ఎందుచేత?



చమురు చేసేదేమిటంటే
స్రిల్వీక్రిన్ హెయిర్ డ్రెస్సింగ్‌లోని ఎక్కువ
తేలికైన చమురు యితర చ
లేకుండా మీ జుట్టుని
సహజంగా కని

పరిశుద్ధ సిల్వీక్రిన్ చేసేదేమిటంటే
మీ జుట్టుని సమృద్ధిగా పెరిగేట్టు చేసే 17 అత్యవసర మాంసకృత్తి అనుబంధ పదార్థాలు పరిశుద్ధ సిల్వీక్రిన్‌లో వున్నాయి. పరిశుద్ధ సిల్వీక్రిన్ వెంట్రుకల మొదళ్లల్లోకి ప్రవేశించి. వాటిని బలవర్ధకం చేస్తుందని ఒక శాస్త్ర పరిశీలన బట్టి రుజువైంది.

సంపూర్ణ కేశ సంరక్షణకోసం కేవలం సిల్వీక్రిన్ హెయిర్ డ్రెస్సింగ్‌లో మాత్రం పరిశుద్ధ సిల్వీక్రిన్ మరియు చమురు మేళవించబడి వున్నాయి.

పరిపూర్ణ కేశ సౌభాగ్యంతో జుట్టు అందంగా దువ్వినట్టు వుండాలంటే సిల్వీక్రిన్ హెయిర్ డ్రెస్సింగ్ వాడండి.



మీ జుట్టుని మీ అంత జాగ్రత్తతోనూ సంరక్షిస్తుంది.

సిల్వీక్రిన్ హెయిర్ డ్రెస్సింగ్

కో కొల్లలుగా నోట్లు

నవంబరు ముప్పయ్యో తేదీ నాటికి మన భారత దేశంలో 6010 కోట్ల రూపాయలు మన మధ్య, మన చేతుల్లోను తిరుగుతున్నాయట. అనగా అన్నికోట్ల రూపాయలు చెలామణిలో వున్నట్టన్న మాట.

పూసల్లో విషం

మనదేశంనుంచి తెప్పించుకుని అమ్ముతున్న పూసల నెక్లెసులు ప్రమాదకరమైనవనీ, అమ్మి నవి తిరిగి వాపసు తీసేసుకోవాలి బాబురో యని విన్సిల్వేనియా పోలీస్‌కు చెందిన డేటన్ హడ్సన్ కార్పొరేషన్ అనే వో వ్యాపార సంస్థ ప్రకటించిందట. ఆ పూసల నెక్లెసులలోని ఎర్ర పూసలు నమిలితే చనిపోతారని, అవి విషంగా పని చేస్తాయని కన్స్యూమర్ ఎఫెయిర్స్ డైరెక్టరన్నారట. అసలు మెళ్లో వేసుకోవాల్సిన పూసలని నమలమన్నదెవరు! శివ సంతటివాడే అందానికో తాచుపామును మెళ్లో వేసుక్కూచున్నాడు గానీ, దాన్ని ముద్దెట్టుకోడం గానీ, చప్పరించడం గానీ చేశాడా !! ఇంతకి ఆ ఎర్ర పూసలు విషపూరితమని అవి కొనడానికి వచ్చిన వో భారతీయుడే అన్నాడట.

విమానాన్ని విసిరికొట్టిన గాలి

లండన్‌లో జంఝామారుతం కన్నా ఎక్కువ గాలి పుట్టి లండన్ హీత్రో విమానాశ్రయంలో నిలబడి వున్న 150 టన్నుల బరువున్న బోయింగ్ 707 విమానాన్ని గాలిలోకి లేపి విస్సిరి కొట్టిందట. అంత ఆ బోయింగ్ పులోమని తూలి కొంచెందూరములో వున్న జంబో జెట్ మీద పడిందట. రెండూ ఖాళీ విమానాలే అవడం వల్ల ప్రాణహాని లేక పోయినా, రెండు విమానాలూ బాగా దెబ్బతిన్నాయట. తినవూ!

పత్రికా డైరీ

గంజాయి మహత్తు

గంజాయి పీలుస్తే స్తనములు పెద్ద వయ్యే ప్రమాదం వుందని, మగవారు గంజాయిని అధికంగా పీల్చడం వల్ల స్త్రీల స్తనాలలా వారికి కూడా పెరగడం జరుగుతుందని హార్వర్డ్ మెడికల్ స్కూలుకు చెందిన డాక్టరు అభిప్రాయపడ్డారట. అయితే గంజాయి ఎక్కువగా పీల్చిన వారికందరికి యిలా జరగదని కొందరికే అవుతుందనీ కూడా వారన్నారట. అంతే గాక, స్తనాలు పెరగాలని కోర్కెలున్న స్త్రీలు పీలుస్తే ఆ కోర్కె నెరవేరచ్చుని కు ప్రాయపడ్డారట. ఒరెరే గంజాయిలో మహత్తు!! కావాల్సిన వారు పీలుస్తే

పళ్ల ఎగుమతి ఎక్కువే!

మన దేశం "పళ్లను" చాలా ఎక్కువగా లకు ఎగుమతి చేస్తున్నదట. ఆ ఎగుమతి యీ ఏడు యింకా పెరిగి పోయిందట . 1972—1973 లో 729.7 యను రూపాయల విలువ చేసే అన్ని రకాల ఫలాలూ ఎగుమతి చేస్తే 1973—1974 లో 749 మిలియను రూపాయల కిమ్మత్తు చేసే ఫలాల నెగుమతి చేసిందట. ఏటిలో 633 మిలియను రూపాయలు విలువ చేసే జీడి గింజలే వున్నాయట.

పిల్లల్ని తాకట్టెట్టమా!

కర్ణాటక రాష్ట్రానికి చెందిన పంజాహల్లికి చెందిన వో అరవైయ్యేళ్ల బిడ్డాచెట్టి అనే ఆయనతన యిద్దరు కొడుకులనూ తాకట్టు పెట్టిమూడు వేల రూపాయలు ఒకాయన వద్ద అప్పు తీసుకున్నాడట. ఇది జరిగి ఏడేళ్ళయిందట. ఇంకాఅప్పెప్పుడు తీరుస్తానో, పిల్లలనెప్పుడు తెచ్చుకుంటానో తెలియదన్నాడటాయన నిట్టూరుస్తూ. పిల్లల కిప్పుడు పధ్నాలుగు, పదమూడేళ్ళ వయస్సుట. యాభైయేళ్ళ మహమ్మద్ యూసఫ్ అనే ఒకతనుతన యిద్దరి కొడుకులను కుదువ పెట్టి వోమూడొందల రూపాయలొకాయన వద్ద అప్పు తెచ్చుకున్నాడట— ది నేషనీజె స్పేవ్డ్ టు హియర్ దీస్ఇన్సిడెంట్స్. . . అదేం లేదం టారా! చెప్పలేం!

...రిపోయే యిళ్లల్లో కాపురాలు

...లో ప్రతి నలుగురిలో ఒకడు పూరి... నివసిస్తున్నాడని భోపాలు "టవున్... శాఖ అన్నదట. భోపాలులో వున్న 3.85 ...లో 75 వేల మంది పాకలలో వున్నా... వేల మంది ఏదో "నాప్‌కేవాస్తే"గా ...ళ్లలో వున్నారని ఆ శాఖ నివేదించిందట. అక్కడ యిళ్లలో నూటికి 70 అయినా యివాళో రేపో కూలిపోయేవిగానే వున్నాయట.

కొత్త వెధవలా వున్నాడు "నేను, మంత్రి ...ని మాట్లాడుతున్నాను. మీ బాస్‌ని ...య్."

... ...

ఆ! ఏమిటి విశేషాలు?"

... ...

"మొన్ననే లండన్ నుంచి తిరిగి వచ్చాను. మీకు తెలుసుకదా! ఆ మధ్య తరుచు తలనెప్పి వస్తుండేది. ఇక లాభం లేదని వెళ్లి ట్రీట్‌మెంట్ తీసుకుని వచ్చాను. ఇప్పుడు కులాసాగానే వున్నాను"

... ...

"అ, ఏం లేదు. మొన్నటి స్టైనోస్ సెలక్షన్స్ విషయంలో ఏం చేశారో తెలుసుకుందామని."

... ...

"పానెల్ రెడీయా? వాటీజ్ దిస్ ? నేను లండన్ నించి తిరిగి వచ్చేదాకా ముట్టుకోవద్దని చెప్పాను. ఇంతలో ఏమైంది ?"

దగాపడ్డ తమ్ముళ్ళు

"అయితే పాల్‌లో యిరికించండి. నేవ్స్ పంపిస్తాను."

... ...

"డోంటాక్ రబ్బిష్. పోస్టులు లేకపోతే పానెల్ కాన్సిల్ చేసి మళ్లీ ఫ్రెష్‌గా తయారు చెయ్యండి. నేను మాటిచ్చానిక్కడ."

... ...

"ఈసారి ఒళ్లు దగ్గర పెట్టుకుని తయారు చెయ్యండి పానెల్. తెలిసిందా ?"

* * *

వరుడిచెయ్యి పట్టుకుని అగ్నిహోత్రం చుట్టూ తిరుగుతున్న వసుధనిచూసి నిస్తేజంగా నవ్వుకున్నాడు-దూరంగా నిలబడి చూస్తున్న రాజారావు. పొగని అటూ ఇటూ చెదరగొట్టి, ఎర్రగా ఉన్న వసుధ కళ్లలోకి ప్రేమగా చూశాడు పెళ్లికొడుకు.

* * *

తిషా దిగి ఇంట్లోకి వచ్చి, తండ్రిని,అన్నని చూసిబావురుమని ఏడ్చింది సత్యవతి. చెల్లెలికి ముఖం చూపించలేక, చెప్పులు వేసుకుని బైటికి వెళ్లిపోయాడు శ్రీనివాస్.

* * *

శానిటోరియంలో చేర్పించే స్తోమత లేక నరకయాతన అనుభవిస్తూ, క్షణ క్షణానికీ మృత్యువుకి చేరువవుతున్న తల్లిని చూడలేక పిచ్చిగా రోడ్లమీద తిరుగుతున్నాడు పరశురాం.

* * *

ప్లాట్‌ఫారం వదిలి పరుగు నందుకున్న గోల్కొండ ఎక్స్‌ప్రెస్ పది నిముషాలైనా కాకముందే ఆగిపోయి భయంకరంగా కూత వేసింది. దూరంగా ఉన్న జనం ట్రెయిన్ కేసి పరిగెత్తి వస్తున్నారు. అప్పటికే ప్రయాణీకుల్లో కొందరు దిగారు-ఎందుకు ట్రెయిన్ ఆగిందో తెలుసుకుందామని.

అందరి ముఖాల్లో భయం. గగుర్పాటు. పోలీసులు వచ్చి చక్రాలక్రింద తుత్తునియలైన మురళి శరీరాన్ని బయటికిలాగి, గుడ్డ కప్పారు.

(గత సంచిక తరువాయి)

నరహరి : ఉండవయ్యా, మధ్యలో నేనూ వున్నా నంటావు. (సావిత్రితో) అమ్మా, మీరు కోర్టువారి అనుమతి లేకుండా మాట్లాడనని హామీ ఇస్తేనే ఈ కేసు నడిపిస్తాను. లేకపోతే మీరు మరో ప్లీడర్ని పెట్టుకోవచ్చు.

సావిత్రి : (చిరాకుగా) కేసు మధ్యలో పోతా నంటే ఎట్లా ? మీ ఇష్టప్రకారమే కానివ్వండి.

నరహరి : యువర్ ఆనర్, తమరు ప్రత్యక్షంగా గమనించారు గదా! వాది ప్రతివాదుల మధ్య కలయిక ఇక అసంభవం. ఒకవేళ కోర్టువారు సదుద్దేశ్యంతో అలా ఏదైనా చెయ్యడానికి సంకల్పించినా దానివల్ల వచ్చే అల్లరులూ అఘాయిత్యాలూ ముందుగానే ఊహించుకోవటం మంచిది. అందుకనే ఇక ఆలస్యం లేకుండా డిక్రీ దయ చేయించమని అడుగుతున్నాను.

రంగనాథం : మీరు అడగడం బాగానే వుంది. కాని అంత తేలిగ్గా డిక్రీ యివ్వడానికి నా మనస్సు వొప్పుకోవడంలేదు. ఆఖరిసారిగా అడుగుతున్నాను. సావిత్రమ్మా, మీరు పిటిషన్ ఉపసంహరించుకొని మీ భర్తగారితో అరమరికలు లేకుండా కాపరం చెయ్యటం మీ ఉభయులకీ శ్రేయస్కరం. మీకు టైము కావాలంటే ఈ కేసు మరో రోజు తీసుకుందాం. ఏమంటారు ?

సావిత్రి : ఇప్పుడు ఎవరు చెప్పాలి ? నేనా ? నరహరిగారా ?

నరహరి : కోర్టువారు ప్రత్యేకించి అడుగుతున్నారు కాబట్టి మీరు చెప్పండి.

సావిత్రి : తనదాకా వస్తేగాని ఎవరికి తెలీదు. మొన్నంటే మొన్న, తప్పత్రాగి ఆ పంతులమ్మ ఇంటి నుంచి సరాసరి వచ్చి ఏమిటీ చేష్టలంటే గొంతు పిసకడానికి తయారయ్యాడు మా ఆయన. నౌకరు వెంకటేసు అడ్డు వచ్చాడు కాబట్టి సరిపోయింది. లేకపోతే నా ప్రాణాలు అక్కడే పోయేవి.

రంగనాథం : అరే! మరి పోలీసు రిపోర్టు ఇవ్వలేదా ?

సావిత్రి : చివరికి పోలీసుల చుట్టూ తిరగమంటారు! అంతేనా మీ సలహా ? (కొంచెం ఏడుస్తూ) కోర్టులో ఎవరి నోళ్లలోనూ పడకుండా న్యాయం జరుగుతుందని పిటిషన్ పెట్టుకున్నాను.

సీరియల్ నాటకం

డైవోర్స్-'70

సూరత్తు వేణుగోపాలరావు

ఇక్కడే ఆ న్యాయం లభించకపోతే ఇంకెక్కడికి వెళ్లగలను? పోలీసు స్టేషన్‌కి వెళ్లేబదులు ప్రాణత్యాగం చెయ్యటం మేలు.

రంగనాథం : (నరహరితో) ఇంట్లో నౌకరు వాది ప్రాణం రక్షించాడని చెప్పున్నారు. ఆ సాక్ష్యం!

నరహరి : (అడ్డువచ్చి) ఆ సాక్ష్యమే వుం... తమ ముందు హాజరు పరచమటండీ ? ఇంట... జరుగుతున్న ఘోరాలు చూడలేక — పాపం ! — వెంకటేసు పరారైపోయాడు. చిన్నప్పటినుంచీ సావిత్రమ్మని పెంచాడు గదండీ ! అందుకని ఆమె బాధలు చూడలేక మతిచెడి తిరుగుతున్నాడట.

రంగనాథం : రామ ! రామ ! అంతదాకా వచ్చిందన్నమాట. పురుషోత్తంగారూ, అ... జారీచేసేముందు మీరుకూడా చెప్పకోవల... మైనా వుందా ?

పురుషోత్తం : (కొంచెం విరక్తిగా) అంతా మాఆవిడే చెప్పేసిందిగా. ఇక నేను చెప్పేదేముంది? చెప్పినా వినిపించుకునేదెవరు ?

రంగనాథం : (చిరుకోపంతో) విడాకులుతీసుకోవడంకష్టంకాదు.ఆతర్వాత పరిస్థితులుముఖ్యంగా మీ అమ్మాయి విషయం ఆలోచించుకున్నారా ?

పురుషోత్తం : ఆ మాట మా ఆవిడకే చెప్పండి. పిటిషన్ వేసింది ఆవిడ. ఈ విడాకులతో ఏం బావుకుంటుందో బావుకోమనండి. నాదిమాత్రం ఒక్కటే చిన్న మనవి. మా అరుణని మాత్రం నా ఆధీనంలోనేవుంచమని ప్రార్థిస్తున్నాను.

సావిత్రి : (తబ్బిబ్బుగా) నా ప్రాణం పోయినా సరే అలా ఒప్పుకోను. అసలు అరుణ లేకపోతే నేను బ్రతకలేను. (నరహరితో) ఏమయ్యా ప్లీడరూ, మాటా మంతీ లేకుండా నిలబడిపోయావేమిటయ్యా ? అరుణని మనం ఆయన ఆధీనంలో వుంచాలని ఎప్పు... ...కున్నామా ?

రంగనా... ...గా) అనుకోవడమేమిటి?

నరహరి ... ...డ్డవచ్చి) యువర్ ఆనర్, విడాకులకోసం పిటిషన్ వేస్తానని మాత్రమే నేను వకాల్తా తీసుకున్నాను. పిల్ల ఎవరి ఆధీనంలో వుండాలో తమరే నిర్ణయించండి.

(టెలిఫోను మ్రోగుతుంది. దానికేసి చూస్తూ, ... అనే జిజ్ఞాసతో రంగనాథం ...ంగా వుండిపోతాడు.)

...య్యగారూ, ఫోను తియ్య...

...టాయిస్తూ) నేనెందుకు.

...యు తీసుకుని) అలో! అల్లో... అమ్మగారండీ... అయ్యగారు కేసు మధ్యలో గజిబిజిగా — అంటే బిజీగా వున్నారండీ... అబద్ధం చెపితే నా తల బద్దలైపోదమ్మా? ఏదైనా అర్జంటు విషయం వుంటే కనుక్కోమన్నారు. మరి సాయింతం అయ్యగారు పెద్ద జడ్జీగారి లెక్చరు కెళ్లాలంట... మీరు కోప్పడకండి. ఇప్పుడే చెప్పేస్తా. (ఫోను పెట్టేస్తాడు.)

రంగనాథం : ఏమిట్రా సింహాచలం ? అలా నిలబడిపోయావేం ?

సింహాచలం : అమ్మగారు నిలుచున్నపాళంగా—

రంగనాథం : (ఆదుర్దాగా) ఆ! ఏమిటీ ?

సింహాచలం : ఎలా చెప్పాలో తెలియటంలేదండీ!

రంగనాథం : (విసుగ్గా) తెలియకపోవడమేమిటీ ? నీకు నోరు లేదా ?

సింహాచలం : (తడబడుతూ) అమ్మగారివాళ ఆరు గంటలాటకి టిక్కెట్లు తెప్పిస్తామని తమతో ముందుగానే చెప్పారటగా ! మీరు రాకపోతే ససేమిరా వీల్లేదంటున్నారండీ.

నరహరి : అయ్యా ! తమ స్వంత విషయంలో కల్పించుకోకూడదు. కాని అప్పుడుని కాబట్టి ఒక్క మాట చెప్పతాను.

రంగనాథం : ఈ పరిస్థితుల్లో నువ్వు ఉంటే ఏం చేస్తావయ్యా ?

నరహరి : అసలు అంతదాకా రానివ్వకూడదండి. వస్తే గిస్తే మనం చాకచక్యంతో ఎవరినో ఒకరిని బోల్తాకొట్టించక తప్పదు.

సింహాచలం : ఇంత పెద్ద ప్లీడేరివి యిదే నటయ్యా నువ్విచ్చే సలహా! అటుపోతే నుయ్యి ఇటుపోతే గొయ్యి !

రంగనాథం : నోర్ముయ్. మధ్యలో నీ గొడవేమిటి ? ఇంతకీ నరహరిగారూ, మీరేం చెయ్యమంటారు ?

నరహరి : అంతమందిలో మీరు వచ్చిందీ లేనిదీ జడ్జీగారికేం తెలుస్తుంది ? ఆయన ఉపన్యాసం వినడానికి నేనెలాగూ వెళ్లాలనుకుంటున్నా. చెప్పిన నాలుగుముక్కలూ మీ చెవిలో ఊదేస్తాను. మీరాయన్ని చూసినప్పుడో ఫోనులో మాట్లాడినప్పుడో ఉపన్యాసం బ్రహ్మాండంగా వుందని ఒక్క మాట అనేస్తే సరిపోతుంది.

రంగనాథం : ఆహా ! నెల్లాళ్లక్రితం ఆయన ఉపన్యాసం వినటానికి పట్టుమని పదిమంది రాలేదు. అందుకని యివాళ సెలవుపెట్టి అందరికీ ఫోన్లు చేస్తున్నాడు. ఈతడవకూడా వెళ్లకపోతే బాగుండదు. అసలే పట్టుదల మనిషి.

సింహాచలం : సినిమాకి వెళ్లకపోతే అమ్మగోరు ఊరుకోరండి.

రంగనాథం : (ఉసూరుమని టైము చూసుకుంటూ) నరహరిగారూ మీ కేసు కొండేటి చాంతాడులాగా సాగిపోతూనే వుంది. ఇంతకీ మనం ఎక్కడవున్నాం.

సింహాచలం : మంచి రసకందాయంలో ...

(కళ్లురిమి చూస్తున్న రంగనాథాన్ని గమనించి ఆగిపోతాడు.)

నరహరి : యువర్ ఆనర్, ఒక్కక్షణంలో ముగించేస్తా. వాది వేసిన పిటిషన్‌లోని అంశాలన్నీ నిజమని ఆమెని ప్రతివాదితో కాపరం చెయ్యమనటంలో ఏమాత్రం న్యాయం లేదని క్షుణ్ణంగా ఋజువు చేసుకున్నాం. ఇక మిగిలింది వాళ్ల చిట్టితల్లి అరుణ.

రంగనాథం : ఆ అమ్మాయి యిష్టంకూడా కనుక్కుంటే...

నరహరి : మంచిదేకాని ఒక్క ముఖ్యవిషయం ఆలోచించండి. అరుణ ముక్కుపచ్చలారని పిల్ల.

ఆ బిడ్డని కోర్టుకి రప్పించడం అంత భావ్యం కాదేమో. అమ్మాయి ఎవరి అధీనంలో వున్నా ఫరవాలేదని నేను హామీ యిస్తున్నాను.

రంగనాథం : (చిరాగ్గా) హామీ యివ్వడానికి మీరెవరు ?

పురుషోత్తం : నేనిస్తాను సార్ ! అరుణకి మంచి గవర్నస్‌ని పెట్టి చదువుసంధ్యలు చెప్పిస్తాను. రమ్మీలు క్లబ్బులు సభలు పెట్టుకుని మా ఆవిడ పిల్లని సరిగా చూడటంలేదు.

రంగనాథం : సరే ! యిక్కడ ప్రవేశపెట్టిన సాక్ష్యం బట్టి విడాకులే అవసరమన్న నిర్ణయానికి రావలసివచ్చినందుకు నాకు చాలా బాధగా వుంది. పందొమ్మిదివందల ఏభైఐదు హిందూ వివాహ చట్టం పదమూడో సెక్షను ప్రకారం వాదియైన సావిత్రికీ ప్రతివాదియైన పురుషోత్తానికీ ఇందు మూలంగా విడాకుల డిక్రీ ఇవ్వడమైనది.

నరహరి : యువర్ ఆనర్, ఈ జడ్జిమెంటులోనే అరుణ సంగతి కూడా తేల్చేస్తే బాగుంటుంది.

రంగనాథం : (విసుగ్గా) ప్రస్తుతానికి అరుణ పురుషోత్తంగారి అధీనంలోనే వుండాలి.

సావిత్రి : (ఆశ్చర్యంగా) అయ్యో ! అదేమిటి? (నరహరితో) బలే ప్లీడరువయ్యా ! నన్నుకాస్తా నట్టేట్లో ముంచేశావే !

నరహరి : (తొందరగా) పదవమ్మా, పద. కోర్టువారి శాసనం మీద ఎక్కువగా మాట్లాడితే కష్టాల్లో పడతాం. (నెమ్మదిగా) తొందర పడబాకండి. అవసరమైతే అటునుంచి నరుక్కువద్దాం.

(పురుషోత్తం, సావిత్రి వెళ్ళిపోతారు. వాళ్ళ వెంటే నరహరి).

సింహాచలం : అంతా గమ్మత్తుగా ఉంది బాబూ ! పండంటి కాపరాన్ని అటునుంచి నరుక్కొస్తానంటాడు ప్లీడరు.

రంగనాథం : ఎవరి ఖర్మ వాళ్ళది. సింహాచలం, ఈ కేసుతో నా తల దిమ్మెక్కిపోయిందిరా. తక్కిన కేసులన్నీ వాయిదా వేస్తే బాగుంటుందేమో.

సంహాచలం : నేనూ అదే చెప్దామనుకున్నాను సార్, కాని తమరు నోర్మూయ్ అంటారేమోనని ఊరుకుండిపోయాను. కాస్త ఇంటికి వెళ్ళి అమ్మగారిని సమాధానపరిస్తే...

డై 70

రంగనాథం : ... అదే అధిక్రపసంగం ! నోర్మూసుకుని కాగితాలు కట్టెయ్.

[తెర]

మూడో అంకం

[రెండు నెలల తర్వాత. పురుషోత్తం ఇల్లు. హాలుని రెండు భాగాలుగా చేస్తూ ఒక గోడ. వేరైపోయిన దంపతులు ఒకరికొకరికి సంబంధంలేకుండా వుండటానికి వీలుగా సింహద్వారం మూసేసి వుంటుంది. దానిబదులు మరి రెండు ద్వారబంధాలు వెలిశాయి. అయితే పూర్తిగా గోడ వుండటంవల్ల సభాసదులకి రంగస్థలం కనబడదు. కాబట్టి గోడని లాంఛనప్రాయంగానే పెట్టుకోవాలి. గోడలో ఒక అలమారా. కుడిప్రక్కన పురుషోత్తం వాటా. ఎడంప్రక్కన సావిత్రి భాగం. ఈ రెండు వాటాల మధ్య రాకపోకలు బయటికి వుండే తలుపుల ద్వారానే. కాని ఇక్కడమాట అక్కడ అక్కడిమాట ఇక్కడ చక్కగా వినబడుతుంటవి. రెండు వాటాల్లోనూ బల్లలూ కుర్చీలూ, తదితర సరంజామా సరిసమానంగా వుంటాయి. తెర లేచేటప్పటికి పురుషోత్తం అలమారా దగ్గిర నిలబడివుంటాడు. ప్రక్కవాటాలో సావిత్రి యిల్లు సర్దుకుంటూ వుంటుంది.]

పురుషోత్తం : సావిత్రీ, సావిత్రీ !

సావిత్రి : మరీ అంత గట్టిగా పిలవడమెందుకు ? మనం అనుకున్నప్రకారం మూడు సార్లు ఈలవేస్తే నేనే వస్తానుగా ... అరుణ బడికి వెళ్ళిందా ?

పురుషోత్తం : వెళ్ళిందిలే. జడ కుదరలేదని ఒకటే గొడవ.

సావిత్రి : ఇక్కడికి పంపించలేకపోయారా ? చిన్నపిల్ల – దాన్నే జడవేసుకోమని మీరు వత్తిడి చెయ్యటమెందుకో నా కర్థంకావడంలేదు.

పురుషోత్తం : గట్టి కారణం వుంది. కాబట్టే కొన్నాళ్ళు నీ దగ్గిరకి పదే పదే వెళ్ళవొద్దని చెప్పాను. నాకుమాత్రం అరుణకి జడలల్లడం బట్టలు వేయించడం తగిన పనా ! కాని మనం తొందరపడితే చాలా ప్రమాదాలున్నాయి. తప్పుడు విడాకులు తీసుకున్న వాళ్ళమీద నిఘా వేసివుంచమని కేంద్ర ప్రభుత్వం దగ్గిరనుంచి పెద్ద తాకీదు వచ్చిందని చూచాయగా తెలిసింది. పోలీసులు మనమీదకూడా ఒక కన్ను వేసి వుంచారేమో — మన జాగ్రత్తలో మనం వుండాలి సుమా !

సావిత్రి : జాగ్రత్తగా వుండక వీధిని పడ్డామా? కాని మీరెప్పుడూ అలమారా దగ్గిరే తారట్లాడుతూ వుంటే ఎవరో ఒకరు అనుమానించకపోరు. అది కూడా తగ్గించి ఏ పేపరో పుస్తకమో చదువుకో కూడదూ !

పురుషోత్తం : ఈ పేపర్లూ పుస్తకాలూ పఠించుకుంటూ ఎంతసేపు గడపమంటావు ? నిజంగా నాకు పిచ్చెక్కిపోతా వుంది. పైగా ఆ విశ్వంగా డొకడు—ఎప్పుడొస్తాడో? ఎప్పుడు పోతాడో? వాణ్ణి నువ్వు తొందరగా వదిలించుకోకపోతే నా బ్రతుకు జైల్లోకంటే అధ్వాన్నమైపోతుంది.

సావిత్రి : ఏం మాటలండీ ? విశ్వాన్ని వదిలించుకోవడమేమిటి ? కష్టంలో వున్నప్పుడు మనమే ఆదుకోకపోతే వాడి కింకేం ఆసరా వుంటుంది. ఏదైనా ఉద్యోగం దొరికితే వాడంతట వాడే వెళ్ళిపోతాడు. ఈ లోపున మామయ్య మనస్సు మారినా మారొచ్చు.

పురుషోత్తం : మనం కలిసివున్నప్పుడు, 'రా నాయనా' అని పిలిచాం. బాగానే వుంది. విడాకులు ఇచ్చి... కూడా వాడు జలగలాగా నిన్ను పట్టుకుని ... బయటవాళ్ళు ఏమను... వాడంతటవాడే వెళ్ళి... ...్యం సంగతి నాకేమీ ... కనబడ్డా అదోలా ...ాడు. కొంపతీసి మన ...ెదించడుగదా !

... చాల్లెద్దురూ ! బయటవాళ్ళను కోవడమేమిటి ? రోజు రోజుకీ మీకు చాదస్తం ఎక్కువవుతావుంది — యింతకీ అరుణకోసం ఎవరినైనా టీచర్ని చూచారా ?

పురుషోత్తం : క్రొత్తవాళ్ళని తెచ్చిపెట్టుకుంటే ఏమి గొడవలు వస్తయ్యో అని నా భయం. పనిమనిషి వేషంలోనో చాకలి వేషంలోనో చివరికి పిల్లలకి చదువుచెప్పే టీచరుగానో సి. ఐ. డి. లు ఇండ్లలోకి దూరతారు. మనకి తగినంత నమ్మకం లేకుండా ఎవరినీ రానియ్యకూడదు సుమా !

సావిత్రి : మీ అనుమానాలకీ భయాలకీ అంతులేదు. పిల్లని చూడ్డానికి ఆడదిక్కు లేకపోతే ఎలాగండీ ! అదే నాదగ్గిర వుంటే కూర్చోబెట్టి పాఠాలు చెప్పేదాన్ని. ఇప్పుడది ఆగమ్మ కాకిలాగా తిరుగుతూవుంది. మీతో ఏ పనీ కాదు. అందుకే విశ్వాన్ని ఎవరినైనా చూడమని చెప్పాను.

పురుషోత్తం : (చిరాగ్గా) విశ్వం, విశ్వం ! వాడి గొడవేగాని ఇంకెవరినీ పట్టించుకునేటట్లు లేవు ... (బయట తలుపు కొట్టిన చప్పుడు.) అదుగో ఎవరో వచ్చినట్లున్నారు. నీ పని చూసుకో. (వెళ్ళి తలుపు తీస్తాడు.) ఓహో ! నరహరిగారా !

నరహరి : పురుషోత్తంగారూ, నమస్కారం. బాగున్నారా ! అంతా సవ్యంగా జరుగుతున్నట్లే అనుకుంటాను.

పురుషోత్తం : 'జరుగుతావుంది లేవయ్యా ! అస్తి సంగతేమోగాని మమ్మల్ని చాలా ఇరకాటంలో పెట్టేశావు. ఇంతకంటే సన్యాసం పుచ్చుకుంటే మేలు.

నరహరి : అయ్యా, ఇలాంటి విషయాల్లో స్వల్పమైన చికాకులు లేకుండా వుంటాయటండీ ? డిక్రీ ఇచ్చింతర్వాత కొంత కాలం మీరు ఓపిక పట్టాలి. తొందరపడి పప్పులో కాలు వేశారంటే అసలుకే మోసం వస్తుందని నెత్తిన నోరు పెట్టుకుని చెప్పినా వినరే ! క్లబ్బులో మీ విడాకులు నిజమో కాదో అని పందేలు వేస్తున్నారట. ఈ సంగతి మీ చెవిన వేసిపోదామని వచ్చాను.

పురుషోత్తం : (కంగారుగా) నిజమే !

నరహరి : నిజంగాక అబద్ధం చెప్పవలసిన గతి నాకేం వచ్చింది. ఇంకో విషయం దేశంలో ఎంత మంది విడాకులు పుచ్చుకున్నారు, ఎందుకు పుచ్చుకున్నారు, అందులో ఎంతమాత్రం నిజం వుందీ అని సి. బి. ఐ వాళ్ళు ఆచూకీ తీస్తున్నారటండీ !

సావిత్రి : (ప్రక్కనుంచి అందుకుని) ఈ రొంపిలో దింపి తగుదునమ్మా అని మళ్ళీ వచ్చాడు. ఈ విడాకులు వద్దో అని మొత్తుకున్నాను. నా మాట విన్నారా ?

నరహరి : (తొట్రుపాటుతో) విన్నారా ! విన్నారా ! అక్కడ మాట ఇక్కడికి చక్కగా వినబడుతున్నాయి. ఇది ఏ సి.ఐ.డి అన్నా కనిపెట్టాడంటే కొంపలంటుకు పోతాయండోయ్ !

పురుషోత్తం : (విసురుగా) చాల్లేవయ్యా, చెప్పొచ్చావు ! విడాకులు పుచ్చుకున్నా కలిసి వుండొచ్చని చెప్పి తర్వాత కాదూ కూడదని మా ఇద్దరి

మధ్య దుర్భేధ్యమైన ఈ గోడ పెట్టించేశావు. సింహ ద్వారంకాస్తా మూయించేశావు. ఈ ఏర్పాటు ఏడిసినట్లుంది. మేమిద్దరం కాసేపు మాట్లాడు కోవాలంటే వీధిలోనుంచో పెరట్లోనుంచో వెళ్లాలి. బయట జనం తిరుగుతూ వుంటారు. వెనకనుంచి వెళ్లాలంటే ఆ పనిమనిషిముండ అంట్లు తోము తూనో గుడ్డలుతుకుతూనో ప్రత్యక్షం. అదొక బ్రహ్మరాక్షసంటే నమ్మండి.

నరహరి : నవ వధూవరులు తొందరపడినట్లు మీరుకూడా తహ తహ లాడితే ఎలా సార్ ?

సావిత్రి : (ప్రక్కనుంచి) ఏమండోయ్ ?

పురుషోత్తం : ఏమిటి ?

సావిత్రి : ఆ ప్లీడరుగారిని కొంచెం తగ్గ మనండి. ఊరికే మన ఇంటికి రావడం తగ్గించమని చెప్పండి. మన ఇష్టం మనది. మధ్యలో సైంధ వుడిలాగా ఈయనెవరండీ ?

నరహరి : కోపమెందుకు సావిత్రమ్మా, మీ మంచికోసమే చెప్పాను.

సావిత్రి : (గొంతు హెచ్చించి) చాలుచాల్లే ! జుట్టు నెరిసిపోయినా పనిమనిషి కొంగు పట్టుకుని తిరుగుతూ మాకు చెప్పొచ్చారా ?

నరహరి : నేనా ? ఎంత మాట ! పనిమనిషి కొంగు పట్టుకుని తిరుగుతున్నానా? (కోపంగా) నీకీ సంగతి ఏ ముదనష్టపు వెధవ చెప్పాడు.

సావిత్రి : (కేకలేస్తూ) వెధవో, ముత్తైదో...

డైవోర్స్ - '70

లోకం కళ్ళు ఎంత కాలం మూస్తావయ్యా ?...

నరహరి : సావిత్రమ్మా, కొంచెం నిదానించు. బయట తలుపు తీసివుంది. ఎవరైనా వస్తే అల్లరై పోతుంది. నేను అటువచ్చి మీకు నెమ్మదిగా నచ్చ చెపుతాగా !

సావిత్రి : నరహరిగారూ, మీరు నా వాటా లోకి రానూవద్దు, నచ్చ చెప్పనూవద్దు. మీరు చెప్పిన దానికంతా గంగిరెద్దులా తలూపడానికి నేను మా ఆయన్ని కాదు. (పురుషోత్తంతో) పానకంలో పుడకలాగా ఇప్పుడీ ప్లీడరెందుకండీ ? ఇక వెళ్ళ మనండి ?

నరహరి : సావిత్రమ్మ కొంచెం చిరాగ్గా వున్నట్లుంది. నాకు తెలిసిన విషయం మీకు చెప్పి పోదామని వచ్చాను. మీకిష్టమయితే జాగ్రత్తగా వుండండి. లేకపోతేలేదు. మధ్యలో నాకెందుకూ బెడద ... అదుగో ఎవరో వచ్చినట్లుంది. వస్తా. (గొణుక్కుంటూ) పనిమనిషట ! పనిమనిషి !

(నరహరి బయటకి వెళ్తా... ప్రవేశిస్తుంది. దాదాపు ఇరవై... చక్కనిచుక్క. చందమామలాంటి... వడిలో చదువూ సంస్కారం ... నరహరి పోతూ పోతూ ఆ ... ఏదో అర్థమయినట్లు తల ఆడించుకుంటూ వెళ్లి పోతాడు.)

మాలతి : నమస్కారం. ఇది పురుషోత్తంగారి యిల్లు కదండీ.

పురుషోత్తం : అవునమ్మా, నేనే పురు షోత్తం ... ఏమన్నా పనిమీద వచ్చారా ? రాండి. ఇదిగో, కూర్చోండి. కాఫీ తీసుకుంటారా ?

మాలతి : (చుట్టూ కలయ చూస్తూ) పూర్వం యిది ఒకే యిల్లు కదండీ ? ఇపుడు రెండు భాగాలు చేసి అద్దెకిచ్చారా ?

పురుషోత్తం : ఏదోలెండి—

మాలతి : అన్నదమ్ములుకాని వేరుపోయి వాటాలుగానీ పంచుకొన్నారు కాబోలు ... (పరకా యించి) ఈ గోడ కొత్తగా కట్టినట్లుందే !

పురుషోత్తం : చిక్కులందరికీ వస్తాయి ... మాఆవిడ లేకపోవడంవల్ల...

మాలతి : అయ్యో పాపం ! ... మీఆవిడ అకస్మాత్తుగా పోయారా ! ... ఎంత కష్టం ... ఇంత దుఃఖాన్ని దిగమింగి మీరు పాపం—

పురుషోత్తం : అలాంటిదేమీ లేదమ్మా ... ...కు అభిప్రాయబేధాలు వచ్చి విడిపోవలసివచ్చింది. ...్ మాట్లాడుతున్నాడో జ్ఞప్తికి తెచ్చుకుని ...గా) అవన్నీ మీకెందుకు ? వచ్చిన పని బాగుంటుంది.

[ఇంకా వుంది]





''జమీందారుగారి అమ్మాయి''లో కృష్ణకుమారి

సినిమా విశేషాలు

ఆదిత్య చిత్ర ఆరంభం

'నటరత్న' రామారావు ద్విపాత్రాభినయం చేస్తున్న ఆదిత్య చిత్ర వారి మొదటి చిత్రం షూటింగు డిశంబరు పదకొండున ఆరంభమైంది. తొలి షెడ్యూలు పదిరోజులు జరిగింది. షూటింగు ప్రారంభమైన అదే ముహూర్తాన దర్శకుడు దాసరికి అబ్బాయి పుట్టాడు. ఆనందోత్సాహంతో ఆరంభమైన యీ చిత్రం ఘన విజయాన్ని సాధించుగాక!

తండ్రిగా నందమూరి, కుమారుడిగా తా రామారావు నటిస్తున్న యీ చిత్రానికి రాజేశ్వరరావు సంగీతానికి, కన్నప్ప ఛాయకు, ధర్మరాజ్ కథకు, నారాయణరావు మాటలకు అధిపతులు. ఈ చిత్రంలోని ముఖ్య పాత్రలను జమున, మంజుల, సత్యనారాయణ, అల్లురామలింగయ్య, కొమ్మినేని పోషిస్తున్నారు.

ఆర్టు డైరెక్టర్ రాజేంద్రకుమార్ సమర్పించు యీ చిత్రాన్ని దుడ్డు వెంకటేశ్వరరావు, మహేష్ నిర్మిస్తున్నారు.

ఈ చిత్రం షూటింగులో పాల్గొన్న రామారావును చూచి ఆశ్చర్యపోయాను. చాలా స్లిమ్ముగా, చూడముచ్చటగా, పాతికేండ్ల యువకుడిగా అగుపించారు.

నందమూరి చిత్రాన్ని దాసరి డైరెక్ట్ ...ధమం.

రసం!

అందులో అందమైన తన బావను గూర్చి వున్న ఆమె గదిలో, స్ఫురద్రూపి. అతడి ...మల మన్మథ బాణాలువలె గుచ్చుకొన్నా... అతగాడి మెడలో స్టెతస్కోపు వున్నది.

''ఏం బావా, చెయ్యి చూడడానికి వచ్చావా'' అంటూ అతనికేసి చూసింది.

''ఒళ్లెందుకు వేడెక్కిందో? నా మనసెందుకు చల్లబడిందో'' అని డాక్టర్ బావను ప్రశ్నించింది.

''ఒళ్లు చూసి చెపుతానే పిల్లా; ఒళ్లు పట్టి చూసి చెపుతానే మరదలు పిల్లా'' అంటూ ఆమెను తన బిగి కౌగిలిలో బంధించాడు. ''కట్'' అన్నారు దర్శకుడు హేమాంబరధరరావు. ఈ చిలిపి దృశ్యం సుభాషిణీ ఆర్ట్ పిక్చర్స్‌వారి ''పరివర్తన'' చిత్రంలో కనిపిస్తుంది. డాక్టర్ బావగా కృష్ణంరాజు, మరదలు పిల్లగా లక్ష్మి నటించారు. ఈ చిత్రానికి భమిడిపాటి రచయిత. చలపతిరావు సంగీత దర్శకుడు. జమున, చంద్రమోహన్, శ్రీధర్, కాంచన, రాజబాబు, ప్రభాకరరెడ్డి ప్రధాన తారాగణం.



''దేవుడు చేసిన పెళ్లి''లో జ్యోతిలక్ష్మి

''పెళ్లి పందిరి''!

విజయ వేలాంగణి పిక్చర్స్ నిర్మిస్తున్న ''పెళ్లి పందిరి'' చిత్రం షూటింగు జనవరి రెండు నాటికి ఎనిమిది రీళ్లు తయారైనట్టు, నిర్మాత మర్రిరెడ్డి చెప్పారు. దీనికి దాసరి కథను, మాటలను, సినిమా అనువాదను రాసి, డైరెక్ట్ చేస్తున్నారు. ఈ కథను విన్నవారు గొప్ప విజయాన్ని ఆశిస్తున్నారు.

''పెళ్లిపందిరి'' చిత్రం యిద్దరి జీవితంలో కొత్త మలుపును తేగలదు. హీరో పాత్రధారి మురళీమోహన్, హీరోయిన్ పాత్రధారిణి రోజారమణి వేస్తున్న వేషాలు, వారి అంతస్తును అధికం చెయ్యగలవు.

ముఖ్య పాత్రలను రాజబాబు, ప్రభాకరరెడ్డి, రాజసులోచన, అల్లు రామలింగయ్య, కొమ్మినేని మరియు చంద్రమోహన్ పోషిస్తున్నారు. విలన్ వేషాన్ని కొత్త నటుడు ఆర్. నాగేశ్వరరావు బాగా చేస్తున్నట్టు వార్త. ఈ చిత్రానికి రాజేశ్వరరావు, కె. ఎస్. మణి, బాలు, రాజేంద్రకుమార్, శాస్త్రి ముఖ్య సాంకేతికవర్గం.

కథా బలం వున్న యీ చిత్రానికి, దాసరి దర్శకత్వం వహించడం మరియు ఆయనే మాటలను రాయడం ఎంతెని బలాన్ని యివ్వగలదు అనేది నిర్మాత అభిప్రాయాన్ని ప్రేక్షకులు నిజం చెయ్యగలరనడంలో సందియము లేదు.



''చదువు—సంస్కారం''లో మమత

కృష్ణ ద్విపాత్రాభినయం!


త్రిమూర్తి ప్రొడక్షన్స్ నిర్మించిన ''కరుణ'' చిత్రం గూర్చి పరిశ్రమలో మంచి వార్తలు వినిపిస్తున్నాయి. 1975లో విడుదలయ్యే 'నలుపు—తెలుపు' చిత్రాలలో ''కరుణ''కు అగ్ర తాంబూలం అందగలదని అంచనా వేస్తున్నారు.

కృష్ణ ద్విపాత్రాభినయం అద్వితీయంగా వున్నదని, తండ్రి — కొడుకులు పోటీపడి నటించారని, పోటీలో తండ్రి నెగ్గారని రషస్ చూసినవాళ్లు వ్యక్తపరిచారు. అగ్రనటి పాత్రలో ప్రత్యేకత వున్నదని, ఆ ప్రత్యేకతను ఆమె జయించిందని అన్నారు.

అందరూ అయికమత్యంగా అన్న మాట ఒకటుంది. అదేమిటన, దూంటి దర్శకత్వ ప్రతిభను గూర్చి. ఆయన నెరేషన్‌లో నీట్‌నెస్ వున్నదని చెప్పారు.

సహాయ పాత్రలను ప్రభాకరరెడ్డి, ప్రమీల, మాడా, ఎస్వరలక్ష్మి, శరత్‌బాబు, రావి కొండలరావు, టి. జి. కమల, పి. జె. శర్మ, పొట్టిప్రసాద్ పోషించారు.

''కరుణ'' చిత్రంలో చక్రవర్తి సంగీతం కొత్త పుంతల్ని తొక్కినట్టు వార్త. మూడు పాటలు మధుర మధురంగా వున్నాయట. ఈ చిత్రానికి బాబ్జీ, సాంబశివరావు నిర్మాతలు.



''బలిపీఠం''లో ఒక దృశ్యం



''వైకుంఠపాళి''లో రాజబాబు, కె. విజయ

* సినిమా *

తార జయంతి సంక్రాంతి సంబరం



పవిత్రంగా జరుపుకునే ముఖ్యమైన మూడు పండుగలలో సంక్రాంతి ఒకటి అన్నది, క్యారెక్టర్ నటి జయంతి.

లోగడ జరుపుకొన్న పండుగలకు, యీ ఏడు పండుగకు వ్యత్యాసం వున్నది. ఇప్పుడు వొప్పుకోనప్పుడు, అభిమానించే ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకోగలరని ఆమె ప్రశ్నించింది.

జయంతికి తీరని కోరిక ఒకటున్నది. అదేమిటన. బెంగాలీ చిత్రంలో హీరోయిన్‌గా నటించాలని.

కోరిక తీరే శుభ దినం రాకపోతుందా ? కన్నడంలో పేరు తెచ్చుకొన్న తరువాత తెలుగువాళ్లు ఆదరించలేదా ? తెలుగు నిర్మాతలతోపాటు తమిళులు ప్రోత్సహించలేదా ? హిందీలో నటించిన జయంతిని వంగ చిత్రం వరించదా ? గొప్ప కళాకారిణి అగు జయంతికి తీరని కోరిక యీడేరుగాక !

1974 లో మన హీరోలు !

గత ఏడు విడుదలయిన చిత్రాలలో ప్రేక్షకులు ఆదరించి, అభిమానిస్తున్న హీరోలను గూర్చి రాస్తున్నాను. నిజాన్ని నిర్భయంగా చెప్పడంలో తప్పు లేదనుకొంటూ, యీ వ్యాసాన్ని ప్రారంభిస్తున్నాను.

నాగేశ్వరరావు :

1974 లో అక్కినేని నటించిన చిత్రాలు నాలుగు. ''ప్రేమలు—పెళ్లిళ్లు, మంచివాడు, బంగారుకలలు, దొరబాబు.'' మొదటి చిత్రంలో నాగేశ్వరరావు యిద్దరి భార్యలకు నడుమ సతమతమైన సైకలాజికల్ పాత్రను ఎంతో ప్రతిభతో పోషించి, అట్టి సంఘర్షణ గల పాత్రలకు తనొక్కడే న్యాయం చెయ్యగలడని నిరూ...డు. మంచివాడు చిత్రంలో సున్నితమైన రో...

నిర్మించి, విప్లవ ధ్వనిని ప్రచారం చేసిన సీతారామరాజుగా కృష్ణ అద్భుతంగా చేశాడు. ఆంధ్ర ప్రేక్షకులు కృష్ణను అభినందించి, ఆశీర్వదించి, ఆదరించారు ...త నాయకునిగా చక్కగా చేశాడు.

...దరించలేకపోయారు.

' చిత్రంలో కూడా

చాడన్నది నిజము.

...ల్లాలు, రాధమ్మ

, ధనవంతులు—గుణ

..., సత్యానికి సంకెళ్లు''

చి... ...ధరించిన పాత్రలలో వైవిధ్యమున్నదని చెప్పడానికి సంశయించ పనిలేదు.

కృష్ణంరాజు - రామకృష్ణ !

నిర్మాతలకు కృష్ణంరాజు, రామకృష్ణ నటించిన చిత్రాలు ఎక్కువ లాభాలను ఆర్జించిపెట్టాయి. ఈ యిద్దరికీ పరిశ్రమలో పలుకుబడి, ప్రేక్షకులలో అభిమానం బాగా పెరిగింది.

* * *

1974 లో ఉత్తమ నటుడుగా ఎవరిని నిర్ణయించాలో తెలియడంలేదు. ప్రేమలు—పెళ్లిళ్లుకు అక్కినేని వస్తారా, నిప్పులాంటి మనిషిగా రామారావు వస్తారా, ఖయిదీ బాబాయ్‌గా శోభన్ వస్తారా, సీతారామరాజుగా కృష్ణ వస్తారా అని ప్రశ్నించుకుంటే నలుగురినీ పేర్కొనవలసి...

'సంక్రాంతి ఆడంబరంగా చేయను' చంద్రకళ



అది వాహినీ స్టుడియో. రామానాయుడి చిత్రం ''అమ్మాయిల శపథం'' చిత్రం షూటింగ్ జరుగుతోంది, చంద్రకళ, రామకృష్ణ, కె. వి. చలం ఆ సెట్లో పని చేస్తున్నారు. దర్శకుడు జి. వి. ఆర్. శేషగిరిరావు, నిర్మాత, నటుడు రామానాయుడు

యింటా — బయటా చాలా ఆనందంగా జీవితాన్ని గడుపుతూ వున్నది. ఇంట గిరిబాబుగారి లాలన, బయట ప్రేక్షకుల దీవెన ఆమెలో నూతన వుత్సాహాన్ని కలిగిస్తున్నది.

తన్ను అభిమానిస్తున్న ప్రేక్షకులకు సంక్రాంతి శుభాకాంక్షలను పత్రికా ముఖంగా అందచేస్తున్నది. ప్రజ లిచ్చే అభిమానధనమే తనకు శ్రీరామ రక్ష అని కొలిచే జయంతి ప్రస్తుతం పది రకాల పాత్రలను పోషిస్తున్నది. వాటిని గూర్చి యీ శుభ సమయాన తెలియచేస్తున్నది.

''కౌముదీ పిక్చర్స్ వారి రామయ తండ్రి, శ్రీరామాంజనేయ యుద్ధం, ఉత్తమురాలు, చిన్ననాటి కలలు, ఆడవాళ్లు— అపనిందలు, చల్లని తల్లి, అందరూ మంచివారే, భాగస్తులు, శ్రీధర్ కంబైన్స్, శ్రీరామ చిత్ర'' వారి చిత్రాలలో వైవిధ్య స్వభావం గొన్న పాత్రలను పోషిస్తున్నది.

ఈ మధ్య ఆమె నటించిన నాల్గయిదు చిత్రాల రషస్‌ను చూశాను. ఒకదానికి మరొకదానికి సంబంధం లేని పాత్రలను ఎంతో ప్రతిభతో పోషించింది.

ప్రతి రోజూ వ్యాయామం చెయ్యడంవల్లనేమో, రోజు రోజుకు మరీ చిన్న పిల్లలాగా తయారవుతున్నది.

వచ్చిన ప్రతి పాత్రను అంగీకరించియుంటే, మూడు × అయిదు చిత్రాలు తనకు దూరమయ్యేవి గాదు అని ఆమె చెప్పినప్పుడు, ఎందుకలా మానేశారు అని ప్రశ్నించాను.

మనసుకు నచ్చని వేషం వేయడానికి తనే

''బతుకే ఒక పండుగ''లో రాధిక, అనంత్



లను విశిష్టంగా పోషించాడు. ఆ... చిత్రంలో అక్కినేని నటన అందరినీ ఆక...ంది. దొరబాబు పాత్ర చాలామందికి నచ్చలేదు. అక్కినేని వెయ్యదగిన వేషం కాదన్నది నా అభిప్రాయం. నటించిన చిత్రాలు నాలుగు. నాలుగున్నరకోట్ల జనావళికి నచ్చిన అక్కినేని దేవదాసు రూపంలో పునర్దర్శనం యిచ్చాడు.

రామారావు !

1974 లో రామారావు నటించిన చిత్రాలు ఆరు. ''పల్లెటూరి చిన్నోడు, అమ్మాయి పెళ్లి, మనుషుల్లో దేవుడు, తాతమ్మ కల, నిప్పులాంటి మనిషి, దీక్ష.'' ఈ చిత్రాలన్నిటిలో రామారావు నటన బాగానేవున్నా, మనుషుల్లో దేవుడు చిత్రంలోని పాత్ర ప్రజలకు నచ్చింది. నిప్పులాంటి మనిషి పాత్రకు ఎన్టీఆర్ తప్ప మరొకరు సరిపోరు అన్నారు ప్రేక్షకులు. మాస్ అప్పీలున్న ఏకైక హీరో రామారావు అనేది నిజం నిరూపించబడింది.

శోభన్‌బాబు !

''కన్నవారి కలలు'' చిత్రంలో ద్విపాత్రాభినయం చేశాడు. కానీ, ప్రేక్షకులు యీ చిత్రాన్ని అంతగా ఆదరించలేకపోయారు. తండ్రికన్నా తనయుడి పాత్రను బాగా చేసినట్టు ప్రజలు తీరునిచ్చారు. ''ఖయిదీబాబాయ్'' చిత్రంలో శో... అద్వితీయంగా నటించాడని కొందరు, అద్భుతంగా నటించాడని మరికొందరు, అసమానంగా నటించాడని మరికొందరు ప్రశంసించారు. ''కోడెనాగు'' లో ముసలికొట్టే నాగరాజుగా శోభన్ గొప్పగా చేశాడు. కానీ చిత్రం జనాన్ని తృప్తిపరచలేకపోయింది. ''అందరూ దొంగలే'' చిత్రంలో శోభన్ చెయ్యడానికి ఏమీ లేదు. అందంగా అగుపించి, ఆనందంగా గంతులు వేశాడు. తర్వాత వచ్చిన చక్రవాకం శోభన్‌కి పేరు తేలేకపోయింది. ''మంచిమనుషులు'' చిత్రం శోభన్‌బాబు నట జీవితంలో కొత్త మలుపును తెచ్చింది.

కృష్ణ !

''గాలిపటాలు'' చిత్రంతో ప్రారంభమై, 'దేవదాసు' చిత్రంతో 1974 పూర్తయింది. ఈయన వైవిధ్యమున్న పాత్రలను పోషించి, సెహభాష్ అనిపించుకొన్నారు.

ఆంధ్ర పీరు... సినిమాస్కోపు చిత్రంగా

''శో మై ... '' అంటున్న రేఖా

వస్తుంది.

నా ఓటు మాత్రం ఖయిదీకే వేస్తున్నాను.

రక్తపాశం

శ్రీ వాణి ఆర్ట్ కంబైన్స్ నిర్మించే కొత్త చిత్రం పేరు ''రక్తపాశం.'' దీనిలో కృష్ణంరాజు ముఖ్య పాత్రను పోషిస్తున్నారు. సహాయ పాత్రలను సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, రమాప్రభ పోషిస్తున్నారు.

ఈ చిత్రానికి మోదుకూరి జాన్సన్ రచనను, సత్యం సంగీతాన్ని, రామచంద్రరి ఛాయను, మహేశ్వరరావు కూర్పును, చలం కళను నిర్వహిస్తారు. ఎప్పటివలె పి. చంద్రశేఖరరెడ్డికి దర్శకత్వాన్ని యిచ్చారు, నిర్మాత ఎన్. వి. సుబ్బరాజు.

ఇంగవలసిన ష...టింగ్ కార్యక్రమ ...మాస్తున్నారు. ఇంతలో బ్రేక్ దొరికింది. సంక్రాంతి సందర్భంలో చంద్రకళతో ముచ్చటిస్తామని ఆనిడతో పిచ్చాపాటి ప్రారంభించాను. ''సంక్రాంతి సంబరాలేమిటి?'' అని ప్రశ్నించాను. ''నిజం చెప్పాలంటే నేను సంక్రాంతిని అంత గ్రాండ్‌గా చేయను. చేయకుండాను వుండను. హిందూ పండగల్లో సంక్రాంతికి ప్రత్యేక స్థానముంది. కొత్త జీవితాలకు వెలుగుబాట చిహ్నంగా జరుపుకునే పండుగే సంక్రాంతి. ఆర్థిక పరిస్థితి దిన దినానికి దిగజారిపోతున్నా, సంక్రాంతిని చేయడం మానేయరు కొన్ని ప్రాంతాలవారు. సంక్రాంతి కంటూ ప్రత్యేకంగా మా యింట్లో సందడి,





"బాగస్తులు"లో నాగభూషణం, జయంతి


సంబరం ఏమీ చెయ్యడం అలవాటు లేదు మాకు" అంది నవ్వుతూ చంద్రకళ.

మీరు ఈ మధ్య కొన్ని తెలుగు చిత్రాలను అంగీకరించనట్టు తెల్సింది. కారణం ఏమిటో? ఒక్కటే కారణం. పాత్ర స్వరూప, స్వభావాలు చెప్పేటప్పుడు వర్ణన, కానీ చిత్రించేటప్పుడు ఖండన. తన పాత్ర బాగులేకపోతే ఏ ఆర్టిస్టూ చెయ్యడానికి సమ్మతించరు. మనమెంతకష్టపడిచేసినా, అదృష్టం బాగుండాలి. జయాపజయాలు మన చేతుల్లో లేవుగా. తొందరపడి ఒప్పుకోవడం మూలంగా కొన్ని ఇబ్బందులకు గురి కావల్సివస్తోంది. నటించిన చిత్రం ఫెయిల్ అనడంతో అదో రకం అభిప్రాయాన్ని ...ఋచుకుంటున్నారు. అందుకే మన జాగ్రత్తలో ...ందామనే ఆలోచనతో మంచి సంస్థల్లో ...కే సమ్మతిస్తున్నాను. దాదాపు అరడజను ..., నచ్చకపోవడంతో నటించడానికి నిరాక ...ంచాను." అంది ప్లెయిన్‌గా చంద్రకళ.

లోగడకన్నా ఇప్పుడు మీరు డాన్స్ ప్రోగ్రామ్స్ ఎక్కువగా ఇస్తున్నట్టు కన్పడుతోందే అన్న నా ప్రశ్నకు ఇలా బదులు చెప్పింది. నేను నృత్య ప్రదర్శన లిచ్చేది ఏదో ఒక మంచి కార్య సహాయార్థమే. కమర్షియల్ దృష్టితో కాదు. సినిమాకు రాకముందు నుంచి నేను డాన్స్ అభ్యసించేదాన్ని. రాకపోతే ఈ సంవత్సరం ఎక్కువ ప్రదర్శనలిచ్చే అవకాశాలు వచ్చాయి. దానికి తగ్గట్టు నాకు షూటింగ్ ఒత్తిడు లంతగా లేవు ఆ సమయంలో. పరిస్థితులు ప్రోత్సహిస్తే '75లో ఒక ట్రూపు నొకదాన్ని తీసుకుని వరల్డ్ టూర్ చేసిరావాలని అనుకుంటున్నాను. ఆపై దైవేచ్ఛ.

ప్రస్తుతం మీరు నటిస్తున్న చిత్రాలెన్ని? అందులో మీ పాత్ర లెలాంటివి? "దాదాపు అరడజను చిత్రాల్లో వెరైటీ పాత్రలొప్పుకున్నాను. కృషివం పిలింస్‌వారి "వయసొచ్చిన పిల్ల"లో గమ్మత్తయిన పాత్ర. వయ ...డుయా, గంతులేస్తూ, ...గా సురేష్‌వారి "అమ్మాయిల శ... ..." చేసిన అన్యాయానికి ప్రతీకా... ...గా పిన అమ్మాయి పాత్రను పోషి... ...కృష్ణవారి చిత్రంలో కేర్‌ఫ్రీ ...మించి పెళ్లి చేసుకుని, ...ే ...స్తు, ...న...ే కపి... ...నే పాత్రను ధరిస్తున్నాను. మాధవివారి "అదృష్టవంతురాలు"లో, ...భారత్ ప్రకాశరావుగారి చిత్రంలో, "ఓ సీత కథ" ...న్నదంలో, మరో గుడ్డిపిల్ల పాత్ర కన్నడంలో, చేయడానికి అంగీకరించాను. ఆర్. కె. ఆర్ట్స్‌వారి చిత్రంలో కూడా నటించే అవకాశాలున్నాయి" అంది ప్రతిభ వున్న చంద్రకళ.

"చల్లని తల్లి"లో అంజలి, సుమిత్ర



మనకున్న కొద్దిమంది నటనా సామర్థ్యం వున్న తారల్లో చంద్రకళ ఒకర్తె. ఇచ్చిన పాత్ర నెప్పుడూ చెడగొట్టదు. చాలా సటిల్‌గా చేస్తుంది, చక్కగానూ చేస్తుంది. అలాంటి తారను కూడా ఎన్నుకోవడానికి సంశయించడం అసమంజసం. ఇదేం విడ్డూరమో అర్థం కాకుండా వుంది.

చదువు - సంస్కారం

మనిషి బుద్ధికి సంబంధించింది చదువు. మనిషి మనిషిగానిలబడేందుకుపకరించేది సంస్కారం. చదువువల్ల సంస్కారం అబ్బదు. సంస్కారం వున్న వాడు చదువుకున్నవాడై వుండాల్సిన అవసరమూ లేదు. మనిషి మనుగడకు చదువుకన్నా సంస్కారమే ఎక్కువ వుపయోగపడుతుంది. ఈ నిజం తెలియని సత్యనారాయణ పెద్ద చదువులు చదువుకొని కూడా సంఘం దృష్టిలో తానొక పనికిరాని మనిషి అనే నిరాశతో సంఘాన్ని దూషిస్తాడు. అతని దూషణలో అర్థంలేదని గుమ్మడి చెప్తాడు. చదువుకు, సంస్కారానికి గల తేడా ఏమిటో వివరిస్తాడు. కానీ సత్యనారాయణకు ఆ మాటలు రుచించలేదు. సంపాదించడమే తన లక్ష్యం అనుకున్నాడు. అందుకే ...లు వేసి వేలు సంపాదించే గిరిబాబు చేలిలో ...ు. అతని సాంగత్యంలో ఎంతో చెడిపోయాడు. అకార్యాలు చేసాడు. రోజులు గడిచేకొద్ది ... తెల్సుకోసాగాడు. చివరకు చదువు – ...రాలంటే ఏమిటో గ్రహించగలిగాడు. ...గా ఎందులో అనుకున్నారు? ప్రతాప్ ఆర్ట్ ...డక్షన్స్ రంగుల్లో నిర్మించిన "చదువు – సంస్కారం" చిత్రంలో. సత్యనారాయణ, గిరిబాబు, గుమ్మడి ఈ ముగ్గురు వ్యక్తుల మధ్యనే చదువుకు, సంస్కారానికి గల తేడాను తేటతెల్లపరుస్తాడు దర్శకుడు రాజశ్రీ. కె. రాఘవ నిర్మించిన ఈ చిత్రంలో ఇంకా రంగనాథ్, గోకిన రామారావు, ఎన్. వీరభద్రరావు, రాళ్లబండి కామేశ్వరరావు, శుభ, మమత, గిరిజారాణి, రాణి తదితర పాత్రలను పోషించారు. కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు రాజశ్రీ కూర్చిన ఈ చిత్రానికి సంగీతాన్ని రమేష్‌నాయుడు, ఛాయను మధుసూదన్, కూర్పును బాలు సమకూర్చారు. తారకరామా ద్వారా జనవరిలో విడుదల.

పుండరీకాక్షయ్య కొత్త చిత్రం

మంచి చిత్రాలను నిర్మించే బహు కొద్ది మందిలో పుండరీకాక్షయ్య ఒకరు. వీరు నిర్మించిన "మనుషుల్లో దేవుడు" చిత్రం మనుషుల మనసును ఎంతగానో ఆకట్టుకొంది.

ఇప్పుడు తీస్తున్న చిత్రం జనవరి యిరవై నాలుగున ఆరంభం. ఇందులో రామారావు, వాణిశ్రీ ప్రధాన తారాగణం. సంగీత ప్రధానమైన కథ. ఈ చిత్రానికి ఎస్. హనుమంతరావు సంగీతసారథి. ఈమధ్య ఎస్. జానకి పాడిన రెండు పాటలను రికార్డ్ చెయ్యడం జరిగింది. ఈ చిత్రానికి వి. వి. ప్రసాద్ దర్శకుడు.

— శ్రీనివాస్

సీరియల్

అహం - అనురాగం

జి. పరిమళా సోమేశ్వర్

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ 6 : స్త్రీల కళాశాల లెక్చెరర్ శ్యామల. విద్యార్థినులతో నెహ్రూ జూలాజికల్ పార్కుకు వెళ్లి వచ్చిన శ్యామల అక్కడ తనను ప్రమాదం నుంచి కాపాడిన అపరిచితుడిని మరిచిపోలేకపోతుంది. తనని పెళ్లి చేసుకోవాలనుకుంటున్న చంద్రకి భార్యగా ఊహించుకోవటానికే అసహ్య పడుతుంది శ్యామల. తనను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తి బి ఎ. తప్పిన పేద నిరుద్యోగని తెలుసుకుంటుంది. చంద్ర ప్రేమను శ్యామల నిరాకరించడంతో వెంకటేశ్వరరావు గారి ఆరోగ్యం చెడి మరణించగా ఒంటరి దవుతుంది శ్యామల. తనను ప్రభావితం చేసిన కథా రచయిత రవి ఆమెను ప్రమాదం నుంచి కాపాడిన వ్యక్తే అని శ్యామల తెలుసుకుంటుంది. రవిని పెళ్లి చేసుకుంటే జీవితాంతం బాధ పడవలసివస్తుందని శ్యామలను హెచ్చరిస్తాడు చంద్ర. రచయితగా రవిని ప్రేమించి పెళ్లి చేసుకున్నా, భర్తగా అతడు తనకంటే ఉన్నత ఉద్యోగంలో ఉండాలని అందుకు మరల చదవమని రవిని బలవంతం చేస్తుంది శ్యామల.

బియ్యే ఒక పార్టు పోయినా, ఉద్యోగస్తుడైన తరువాత అతని ప్రాణం కుదుటపడింది. ఉద్యోగం సమయం కాక విశ్రాంతి దొరికినప్పుడల్లా ఏదో ఒకటి వ్రాస్తూండటం, లేదా చదవటం అతని కెంతో యిష్టం.

కాని పెళ్లయిన తరువాత శ్యామల పోరు పడలేక మళ్లీ పరీక్షల కోసం చదవవలసి వచ్చిందతనికి. పేరుకు పుస్తకాలను ముందు వేసుకుని కూర్చునేవాడు తప్ప అతని బుర్రలోకి ఒక్క అక్షరమన్నా ఎక్కేదికాదు.

ఆనందంగా సాగిపోవలసిన వైవాహిక జీవితంలో పానకంలో పుడకలా యీ పరీక్ష లేమిటి ? అనుకుని విచారపడేవాడు. దానికి తగ్గట్టు యీ పరీక్షల వ్యాపకంలో పడి తన రచనా వ్యాసంగానికి పూర్తిగా స్వస్తి చెప్పవలసి వచ్చింది. అది మరింత బాధాకరంగా ఉండేది రవికి.

క్లాసు పుస్తకాలను తెరిచినప్పుడల్లా అతని మెదడులో తను వ్రాయదల్చుకున్న కథల తాలూకు ప్లాటులు, పాత్రలు తిరుగుతూండేవి. ఒక్కొక్కప్పుడు తన రచనలను గురించి ఎంత తీవ్రంగా ఆలోచించేవాడంటే, వెంటనే క్లాసు పుస్తకాలను అవత పడేసి అప్పటికప్పుడు కాగితాలు, పెన్ను తీసి తను వ్రాయదల్చుకున్నదంతా ఎంత రాత్రి లెక్కచెయ్యకుండా వ్రాసేవాడు.

అతనలా ఏకధాటిగా వ్రాసుకుపోవటం రకంగా శ్యామలను ఆనందపరచినా ముందు మంచి హోదాలో చూడాలన్న కోరిక ప్రబల ఉండేదామెకు.

సంఘంలో ఒక గౌరవమైన స్థానం ఉండటం ప్రతి వ్యక్తికీ అవసరం. ఆ గౌరవం అతడి యొక్క ఉద్యోగాన్నిబట్టే వస్తుందని శ్యామల గట్టి నమ్మకం.

కాబట్టే అలాటి ఉద్యోగంలోకి చేరటానికి కావలసిన అర్హతను సంపాదించటం మొదటి కర్తవ్యం.

కళ అనేది కళాకారుడికి ఒక లక్జరీ !

సంఘంలో ఒక వ్యక్తిగా గుర్తింపు వచ్చిన తరువాత తీరిక సమయాల్లో తన కాలాన్ని, ప్రతిభను ఖర్చుపెట్టటానికి అతనుపయోగించుకునే సాధనంకళ.

తన కళ ద్వారా లౌకిక సమస్యలను తాత్కాలికంగా మర్చిపోవటానికి, వాటికి దూరమవటానికి ప్రయత్నిస్తాడు కళాకారుడు.

ఇప్పుడున్న స్థితిలో రవికి చదువు అవసరం. రచన కేవలం హాబీ !

అలా ఆలోచించుకున్న శ్యామల అతనిలోని 'రచయిత'ను అంతగా ప్రోత్సహించలేకపోయింది.

"ప్లీజ్ ! ఆ చెత్త రాతలన్నీ వ్రాసుకోవటానికి ముందు ముందు చాలా టైముందికాని యిప్పటికి క్లాసు పుస్తకాలు చదువుకోండి" అంటూ భర్తను బతిమాలేది.

"ఎప్పుడో వ్రాయవచ్చునని యిప్పుడు నాలో వున్న భావాలను, సృజనాత్మకశక్తిని బలవంతాన ఎక్కడ చంపుకోను శ్యామలా ?" అనేవాడు రవి.

"నన్నడిగితే ఏ రచయిత అయినా ముప్పైయేళ్లు నిండనిదే గొప్ప రచనలు చెయ్యలేడంటాను. మీకు ముప్పై నిండటానికి యింకా ఐదేళ్ల టైముంది. ఈ లోపల ఎంచక్కా పరీక్షలు ప్యాసై మంచి ఉద్యోగంలో చేరండి. ముప్పైయేళ్లు వచ్చేయంటే మీ కీ మాత్రం చదివే ఓపికకూడా వుండదు." అన్నది శ్యామల.

"ఇప్పుడుమాత్రం చదివే ఓపిక వుండిచచ్చిందా ? ఏదో నీ బాధలు పడలేక చదువు ... ాని" అన్నాడు రవి.

... లేకపోతే మానేయండి."

... ని శ్యామల.

... నస్ఫూర్తిగా అన్నా ... నేస్తాను. నాకేం అభ్యం ...

... ఏదో మాటవరసకన్నాను. అంత ... య్యకండి." అంది శ్యామల.

... ముదా నీ సంగతి ? సరే. ఇదంతా నా ఖర్మకు వచ్చింది" ... పుస్తకాలు తెరిచేవాడు రవి.

ఒకరోజు రఘు వచ్చేడు. "అన్నయ్యా ! పరీక్ష ఫీజు కట్టాలి. ఏభై రూపాయలు కావాలి" అంటూ.

అప్పుడు నెలాఖరు. రవి చేతిలో డబ్బులేదు. "ఫస్టు తారీఖు తరువాత చూద్దాంలేరా." అన్నాడు.

"ఇప్పటికే ఫైనుతో కలిపి కట్టవలసిన తేదీ దాటిపోయింది. పరీక్షలు మొదలయ్యేదే ఫస్టు తారీకున..." అన్నాడు రఘు.

"ఐతే పరీక్షలు మానుకో. నన్నేం చెయ్యమంటావు ? ఉన్నట్లుండి నెలాఖరున డబ్బెక్కడ నుండి వస్తుంది ?" అన్నాడు కొంచెం చిరాకుగా రవి.

శ్యామల అన్నీ వింటూనేవుంది. "ఆ పిల్లవాడి మీద ఎందుకలా విరుచుకుపడతారు ? ఒక సంవత్సరం పరీక్ష పోతే జీవితంలో ఒక సంవత్సరం వృథా అయినట్లేగా" అంటూ లోపలికి వెళ్లి ఏభై రూపాయలు తెచ్చి రఘు చేతిలో పెట్టింది శ్యామల.

రఘు వెళ్లిన తరువాత రవి "నువ్వా డబ్బు యివ్వకుండా ఉండవలసింది శ్యామలా !" అన్నాడు.

"ఏం ఎందుకు ?" అనడిగింది శ్యామల.

"అలా అడిగినప్పుడల్లా డబ్బు వస్తుందని తెలిస్తే వాళ్ల అవసరాలుకూడా అంతకంతకూ పెరుగుతూనే వుంటయ్. అవసరమైనప్పుడల్లా డబ్బు దొరికితే డబ్బుయొక్క విలువ తెలియదు మనిషికి." అన్నాడు రవి.

"అలాగని పిల్లవాడి భవిష్యత్తు పాడుచేసుకుంటామా ?"

"నువ్వా డబ్బు ఇవ్వలేని స్థితిలో వుంటే ఏం చేసేవాడు ? అదే యిప్పుడు నువ్వు డబ్బు యివ్వకపోయినా జరిగేది."

"నేనిప్పుడు డబ్బివ్వకపోతే అప్పుతెచ్చి అతని పరీక్ష ఫీజు కట్టేవారు. కాని అతని చదువు మాత్రం చెడగొట్టేవాళ్లు కాదు." అంది శ్యామల.

ఎందుకో ఆ మాటలు రవిని గాయపరచినయ్. "ఏమిటి నీ ఉద్దేశ్యం ? అప్పుచేసి డబ్బుతేకుండా తప్పించుకుని, నీచేత యిప్పించేననా ?"

"ఎందుకలా అపార్థం చేసుకుంటారు ?"

"నాకు నీ మాటలు బాగానే అర్థమౌ..." అంటూ గబగబ చెప్పులు తొడుక్కుని ఇ... బయటకు వెళ్లిపోయేడు రవి.

హఠాత్తుగా పరిస్థితి అలా విషమిస్తుందని ఊహించని శ్యామల నిశ్చేష్టురాలయింది.

తనన్న మాటల్లో తప్పేమున్నదో, అతనంత కోపం తెచ్చుకుని బయటకు పోవలసిన అవసరమేముందో ఆమెకు బోధపడలేదు.

రవికి అంత కోపం రావటం ఎప్పుడూ చూడలేదామె. అందునా కోపంవచ్చి బయటకు వెళ్లటం అదే మొదటిసారి !

అలా వెళ్లిన రవి రాత్రి పదకొండుగంటలయినా యింటికి రాకపోయేసరికి మరింత కంగారు పుట్టింది శ్యామలకు. అతను ఎక్కడకు వెళ్లి వుంటాడు ? ఏం చేస్తూ వుండివుంటాడు ? అన్న ఆలోచనలు ఆమెలో తలెత్తి పిచ్చిదానిని చేసినయ్.

"సినిమాల్లోలా అతను తాగి ఇంటికి వస్తాడా? వచ్చి మళ్లీ తాగిన మైకంలో తనని తిట్టటంకాని, కొట్టటంకాని చేస్తాడా ? ఐనా తాగటానికి అతని దగ్గర డబ్బెక్కడిది ? ఏమో. ఏ ఫ్రెండయినా తాగించవచ్చుగా !" యిలా రకరకాలుగా ఆలోచించు

కుంటూ అన్నం తినకుండా, మంచినీళ్లయినా తాగకుండా అతనికోసమే ఎదురుచూస్తూ కూర్చుంది శ్యామల.

పదకొండు దాటేక యింటికి వచ్చేడు రవి.

అతను రాగానే అతని ముఖంలోకి పరిశీలనగా చూసింది శ్యామల. తాగిన లక్షణాలేవీ కనపడలేదు. ఐతే మరి యింతసేపూ ఏం చేసినట్లు ?

ఒకవేళ వాళ్లింటికి వెళ్లి చక్కగా భోజనంచేసి వచ్చాడేమో. ఎన్నడూ తామిద్దరూ వేరుపడిన తరువాత ఒక్కరోజైనా వాళ్లింట్లో భోజనం చెయ్యలేదు. ఇప్పుడు భార్యమీద కోపంవచ్చి అక్కడ భోజనం చేస్తున్నాడని అతని తల్లి గ్రహించదూ ? అంతకంటె అవమానం ఎక్కడైనా వుందా ?

"ఏమిటలాగున్నావు ? భోజనం చెయ్యలేదా?" అనడిగేడు రవి మామూలుగా.

"మీరు భోజనంచేసే వచ్చేరుగా. ఇంక నా సంగతి మీకెందుకు ?" అన్నది నిష్ఠూరంగా శ్యామల.

"నేను భోజనం చేసేనా? ఎవరు నీకు చెప్పింది ?" ఆశ్చర్యంగా అడిగేడు రవి.

"ఒకరు చెప్పాలా యేం ? నేనా మాత్రం వూహించుకోలేనా ?"

"ఏమిటి నువ్వు ఊహించుకున్నది ?"

"మీరు మీ యింటిదగ్గర భోజనంచేసి రాలేదూ?"

రవి ఆమె ముఖంవంక పరిశీలనగా చూసేడు. ఆ ముఖంలోని ఉక్రోషం, అసూయ; బాధ...అన్నిటినీ చూసేక అతనికి నవ్వాగిందికాదు.

"భలే ఊహించుకున్నావులే. పద పద. అన్నం వడ్డించు ఆకలిగా వుంది" అన్నాడు.

అతని నవ్వు చూసేక శ్యామల మనసు కాస్త కుదుటబడ్డది.

భోజనం చేస్తుండగా "ఐతే యింతసేపూ మీరెక్కడ వున్నట్టు ? ఏం చేస్తున్నట్టు ?" నడిగింది శ్యామల.

"టాంక్‌బండ్ మీద కూర్చుని హుస్సేన్ నుండి వచ్చే చల్లగాలితో కోపాన్ని ఎన్నాను."

టాంకుబండు మీద యింతసేపూ...మీరు ఒంటరిగానే వున్నారా ?" సగం హాస్యం, సగం అనుమానం వున్నయ్ ఆమె ప్రశ్నలో.

"అబ్బె. లేదు. పక్కనొక చక్కని చుక్క కూడా వుంది." కొంటెగా సమాధానమిచ్చేడు రవి.

శ్యామల ముఖం ముడుచుకుంది. అతనన్న మాటల్లో ఎంత నిజముందో ఆమె ఆలోచించలేదు. కాని హాస్యానికైనా అతనలా అనటం ఏమాత్రం వచ్చలేదు ఆమెకు.

మాట్లాడకుండా భోజనాలు ముగించి లేచేరు.

రవికన్నా ముందరే పక్కమీదకు వెళ్లి దుప్పటి ముసుగుపెట్టి పడుకుంది శ్యామల.

లైటార్పి వచ్చిన రవి ఆమె పక్కనే పడుకొని ఆమె ముఖంమీద నుండి దుప్పటిని తొలగించేడు.

చెక్కిలిని చిన్నగా చేతితో నిమిరేసరికి 'తడి' తగిలింది.

"పిచ్చమ్మాయ్ ఏడుస్తున్నావా ?"

అహం — అనురాగం

"నన్ను ఏడిపించటమేకదా మీరు చెయ్యగలిగింది ?"

"ఉహుం. నిన్ను నవ్వించగలను" అంటూ వళ్లంతా చక్కలిగింతలు పెట్టేడు.

ఆమె నవ్వటం ఆపేక "ఇంతకూ ఆ చక్కని చుక్క ఎవరో తెలుసా ?" అన్నాడు రవి.

"ఏమో నాకేం తెలుసు ?"

"నీకు బాగా తెలుసు. ఆమె ఎవరోకాదు. నువ్వే ! అక్కడ ప్రశాంతమైన వాతావరణంలో ఒంటరిగా కూర్చున్నానన్న మాటేగాని, మనసంతా నీమీదనే వుంది. అనవసరంగా నిన్ను బాధపెట్టేనేమోనని విచారించేను. ఆ సమయంలో పక్కన నువ్వుకూడా వుంటే ఎంత బాగుండునో అనుకున్నాను..." ఇంక అంతకన్న శ్యామలకు ఎక్కువ మాటలతో అవసరం లేకపోయింది.

5

వివాహమైన తరువాత శ్యామలకు లోకాన్ని గురించి, మనుష్యులను గురించి చాలా అప్రసన్నకరమైన విషయాలు తెలియవచ్చినయ్.

"లోకులు కాకులు" అని, "సంఘానికి శీలం లేదు" అని ఆమె ఎంతగా సరిపెట్టుకో జూసినా మానవ సహజమైన బలహీనతలకు ఆమె అతీతంగా వుండలేకపోయేది.

అందరాడవాళ్లలాగానే ఆమెకూ భర్త గొప్ప



హోదాలో వుండాలనీ, తను "ఫలానా ఆయన భార్య" అనిపించుకోవాలనీ అనిపించేది. అలా అనిపించటానికి ముఖ్య కారణం ఆమె చుట్టూవున్న లోకం.

ఆమె భర్త గుమాస్తా అని తెలిసికూడా ఆమె ముఖంముందే ఎవరినో గురించి మాట్లాడుతున్నట్లు "ముష్టి గుమాస్తా ఉద్యోగం" అనీ, "ఈరోజుల్లో గుమాస్తాలుకూడా ఖరీదైన బట్టలు వేసుకుంటున్నారు." అనీ ఆమె స్నేహితురాళ్లు అంటూంటే శ్యామలకు ఎంతో బాధగా వుండేది.

వాళ్లు కావాలని తనని హింసించటానికే ఆ మాట లంటున్నారా అనిపించేది.

కాలేజీలో ఒకామె "చేసుకుంటే మంచి హోదా వున్న ఆఫీసర్‌నిగాని, లేదా వ్యాపారంచేసే వాడిని గాని పెళ్లి చేసుకోవాలి. లేదా జీవితాంతం పెళ్లికాకుండా వుండటం మంచిది" అన్నది.

దాంతో మరొకామె అందుకుని "ఔను. ఈ రోజుల్లో లోకం డబ్బుచుట్టూ తిరుగుతోంది. కనుక డబ్బులేనివాడిని చస్తే చేసుకోకూడదు." అంది.

శ్యామల కెందుకో ఆ మాటలకు అసహ్యం వేసింది. డబ్బు జీవితంలో చాలా ముఖ్యమై అవసరమే. కాని అంతమాత్రాన డబ్బే ... అనుకోవాలా ? అనుకున్నది. డబ్బుతో ... అనురాగాన్ని, ఆప్యాయతను భర్త ద్వారా పొందటంలేదూ ?

అంతేకాదు. డబ్బున్న పురుషులను చే... ఆడవాళ్లెంతమంది సుఖపడుతున్నారు ?

ఒకామె ఒకటోతారీకు సాయంత్రం యింటికి వెళ్లేసరికి ఆమె జీతంకోసం కాచుకుని వుంటాడట ఆమె భర్త. ఆమె జీతమంతా తీసుకుని ఆమె ఖర్చుపెట్టే ప్రతి పైసకూ ఖర్చులడుగుతూ వుంటాడు. స్వతంత్రించి ఒక్క చీరకూడా కొనుక్కోదు ఆమె.

మరొకామె భర్త ఆమె చేస్తున్నది ఏం ఉద్యోగమో, ఆమె జీతం ఎంతో ఏమీ అడగడు. అసలు భార్య అనే వ్యక్తి యింట్లో వున్నదన్న ధ్యాసే ఆయన కుండదుట. తను, తన స్నేహితులు, క్లబ్బులు, పేకాటలు తప్ప ఆయనకు మరొక లోకంలేదు. పిల్లలను, భార్యను పలకరించటానికే ఆయనకు టైముండదు.

ఇంకొకావిడ తను సంపాదించే డబ్బును తీసుకుంటాడు గాని తను ఉద్యోగం చేయటానికి మాత్రం తనతో భర్త సహకరించడు అంటుంది. తెల్లవారుఝామున నాలుగుగంటలకు లేచి తొమ్మిది వరకు వంటచెయ్యటం, పిల్లల పని చూసుకోవటంతోనే సరిపోతుంది. ఇంటి పనితో తను అంత సతమతమవుతున్నా భార్యకూడా తనలాగానే బయటకు ఉద్యోగానికి వెళ్తోందికదా సహాయం చేద్దామన్న ఆలోచన వుండదుట అతనికి. మంచినీళ్ల గ్లాసు దగ్గరనుండి చేతి కందిస్తేతప్ప తీసుకోకూడదని అతని మతం. "అంత మగసిరి వున్న మగవాడైతే ఆడదానిచేత ఉద్యోగం చేయించటం ఎందుకు ? ఇంట్లో కూర్చుని హాయిగా యింటినీ, పిల్లలను చూసుకుంటూ, భర్త సేవలు చేస్తూ కాలం గడుపుతానుకదా." అంటుంది ఆమె.

చాలామంది అభిప్రాయాలు విన్న తరువాత వివాహితలైన స్త్రీలలో చాలామందికి ఉద్యోగాలు చెయ్యాలన్న కోరిక లేదని, ఉద్యోగంచేసి సంపాదించే డబ్బువల్ల కలిగే సుఖాలకన్న అనర్థాలే ఎక్కువగా వున్నాయని గ్రహించింది శ్యామల. ఆ అనర్థాలన్నిటికీ ముఖ్య కారణం భర్తలు భార్యలతో సహకరించకపోవటం మాత్రమే! ఉద్యోగంచేసే స్త్రీలకు యింట్లో కొంత అనుకూలమైన వాతావరణం, సహాయ సహకారాలు, ముఖ్యంగా అర్థం చేసుకొనే భర్త అవసరమన్న విషయాన్ని చాలామంది పురుషులు గుర్తించరు. భార్య కూడా తమలాగానే బయటి పనితో అలసిపోయి వచ్చిన తరువాత యింట్లో కొంత విశ్రాంతిని, సుఖాలను, ఆదరాభిమానాలను కోరుకుంటుందన్న ఆలోచన వాళ్లలో చాలామందికి ఉండదు.

అందరి అనుభవాలనూ చూసిన తరువాత ఒక రకంగా వాళ్లందరికంటే తాను అదృష్టవంతురాలినే ననుకునేది శ్యామల.

రవి వ్యక్తిగా ఎంత గొప్పవాడో, భర్తగా అంత మంచివాడు కూడను.

గాన్ని ...మె స్నేహితురాళ్లు కూడా
కాని ... మంచితనానికి వాళ్లు
గ్యాస ... "ఔను. గుమాస్తా
...గ ... హోదాలో ఉన్న
... చేస్తాడు ?" అన్న
...మ.

మనం చెప్పినట్లు వినాలంటే
చదువులో అంతస్తులో తక్కువై
ఉండాలి అని వ్యంగ్య ...వారుకూడా.

తమ భర్తలు తమ చెప్పుచేతల్లో ఉండటం లేదన్న 'కసి' ఆ మాటల్లో ద్యోతకమయేది శ్యామలకు. అంతేకాదు తమ తోటి స్త్రీ తమందరిలాగా కాక మానసికంగా తృప్తిని, గర్వాన్ని పొందుతున్నందుకు వాళ్లు అసూయ పడుతున్నారనికూడా గ్రహించింది శ్యామల.

మనుష్యుల వింత స్వభావానికి నవ్వుకోవటం తప్ప ఆమె చేయగలిగిందేమీ లేదు.

తమ భర్తలు తమని ఆరాధించటంలేదనీ, తమ వ్యక్తిత్వాలను గౌరవించటంలేదనీ బాధపడే స్త్రీలే కొన్ని క్రూరమైన క్షణాలలో తమ భర్తల హోదాలను అంతస్తులను అడ్డు పెట్టుకుని మరో స్త్రీని కించపరచటం చూస్తుంటే ఆమెకు బాధకన్న ఎక్కువ ఆశ్చర్యమే కలుగుతుండేది. స్త్రీ భౌతికంగా ఎంతగా పురోగమించినా ఆమె మనసులో మాత్రం శతాబ్దాలుగా కరడుగట్టిన బానిస భావం యింకా అలాగే మిగిలిఉంది. మగవాళ్లతోపాటు సమానమైన హక్కులు సంపాదించినా మొగుడి కంటె ఒక మెట్టు క్రింద ఉండటంలోనే ఆమె అహంతృప్తి పడుతుంది. పైకి ఎంతగా సమానత్వంకోసం పోరాడినా సాధారణంగా ప్రతి స్త్రీ భర్తనుండి కోరుకునేది ప్రేమానురాగాలే కాని అతనితో సరిసమానమైన హోదా మాత్రం కాదు. ఆ ప్రేమానురాగాలు లభించని నాడు, తనలోని మానసిక దాహం చల్లారనినాడు తనకు గుర్తింపు లభించలేదన్న ఆవేశంతో, కసితో సమానత్వమనే సాకు పెట్టుకుని పురుష జాతినంతటినీ దుమ్మెత్తిపోస్తుంది.



"ఏమిటోయ్ ? నువ్వుకూడా ఆఫీస్‌లో కథలు రాస్తున్నావా ?"
"లేదు...మా అబ్బాయి హోం వర్క్...వాడికి టైం చాలటంలేదు. నేను చేస్తున్నాను."

శ్యామల ఆ కోవకు చెందిన స్త్రీ కాదు మనిషి వ్యక్తిత్వాని కిచ్చినంత ప్రాధాన్యతను ఆస్తిపాస్తులకు, అంతస్తులకు యివ్వదు. భర్త అనురాగం కోసం పరితపించేంతగా మిథ్యాడంబరాలను గూర్చి ఆలోచించదు. ఇది శ్యామలలోని 'అసలు' వ్యక్తి.

ప్రతి మనిషిలోనూ అతని సహజ స్వభావాన్ని ప్రతిబింబించే ఒక 'అసలు వ్యక్తి', చుట్టూ ఉన్న పరిసరాలవల్ల పెంపొందిన 'సాధారణ వ్యక్తి' ఉంటారు. ఈ సాధారణ వ్యక్తి చాలా చంచలమైన స్వభావాన్ని కలిగియుండి అరిషడ్వర్గాలకు తరచు లొంగిపోతూ ఉంటాడు. కాని 'అసలు వ్యక్తి' ఎంత బలమైనవాడైనా సాధారణ పరిస్థితులలో గుప్తంగా, మందకొడిగా ఉంటాడు. ఏదో ఒక అసాధారణమైన సంఘటన కాని, అపూర్వమైన పరిస్థితి కాని ఏర్పడినప్పుడే ఆ అసలు వ్యక్తి నిజ స్వరూపం బయపడుతుంది.

శ్యామలలోని 'సాధారణ వ్యక్తి' ...
రణ వ్యక్తు' లందరిలాగానే తనలోని 'అ...
యొక్క స్వభావానికి విరుద్ధంగా ప్రవర్తిం...
రవిని పెళ్లాడేటప్పుడు అతని ఆస్తిపాస్తులు, అంతస్తులు ఎంతో ప్రాధాన్యత లేని విషయాలుగా కనపడినా తనచుట్టూ ఉన్న మనుషులను, ప్రపంచాన్ని చూసి జీర్ణించుకున్న అనుభవాన్నిబట్టి అతని 'అంతస్తు' అంతగా వదిలివేయదగ్గ విషయం కాదని గ్రహించింది.

తన స్నేహితురాళ్లు తనని కించపరుస్తున్నారని బాధ పడటమే కాక వాళ్లు అనేదానిలోకూడా కొంత నిజం లేకపోదని ఆమె భావించసాగింది.

అందుకే ఎలాగైనా భర్తను మంచి హోదాలో చూడాలన్న పట్టుదలకూడా ఆమెలో మరింత తీవ్రమయింది. ఆమెలో మొలకెత్తిన ఆ కోరిక రోజు రోజుకీ క్రమంగా పెరిగి పెద్దదై శాఖోపశాఖలై ఆమె జీవితాన్నంతటినీ ఆక్రమించుకునేంత ప్రాముఖ్యతను సంపాదించింది. దానిముందు రవి యొక్క యిష్టాయిష్టాలుగాని సాధ్యాసాధ్యాలుకాని ఏమీ ఆమెకు కనపడలేదు. తన మూర్ఖపు పట్టుదలవల్ల

అతని వ్యక్తిత్వం ఎంతగా దెబ్బతింటుందో ఆమె ఆలోచించలేక పోయింది.

అంతేకాదు. తన కోరికను ఎలాగైనా తీర్చుకోవాలన్న తాపత్రయంలో, తన ఆశయాన్ని నెరవేర్చుకోవాలన్న తపనలో – ఆమె సున్నితమైన వైవాహిక జీవితంతో చెలగాటా లాడటం మొదలెట్టింది. మధురంగా సాగిపోతున్న జీవితంలో విషస్రోతను బోర్లించటానికి కూడా వెనుదీయలేదు.

రవి శ్యామల మూర్ఖత్వం వెనుక ఉన్న అమాయకత్వాన్ని అర్థం చేసుకుని జాలి పడ్డాడు. తీవ్రమైన ఆమె పట్టుదల వెనుక దాగిన మానసిక దౌర్బల్యాన్ని చూసి నిట్టూర్చేడు.

కాని ఆమెను తప్పు పట్టలేకపోయేడు. ఎందుకంటే శ్యామలలోని 'సాధారణ వ్యక్తి' ఎలా పరిసరాలతో ప్రభావిత మవుతోందో అలా ప్రభావితమయ్యే ఒక సాధారణ వ్యక్తి అతనిలోకూడా ఉన్నాడు. అతని చుట్టూకూడా చాలా పెద్ద ప్రపంచమే ఉంది. ఆ ప్రపంచంలో ఎన్నో రకాల వ్యక్తులున్నారు. ఈ ప్రపంచాన్ని ఒక మహారణ్యంతోను, అందులోని మనుష్యులను జంతువులతోను పోలిస్తే జంతువులలో సాధు జంతువులు, క్రూర జంతువులు అని రెండు రకాలున్నట్లే మనుషులను సజ్జనులు, దుర్జనులు అని రెండు తెగలుగా విభజించవచ్చు. గువ్వలు, రామచిలకలు, సీతాకోక చిలుకలు, కుందేళ్లు, నెమళ్లు, పిల్లులు, ఎలుకలు మొదలైన సాధు రకానికి చెందిన మనుష్యు లెంతమంది ఉన్నా వాళ్ల ఉనికి దుర్మా

అహం – అనురాగం

ర్గుల ప్రభావం ముందు తీసికట్టే! ఈ దుర్మార్గుల్లో గండు చీమల్లా చిటుకు చిటుకు మనిపించే వాళ్లు, చలి తేళ్లలా కుట్టే, హింస పెట్టేవాళ్లు, పాముల్లా విషం కక్కేవాళ్లు, పులుల్లా గాండ్రించే వాళ్లు, గుర్రాల్లా సకిలించేవాళ్లు, తోడేళ్లలా పొంచి మీదకు దూకేవాళ్లు, నక్కల్లా జిత్తులు ప్రదర్శించేవాళ్లు... ఎంతోమంది మనుషులున్నారు. వీళ్లందరి ధ్యేయం ఒకటే! ఉడతాభక్తిగా చేతనయినంతవరకు ఎదుటి వ్యక్తిని తమ మాటలతో కాని, ప్రవర్తనతోగాని బాధ పెట్టటం!

సాంసారిక జీవితం ప్రతి మనిషి యొక్క వ్యక్తిత్వం మీద ఎంతో ప్రభావాన్ని కలిగియుంటుంది. ఆ మనిషి ఏ రంగంలో ఉన్నా, ఏ హోదాలో ఉన్నా అతని మనస్తత్వం, యితర వ్యక్తులతో అతను పెంచుకునే సంబంధాలు అన్నీ అతను పుట్టి పెరిగిన పరిస్థితులమీద, తల్లిదండ్రులతో, తోబుట్టువులతో, భార్యా బిడ్డలతో అతనికి గల అనుబంధం మీద ఆధారపడి ఉంటయ్. సమాజంలో ఎంత ఉన్నతమైన స్థానం గల [illegible] కలుగా ఎంత మేధావంతుడికైనా [illegible] పూర్ణమైన గృహ జీ[illegible] కరువైననాడు ఆ [illegible] జీవితం మీద ప్ర[illegible] అసంతృప్తి అస[illegible]


పగగా ఏ రకమైన రూపాన్నయినా ధరించవచ్చు.

జీవితంలో సుఖపడే వాళ్లకన్నా కష్టపడేవాళ్లే ఎక్కువ. అన్ని కోరికలనూ తీర్చుకుని తృప్తిపడేవారికన్నా తీరని కోరికలతో వెతజెందేవారే ఎక్కువమంది ఉన్నారు. అందుకే యీ ప్రపంచంలో అసూయా ద్వేషాలు, క్రోధం పగ అంత ఎక్కువగా కనపడుతున్నాయ్.

రవి కాస్త ఖరీదైన బట్టలు కట్టుకుంటే చాలు, తోటి గుమాస్తా లందరూ కళ్లల్లో నిప్పులు పోసుకునేవారు. అంతటితో ఆగక మాటలలోకూడా నిప్పులు చెరగేవారు. ''అదృష్టవంతుడివోయ్ రవీ! భార్య సంపాదన ద్వారా ఆడంబరాలను పెంచుకోవటం నిజంగా అదృష్టమే! నిన్ను చూసేక మేం కూడా నీలా పెద్ద చదువులు చదువుకుని మంచి ఉద్యోగం చేసే భార్యను చేసుకుంటే ఎంత బాగుండేది అనుకుంటున్నాం. ఖర్మ! ఏం చేస్తాం? దేవికైనా పెట్టిపుట్టాలి!'' అని కొందరంటే యిక బ్రహ్మచారులేమో ''పెళ్లనేది చేసుకుంటే రవిలా వెతికివెతికి ఏరికోరి చేసుకోవాలోయ్. ఏం బుర్రయ్యా రవీ నీది! ఎంత దూరదృష్టితో ఆలోచించి చేసుకున్నావయ్యా పెళ్లి! పెళ్లాం అనేది మగవాడిపాలిట గుదిబండలా కాక, మగవాడిని ఆదుకునే సమర్థురాలైతేనే బాగుంటుందోయ్!'' అనేవారు.

వాళ్ల మాటలకు బాధ, ఆశ్చర్యం రెండూనా అతను బదులు సమాధానం చెప్పలేకపోయే

(ఇంకా వుంది)


అందాలు అనురాగాలు రంగరించి నిర్మించిన
రంగుల స్వప్నం!
కౌముదీ పిక్చర్స్
రామయ్య తండ్రి
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత
యం.యస్.రెడ్డి
దర్శకత్వం
బి.వి.ప్రసాద్

వారఫలం

మహేష్

17–1–1975 శుక్రవారంమొదలు 23–1–1975 గురువారం వరకు

మేషం :— మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

వృషభం :— వృత్తిలో ఆదాయం బాగుంటుంది. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో మీ తాలూకు వస్తువులు పోవచ్చును. కొంత మంది వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నిస్తారు. వ్యాపారంలో [illegible] స్త్రీలకు—ఆరోగ్యం [illegible]దు [illegible] రంగాల్లో మీ కృషి [illegible]ంది.

మిథునం :— [illegible] ప్రయోజనం గ[illegible] వ్యాపారాలు [illegible] వ్యవహారాలు [illegible]గా [illegible] విషయాలను తె[illegible]రు [illegible] కార్యాలు నెరవేరతాయి[illegible] [illegible]నాలోచనలుచేస్తారు.

కర్కాటకం:— మీ కార్యక్రమాలు బాగుంటాయి. అనుకూల వార్తలను వింటారు. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది స్త్రీలకు— బంధువులకు సహాయం చేస్తారు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

సింహం :— లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. వృత్తిలో ప్రయాసకలుగుతుంది. వారంమధ్యలో అన్ని వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. సంతోషకరమైన వార్తలను వింటారు.

కన్య :— ఇతరులతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. కొన్ని వ్యవహారాల్లో మీరు వెనుకకు తగ్గడమే మంచిది కాగలదు. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. బంధుమిత్రులను కలుసుకొంటారు.

తుల :— మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును. సాటివారితో మాట పట్టింపులు తగవు. వారం మధ్యలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.


వృశ్చికం :— వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. వారం [illegible]ధ్యలో ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. [illegible]య వ్యవహారాల్లో చికాకులు ఏర్పడతాయి. [illegible]రమైన సందేహాలు కలుగుతాయి. స్త్రీలకు— [illegible]్యం బాగుంటుంది. ఆడంబరం కోసం వ్యయం [illegible]రు.

[illegible]నస్సు :— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది వారం మధ్యలో నూతనావకాశాలు లభిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. స్త్రీలకు—బంధుమిత్రులను కలుసుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మకరం :— వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. ప్రయాణాలు వాయిదా పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది.

కుంభం :— మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో సాటివారి పోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ కార్యక్రమాలుచురుకుగా సాగుతాయి. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోషకరమైన సమాచారం అందుతుంది.

మీనం :— వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. సాటివారిలో గౌరవం లభిస్తుంది. రావలసిన డబ్బు అందగలదు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ప్రయోజనం గల పరిచయాలు ఏర్పడతాయి. స్త్రీలకు — ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.


SUPHALA
15 15 15
N P K
UREA
46%N
అన్ని రకముల పంటలకు, అధిక దిగుబడి
మరియు సంకరజాతి వంగడములకు
సరియైన సంకీర్ణ రసాయనిక ఎరువు-
సుఫల 15:15:15
సుఫల 15:15:15
యూరియా
ఎఫ్. సి. ఐ. డీలర్లు మరియు కోపరేటివ్ సొసైటీల ద్వారా విక్రయించబడును.
మార్కెటింగ్ విభాగము
ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లి.
(కేంద్రప్రభుత్వ యాజమాన్య సంస్థ)
ఆంధ్రప్రదేశ్ రీజనల్ ఆఫీస్
6-10-173, ఫతేమైదాన్‌రోడ్, హైదరాబాద్-500 004

సంక్రాంతి సరదాలు

మనకు ఎన్నో పండుగలున్నా, పండుగ అంటే పుష్యమాసంలో వచ్చే సంక్రాంతే పండుగ అనే ప్రసిద్ధి వచ్చింది. పితృ దేవతలకు ప్రీతికరమైన ఈ దినంలో మరణించిన పెద్దలను కొలవడం ప్రధాన మయినా, అంతకన్నా వేడుకలకే ప్రాధాన్యం కనబడు తుంది.

ఈ దినమే కాదు. దీనికి ముందు వచ్చే 'భోగి' తర్వాత వచ్చే 'కనుము' కూడా పండుగ రోజులే! అవి వినోదంగా గడిపే రోజులే! ఇలా మూడు రోజులూ వైభవంగా జరుపబడుతున్నవి.

ఈ వినోదాలకి కారణం యేమిటి ?

జనం పాడి, పంటలతో తులతూగి, చీకూ, చింతా లేకుండా, గడిపే సమయంలోనే వినోదించ డానికి వీలుంటుంది. అనాదినుంచీ వ్యవసాయం ప్రధానమైన భారతదేశంలో పంటలు పండి, ఇంటిని చేరగా, సంతోషంతో జనం వేడుకలు చేసుకుం టుంది. ఈ పండుగనాటికి కర్షకుల కష్టాల ఫలితం కళ్లబడుతుంది. సంతోషం హద్దు మీరుతుంది.

ఇళ్లకు అవసరమైన చిన్న చిన్న మరమ్మతులు చేసుకోవడం, సున్నం కొట్టించడం ఇత్యాదులు ఈ పండుగుల మూలానే జరుగుతాయి. ఈ పండుగలకు నెల రోజులు ముందుగానే ఈ పనులు ప్రారంభమై, ఎంత ఆలస్యమయినా, భోగికి ముందుగానే పూర్తి అవుతాయి. ఇళ్లు అందంగా తయారవుతాయి.


పాడిపంటలకు మానవుల ప్రయత్నం ఎంతో అవసరం. దానికి దేవతల అనుగ్రహం కూడా ఉండాలి. పశువులుంటేనేగాని పాడి, పంటలు లభించవు. అందువల్ల ఈ మూడు రోజులూ దేవ మానవ పశు గణాలకు ప్రత్యేకించబడినట్లు తోస్తున్నది.

భోగిపండుగ పాతవాటిని ధ్వంసంచేసి, వాటికి బదులు కొత్తవాటిని ఏర్పాటుచేసుకుని జనం సంతో షించే రోజు. సంక్రాంతి పితృదేవతలను, తృప్తి పరిచే దినం కనుము పశువులను సంతోషపరచే దినం.

భోగిపండుగకు ముందు రోజు రాత్రియందే చెత్తాచెదారాలనూ పనికిరాని పాత వసువులనూ ఇంటిముందు పోకగా పోసి ఉంచుతారు. తెల్లవారు జామున దానికి నిప్పు ముట్టించి, ఆ మంటలతో చలి కాచుకుంటారు. ఈ వినోదం సాకుతో గత రాత్రి దొడ్లలోని తలుపులూ, ద్వారాలూ కూడా పెల్లగించి తెచ్చి నిప్పులో పడవేసే దుర్వృత్తం కాన వస్తుంది. ఇలా మంటవేసి, తర్వాత అభ్యంగస్నానం చేసి, కొత్త బట్టలు కట్టుకుని పిండి వంటలతో భుజించి సంతోషంగా ఉంటారు. తమిళులకు ఈ పండుగుకంటే దీపావళి ముఖ్యమైనట్లు తెలుగు వారికి దీపావళికంటే ఇదే ముఖ్యమైనది. కొత్త అల్లుళ్లను పిలిపించి, కట్నాలు, కానుకలు ఇవ్వడం ఈ పండుగులోనే జరుగుతుంది. ఈనాటి సాయం కాలం పసిబిడ్డలను అలంకరించి, వాళ్లకు రేగు పళ్లతోనూ, చెరుకుముక్కలతోనూ, పైసాల తోనూ, స్నానం చేయించి ముత్తయిదు ...లు పాడించి, ఫల తాంబూ ... గౌర తుంది.

గొబ్బి గౌరీ ... సం ... సాయంకాలంలో బియ్యం పోసి, విగ్రహాన్ని పెట్టి పూజ ... మూడు దినాలు ... ల్లవనా ... ఉద్వాసన చెప్పి, ఆ వి ... రావులోగాని, నదిలో గాని విడిచిపెడతారు. ఆ ...దేవికే గొబ్బి గౌరీదేవి అని పేరు. గొబ్బి అంటే కాయధాన్యం. పంటలు ఇల్లు చేరినందున పంటల దేవత గౌరీదేవిని పూజి స్తారు. ఈ ఆచారం క్రమంగా క్షీణించి ఇప్పుడు కొన్ని ప్రాంతాలలోనే నిలిచి ఉన్నది.

మర్నాడు— మకర సంక్రాంతి. సంవత్సరంలోని రెండు ఆయనాల్లోనూ ఉత్తమమయిన ఉత్తరా యణం ఈనాడే ప్రారంభమవుతుంది. ఇదే సౌర సంవత్సరాదిగా కొన్నాళ్లు ఉండేది. తర్వాత ఆ సంవ త్సరాది మేష సంక్రమణానికి మారిపోయింది. ఈ



జేజేలు

— శనగన నరసింహస్వామి.

బంతి పువ్వుల తోటల బాటల బడి
ధాన్యరాశుల మీదుగా తరలిరమ్మ !
రమ్మ ! సంక్రాంతి ! ముగ్గుల రథమునెక్కి
మించు తెర చించుకొని రమ్మ ! మధుర కీర్తి !

2

చలికోడి బాల భాస్కరమూర్తి ప్రొద్దెక్కి
గుట్టుగా నుదయించు నట్టి వేళ —
క్రొత్త యల్లుండ్రతో కొమరాండ్రతో తెల్లు
నట్టిండ్లు గర్వించు నట్టి వేళ —
సకల యాచకులకు శకుని సంఘములకు
పొట్టలు బరువెక్కు నట్టి వేళ —
క్రొవ్వెక్కి కొక్కొరో కోయని పుంజులు
గట్టిగా గొంతెత్తు నట్టి వేళ —
నిత్య సంసార యాత్రావినిద్ర జీవు
లైన సంసారులకు తీరికైన వేళ —
ఏటి కొకసారి తీవియై ఏగుదెంచు
వేళ! సంక్రాంతి వేళ! జేజేలునీకు !


క్రమణంనాడు శిష్టులు పితృదేవతలకు తర్పణా లిస్తారు. తదితరులు పెద్దల పేరు చెప్పుకుని పురోహితులకు స్వయంపాకాలిస్తారు. ఉప్పు, తీపి పొంగళ్లు వండి నివేదించటం ముఖ్యం. ఇది పంట లను పండించినందుకు దేవతలయెడ కృతజ్ఞతను సూచిస్తుంది. దీనిని అనుసరించే ఇది పొంగలి పండుగ అయింది.

పాడిపంటలకు ప్రధానంగా ఉన్న పశువులకు తృప్తిని కలిగించే కనుము మూడవ రోజు పండుగ. సాధారణంగా పశువులకీ ప్రతిదినం కడుపు నిండే ఆహారం, స్వేచ్ఛ లభించవు కొన్నిటికి మాత్రమే అవి లభ్యమవుతాయి. కాని ఈ రోజు మాత్రం అన్నిటికీ పూర్తి ఆహారం దొరుకుతుంది. స్వేచ్ఛగా తిరగడానికి అవకాశం దొరుకుతుంది. ఈ రోజు పశువులు చక్కగా అలంకరింపబడతాయి కూడా.

ఈ పండుగ రోజుల్లో దేశం తృణ కాష్ఠ జల సమృద్ధి గలిగి ఉంటుంది. అడిగే యాచకులకు అసంతృప్తిగాని, ఇచ్చే దాతలకు విసుగుగాని ఉండదు. కాలమాన పరిస్థితులు తదనుగుణంగా ఉంటాయి.

కాని— ప్రస్తుత కాలంలో వ్యక్తి జీవనమే ఒక సమస్యగా కూర్చుంది. ప్రణాళికలు అధికమయినా పంటలు తగ్గిపోయాయి. పండిన పంటలు తలుపులు వేసుకుని చీకటి గదుల్లో కూర్చుని సామాన్యుడికి అందకుండా ఉన్నవి. ఒక్క పంటలేమిటి? అన్నిటి పరిస్థితీ ఆలాగుననే ఉన్నది. దాతలే దైన్య జీవనం సాగిస్తూ ఉంటే యాచకులను గురించి వేరే చెప్ప నక్కర్లేదుగదా! అంచేత ఒకరన్నారు 'ఇవి ఎండు గలు కాని, పండుగలు కావని.

—"ఆంగీరస"


HONEY BEE
మీరు చవిచూసే ప్రతి హనీ బీ బ్రాంది
గుటకలోనూ ఫ్రాన్సు యొక్క చిన్న భాగం ఉంది
ఏరికోరిన ఫ్రెంచి, భారతదేశపు ద్రాక్షపళ్ళ బ్రాందీలలోంచి ఉత్కృష్టంగా బ్లెండు చేయబడినది.
హనీ బీ బ్రాందీ చవిచూడండి
ఒక్క సారి ఫ్రాన్సుకి వెళ్ళిన అనుభవాన్ని పొందండి
హనీ బీ
బ్రాంది
ఆ ఫ్రెంచి అనుభూతి కోసం!
"మార్కెట్ చేయువారు హెర్బర్ట్ సన్స్ లిమిటెడ్"
"బాటిల్ చేయువారు మెక్‌డొవెల్ డిస్టిలరీస్"



భవబంధాలు

చెళ్లూరి సీతారామేశ్వరరావు

నిద్రకూడా రాలేదు ఆమెకి. ఎంత ప్రయత్నించినా రెప్పలు వాలలేదు. నిశ్శబ్దంగావున్న ప్రకృతిని చూస్తూ కిటికీ దగ్గర నిలబడింది.

చెట్లు భారంగా నిలబడి వున్నాయి. రోడ్లు నిర్మానుష్యంగా వున్నాయి. రాత్రి యొక్క మత్తులో జనం పడి పోయారు.

దెబ్బతిన్న వ్యక్తి చాల ప్రమాదమైనవాడు. మనసులో ఆ గాయం నిత్యం పెరుగుతూ వుంటుంది. అది దాని యొక్క తీవ్రతని బట్టి పెరిగి పెద్దదవుతూ, పగగా మారుతుంది. ఏదో విధంగా పగ తీర్చుకోవాలన్న పట్టుదల కల్గుతుంది. తను చక్రవర్తిని సాను భూతిగా ఆలోచిస్తున్నది. మరి అతడు?

కోపంతో బుసలు కొడుతూ వుంటాడు. ఇన్నాళ్లనుంచి తన మీద కసి తీర్చుకోవడానికి

(గత సంచిక తరువాయి)

ప్రయత్నిస్తూ వుండి ఉండవచ్చు.

మరి రైలులో అతడెందుకు ప్రయత్నించ లేదు.?

ఈ ప్రశ్నతో ఆమె ఆలోచనలన్నీ తెగిపోయాయి. ఆ వేళ తను వంటరిగా వుంది. మంచి అవకాశం కాని చక్రవర్తి ఉపయోగించుకోలేదు. తను డబ్బి స్తున్నా తిరస్కరించాడు. అతడికా ఉద్దేశ్యంలేదేమో తను నెర్వస్‌గా ఆలోచిస్తున్నది. వృధాగా భయ పడుతున్నది. అసలే తనకి ఆలోచనలు ఎక్కువ. ప్రతీదాన్ని శల్య పరీక్ష చేస్తుంది. నీచమైన జీవితం గడుపుతున్న చక్రవర్తి కూడ తనకంటే ప్రశాంతంగా వుండగలడు.

అయినా చక్రవర్తిని గురించి తను ఎందుకు ఆలోచిస్తున్నది?

జవాబు లేదు రాలేదు.

నిద్ర వచ్చేసింది.

మర్నాడు మనోరమ లేచేసరికి ఎనిమిది గంటలు పొద్దు ఎక్కింది. అప్పటికే యింట్లో వాళ్లందరూ కనీసం డజనుసార్లు మేడ ఎక్కారు.

మనోరమ హాస్పిటల్‌కి తయారయ్యేటప్పటికి తొమ్మిదయింది.

పూజ పూర్తయి కేశవయ్య హాల్లోకి వచ్చాడు. మనోరమ కూడ అక్కడే వుంది. ఇద్దరికీ కనకమ్మ టిఫిన్ పట్టుకు వచ్చింది.

"నీకోసం నర్సు ఫోన్ చేసింది." కేశవయ్యచెప్పాడు.

"ఎమర్జెన్సీ ఏమైన వుందా?"

"ఏం లేదమ్మా!"

"లేటయి పోయింది."

ఇంతలో కనకమ్మ కాఫీలు తీసుకు వచ్చింది.

"నీ గురించి నాకూ లేటయింది."

ప్రతీ రోజ యిద్దరూ కల్సి టిఫిన్‌చేస్తేనేకాని వారికి తిన్నట్లు వుండదు. మనోరమ రాకుండా కేశవయ్య టిఫిన్ చెయ్యడు.

"నా కోసం నువ్వు మానెయ్యడం ఎందుకు తాతయ్యా?"

"నాకు లేటయినా ఫర్వాలేదమ్మా. బట్టల ...ట్టే కదా... అంత ప్రొద్దుటే రష్ వుండదు ...నా గుమస్తాలు వున్నారు కదా!"

కేశవయ్య ఏదో మాట్లాడాలని ఏదో మాట్లాడు ...న్నాడు. ఆయన మాట్లాడాలనుకున్నది లోపలే ...ండి పోయింది.

ఈత రానివాడికి నీళ్లంటే భయం వేస్తుంది. కేశవయ్యకి చాలా కాలం నుంచి మనవరాలి పెళ్లి చెయాలని వుంది. ఆమెను యింటి దాన్ని చేసి తన బాధ్యత పూర్తిగా వదిలించుకోవాలని ఆయన తాపత్రయం. కాని మనోరమ మీద ప్రేమ, అభి మానం హెచ్చు. దాని ద్వారా కఠినత్వాన్ని ఆయన తెచ్చుకోలేక పోతున్నాడు. అందుచేతనే మనోరమ ముందు ఆయన ప్రతిసారీ వోడి పోతూనే వున్నాడు. తనకయిష్టమైనా మనోరమ మెడిసిన్ చదవడానికి ప్రాక్టీసు చెయ్యడానికి ఒప్పుకున్నాడు.

కుటుంబ పెద్దగా కేశవయ్య రాణించాడనే చెప్పాలి. అటు కృష్ణమూర్తి, మాధవి కాని, యిటు మనోరమ కాని ఆయన్ని ఎంతగానో అభిమానిస్తారు. పెద్దరికం వహించే వ్యక్తి శాసించే ధోరణి వల్ల ఆ కుటుంబానికి అయిష్టుడయి పోతాడు. లేదా ద్వేషింపబడతాడు. తరాల అంతరాలు సంసారంలో తప్పకుండా కలతలు రేపుతాయి. వాటి నుంచి తప్పుకోడానికి ప్రాతినిధ్యం వహిస్తున్న వ్యక్తి తెలివి తేటలు చూపించవలసి వస్తుంది. తన జీవితం, అది నేర్చుకున్న పాఠాలు, ఆ కాలం వేరు. తను గైడ్‌గా నిలబడిన పరిస్థితి వేరు. రెంటికీ పోలికలున్నా వ్యత్యాసాలు కూడా చాల వుంటాయి.

కేశవయ్య రాజీపడి పోయాడున్నది యదార్థం అందుకు ఆయనేం బాధ పడడు. కుటుంబంలో శాంతి, , సామరస్యం కనిపించాయి. ఆరు పదులు నిండిన కేశవయ్య తన కోటమికి ఏమీ చింతించడు. చెళ్లూరి పోయిన పాలు తనవి. ఎలాగయినా సరిపెట్టు

జరిగినకథ 2: మంగళ పెళ్లికి హైదరాబాద్ వెళ్లి తిరిగి వస్తున్న డాక్టర్ మనోరమను రైల్లో కలిసిన చక్రవర్తి తాను దొంగగా మారడానికి ఆమెయే కారణమని నిందిస్తాడు. అదియదార్ధమేనేమోనని బాధపడుతుంది మనోరమ.

కుంటాడు. వాళ్ళు యింకా చిన్న పిల్లలు. వూహాల్లో వుంటారు. ఆ వయస్సు యొక్క ఉద్విగ్నత వల్ల పౌరుషాలు పట్టుదలలు వుంటాయి. రెండుచేతులు కలిపితే చప్పట్లు. కుటుంబం రణరంగమవుతుంది. ఆ వైపు పయనించకుండా కేశవయ్య జాగ్రత్త పడ్డాడు. తన సిద్ధాంతాలు, నమ్మకాలు, కోరికలు తనలోనే పెంచుకున్నాడు.

"రాజమండ్రి సంబంధం అన్ని విధాలా బాగుందమ్మా" కేశవయ్య చిట్ట చివరికి తన భావాన్ని బయట పెట్టాడు.

ఇన్ని రోజులు కేశవయ్య ఆమె పెళ్లి కోసం ఆగడానికి మరో కారణముంది. మనోరమకి అదృష్టవశాత్తు డబ్బు, అందం, చదువు అంతస్తు అన్నీ వున్నాయి. ఆమెకి చేసే సంబంధంలో కూ... యివన్నీ వుండాలి. లేకపోతే మనోరమ సంసా... జీవితం గాలివానలోని పడవలా వుంటుంది. ఇన్నేళ్ళ నుంచి కేశవయ్య ఆదే ప్రయత్నంలో వున్నాడు. ఆ నిరీక్షణ కార్యరూపంలోకి వచ్చింది.

"అలాగే తాతయ్యా" అంది మనోరమ లేస్తూ. దానర్థం ఏమిటో తెలియలేదు.

"నీ పెళ్ళికి, నా తీర్థ యాత్రలకి సంబంధం వుందమ్మా."

"భలే. . .అయితే పొడిగించేస్తాను"

"అంత పని చెయ్యకమ్మడూ."

మనోరమ పోయి కారులో కూర్చుంది. కేశవయ్య వరండా చివరిదాకా వెళ్ళి "ఏం రాయనవమ్మా" అనడిగాడు.

"ఏం వద్దు తాతయ్యా!"

* * *

ఆ రోజు మనోరమ కేసులు లేకపోడం వల్ల ఆరున్నరకే యింటికి వచ్చేసింది. ఆమె వచ్చినప్పట్నుంచి కుండపోత వాన. ఆకాశం గర్జిస్తూ కన్నీరు కారుస్తోంది.

బట్టలు మార్చుకుని వేడి వేడి టీ త్రాగుతూ హాల్లో కూర్చుని వీక్లీ తిరగవేస్తోంది. కేశవయ్య జ్వరపడి ఆ రోజు పత్యం తిన్నాడు. రామయ్య,సోము గుమ్మంలో కూర్చుని పులి—మేక ఆడుతున్నారు కనకమ్మ వంటింటిలో వుంది

ఫోన్ మ్రోగింది యింతలో. . .

"ఎవరో చూడ్రా" సోముని కేకేసింది.

"పెద్దాసుపత్రి అమ్మగారూ"..

మనోరమ ఆశ్చర్యంగా అందుకున్నది. 'యాక్సిడెంటా"

"అవునమ్మా. డైరీలో చక్రవర్తి అని వుంది. జేబ్ కాలంలో మిమ్మల్ని మీట్ అవ్వాలని రాసి వుంది. మీ పరిచయస్థులని తెలియపరిచాం."

"థాంక్స్. ఎలా వుంది."

"సీరియస్సే. థియేటర్‌లోకి వెళ్ళింది. చీఫ్ స్వయంగా టేక్ చేశారు."

"అలాగా. మెనీ మెనీ థాంక్స్. నేను బయలుదేరి వస్తున్నాను."

మనోరమ ఫోన్ క్రెడిల్ మీదవుంచి గుమ్మం దాకా వెళ్లింది. వాన జోరుగానే కురుస్తోంది. తగ్గే వాతావరణం ఏమీ లేదు. ఇటువంటి సందర్భంలో బయటికి వెళ్ళాలంటే కష్టమే. మనోరమ తటపటాయించింది.

"వెళ్ళాలా అమ్మా" కేశవయ్య అడిగాడు.ఆయన కంఠంలో అయిష్టత తొంగి చూస్తోంది. వాతావరణం పాడుగా వుంది. ఈ పరిస్థితిలో గుమ్మం కదలటం సాహసమే మరి. పైగా ఆడ పిల్ల ఈ పరిస్థితిలో అవస్థపడుతుందని కేశవయ్య ఉద్దేశ్యం. మనోరమ తలూపి పైకి వెళ్లిపోయింది.

డాక్టరు వృత్తి గడియారం వంటిది. విశ్రాంతి ఆశించకుండా తిరిగే లో... తం. బద్ధకించడం వృత్తికే అవమానం.మనోరమ ... నుంచి కూడా వృత్తి ఎడ విపరీతమైన ...రుస్తూనే వుంది. స్వసుఖాలని ...ం ... తను చేపట్టిన వృత్తి ...) ఆమె భావించి ... మంచి పేరు ... ఏర్పరను ... ప్రతిఫలం యిచ్చింది.

మనోరమ రైన్ ... ుని క్రిందకి వచ్చింది. కేశవయ్య వీధి వరండాలో వున్నాడు.

"అమ్మడూ. రిక్షా వచ్చింది"

"కారు వున్నది కదా!"

కేశవయ్య ఒప్పుకోలేదు. "డ్రయివర్ లేడు. ఈ వానలో నువ్వు డ్రయివ్ చెయ్యడం నాకిష్టం లేదమ్మాయ్."

రిక్షా వానలో బరువుగా నడిచింది వాన ఉధృతంగా వురుములతో కురుస్తోంది. చెట్లు భయంకరంగా వూగుతున్నాయి. రోడ్లు నదుల్లా వున్నాయి. ప్రకృతి చేస్తున్న భీభత్సం వల్ల రోడ్లు సందడి కోల్పోయాయి. వీధి దీపాలు నామమాత్రముగా వెల్గుతున్నాయి.

రిక్షా హాస్పిటల్ చేరుకుంది.

దీపాలు అక్కడక్కడ వెల్గుతున్నాయి. హాస్పిటల్ ఆవరణలో లైట్లు లేవు. వానకి మర్రిచెట్ల మీద ఏవో పక్షులు కిచకిచమంటున్నాయి. డెత్ చాంబర్ దగ్గర ఏడుపులు వినిపిస్తున్నాయి. ఏదో కేసు ఫెయిల్ అయినట్లుంది. తోటీలు శవాన్ని లాక్కుపోతున్నారు. మనోరమ ఎంక్వయిరీస్‌లోకి వెళ్ళింది.

గుమస్తా కునికిపాట్లు పడుతున్నాడు. మనోరమని చూచి బద్ధకంగా లేచాడు. "రండి. . మేడమ్. ." నిద్ర మత్తు అతడి కళ్లలో కనిపిస్తోంది.

మనోరమకి వివరాలు చెబుతూ "థర్డ్ స్టెయిర్, రూం నెంబర్ ట్వంటీ సెవన్. ఇప్పుడే సర్జరీ అయింది. క్వయిట్ ఓ. కె." అన్నాడు.

నర్సు అప్పుడే యింజక్షను చేసి బయటికి వస్తోంది. మనోరమని చూసి చిరునవ్వునవ్వింది "కమాన్ డాక్టర్."

"హవ్ యీస్ హి" లోపలికి తొంగి చూసింది.

"మైనర్"

చక్రవర్తి ప్రశాంతిగా నిద్రపోతున్నాడు.

* * *

"ఎలావుంది ?"

"ఫరవా లేదు ?"

"కదలక"

మనోరమ తాను తెచ్చిన పళ్ళు, బిస్కట్లు స్టూలుమీద పెట్టింది. చక్రవర్తికి దాదాపు నయమయింది. మనిషిచాల ఈజీగా కనిపిస్తున్నాడు. మనోరమ చూడడానికి రావడం అతడికి చాల సంతోషంగా వుంది. ఈ వారంరోజులుగా ఆమె రోజూ వస్తోంది. ఇది చక్రవర్తికి చాల బాగుంది.

"కూర్చో"

మనోరమ కుర్చీలాగుకుని కూర్చుంది. లోషన్‌తో గది కడగటంవల్ల శుభ్రంగా ఘాటుగావుంది. మనోరమ రాకపూర్వం అతడు ఏదో మాగజైను చూస్తున్నాడు. దాన్ని మడచి మనోరమ వైపు తిరిగాడు. ఎడంకాలుకి మాత్రం బాండేజీవుంది.



భవబంధాలు

"ఇంకా ఎన్నాళ్ళుండాలి ?"

చక్రవర్తి నవ్వాడు "అది మీ డాక్టర్ల యిష్టం."

అందులో కృతజ్ఞత తొంగిచూసింది. మనోరమ స్వయంగా చూడటానికి రావడం, స్పెషల్‌గా ట్రీట్‌మెంటు కలుగజేయడం, స్నేహంగా మాట్లాడటం చక్రవర్తికి ఆశ్చర్యం కలుగజేస్తున్నాయి. ఈమాత్రంలో తను బాగుపడటానికి మనోరమే కారణం

"నీకు థాంక్సు చెప్పుకోవడం నా కనీస ధర్మం మనోరమా... నువు స్వయంగా కలుగ జేసుకుని నాకు పునర్జన్మ ప్రసాదించావు. నా విషయం నీకెలా తెల్సింది ?"

"నీకేం తెలియదా ?"

చక్రవర్తి తలూపాడు.

"మరి నీ డైరీలో ఎవరు రాశారు ?" ఎదురు ప్రశ్నించింది.

చక్రవర్తి మూగవోయాడు. అన్ని గుర్తువస్తున్నాయి. మనోరమని కలుసుకుందామని ప్రయత్నం. అంతా వేరుగా జరిగి ... ి.

"ఒకటి అడుగుతా ... జం చెబుతావా ?" మనోరమ అడిగి

"అబద్ధం

"నీకు జరిగి ... గా ?"

"గమ

"ఏం ఒ

చక్రవర్తి ... ంగతనం చేస్తున్నాడు. ఇంటి ... చూశారు. పట్టుబడకుండా క్రిందకి ... . ఎవరో తెచ్చి హాస్పిటల్లో వడేశారు.

"మనోరమ సానుభూతిగా అర్థం చేసుకున్నది. ఎంతప్రమాదంగా జీవిస్తున్నాడు. చక్రవర్తి ? అడుగుకో ఆపద. క్షణక్షణగండం. ఈ రద్దీలో జీవితంలో ఏం సాధిస్తాడు శాంతిహీనంగా ఎలా బతుకుతున్నాడు ? ఏమిటిందులోని తృప్తి ?

"నువ్వు ఎన్నుకున్న జీవితం నీకిచ్చిన బహుమానం చూశావా ?'

చక్రవర్తి నెమ్మదిగా లేచికూర్చున్నాడు. అతడి ముఖం సీరియస్‌గా వుంది "నా కిందులో విచిత్రం ఏమీ కనిపించలేదు మనోరమా. మీ తాతయ్య బట్టల వర్తకంచేస్తున్నాడు. నువ్వు వైద్యం చేస్తున్నావు. నేను దొంగతనం చేస్తున్నాను. మనం అందరి లక్ష్యాలు ఒక్కటే. డబ్బు సంపాదించడం. ప్రమాదాలు జరిగితేనే జీవితంలో ఆనందం. లేకపోతే థ్రిల్ ఏముంది చెప్పు ?"

"లక్ష్యం ఒకటే అయినా, లక్షణం మాత్రం లేదు. సమాజానికి వ్యతిరేకంగా నిలబడటం మంచిది కాదు చక్రవర్తీ..."

ఈ విధంగా ఇరువురి మధ్య వాదోపవాదాలు నిత్యం జరుగుతూనే వున్నాయి. ఇంతలో డిశ్చార్జి చేసేరోజు వచ్చింది.

"నీకింకా కొన్నాళ్ళ విశ్రాంతి అవసరం"అన్నది మనోరమ.

"మీ డాక్టర్ల మాటే యింత."

"అర్థం చేసుకోమరి. కొన్నాళ్ళ నా నర్సింగ్ హోంలో వుండు."

"ఇంక నీ వైద్యమా ?"

"వైద్యం ఏమీలేదు. విశ్రాంతి."

"ఆల్‌రైట్"

చక్రవర్తి నర్సింగ్‌హోంకి వచ్చినట్టు తెల్సింది లతకి. ఆ సాయంత్రం ఆమె హాస్పిటల్‌కి వచ్చింది.

మనోరమ డెలివరీ కేసుకి అటండ్ అయ్యి, అప్పుడే వచ్చిచేతులు కడుగుతోంది. లతనిచూసి "రావే... హఠాత్తు దర్శనం." ఆహ్వానించింది.

"దొంగగారు ఇక్కడే వున్నారుట." వ్యగ్యంగా అడిగింది.

మనోరమకి అర్థం అయింది. కాని లత సంభాషణతీరు రుచించలేదు. కాని ఆభావాన్ని బయట పెట్టకుండా,"దొంగయినా, దొరయినా మనకి అనవసరం. అతడురోగి. నేను డాక్టర్. కేవలం మానవత్వం విలువలతో నేనీ పనిచేశాను." అంటూ వచ్చి కూర్చుంది.

"అంతేనంటావా ? " లత సాగదీసింది.

"ఏమిటే నీ తల తిరుగుడు ? వంట్లో బాగా లేదా?" నవ్వుతో కోప్పడింది.

లత లేచి నిలబడింది. "ఆల్‌రైట్. నేను నీతో పోట్లాడడానికి రాలేదు. రేపుబాబు పుట్టినరోజు పార్టీకిరా"

"తప్పకుండా. మరి అసలు విషయం చెప్పవేం?"

"దానికంటే హాటు వార్త వుంది కదా ?"

లత వెళ్ళే ముందు చక్రవర్తి గదికి దారి తీసింది. వెంట మనోరమ కూడవుంది. "బాగ్దాద్ కుశలమా ?" లత సెటైరికల్‌గా నవ్వింది.

చక్రవర్తి డైరీ తిరగెయ్యటం ఆపి, ఇద్దర్నీ చూశాడు.

"లత" పరిచయం చేసింది.

ఏదో జ్ఞాపకం వచ్చినట్టు తల ఆడించాడు చక్రవర్తి.

"ఎడ్వెంచర్ ఎలావుంది?" మరల ప్రశ్నించింది.

"హాస్పిటల్ చూశానంటోంది."

"ఇంకా ఏం చూడాలంటోంది ? జైలా"

"అది ఇంతకుముందే అయింది."

చక్రవర్తి అంటే లతకున్న అసహ్యం బహిర్గతమయింది. కాలేజీలో చదువుతున్నప్పుడు చక్రవర్తి చెయ్యబోయే అత్యాచారం గుర్తుకువచ్చి ఆమె కోపం ద్విగిణీకృతమైంది. సహజంగా చక్రవర్తి ఏమాత్రం లతకి చెరుపుచెయ్యలేదు. తను మనోరమకి స్నేహితురాలు. అంతే. కాని చిల్లరగా బతికే వాళ్ళని చూస్తే లోకువ కల్గుతుంది. చక్రవర్తి అతినీచంగా బతుకుతున్నాడు. అటువంటి వ్యక్తిని, గతాన్ని మరచి పోయి మనోరమ సానుభూతి చూపడం ఆమెకిష్టంలేదు. అందుకే చక్రవర్తిని హేళనగా ప్రశ్నించింది.

లత వెళ్ళి పోగానే అడిగాడు. "ఆమె మారలేదు."

"కొంతమందిలోని మార్పు సులభంగా కనిపించదు. ఏదో సరదాగా మాట్లాడి వుంటుంది.

ఏం వ్రేళ్ళ కాక" మనోరమ బయటికి వచ్చేసింది.

లత ప్రశ్నలు ఆంతరంగంలో మెదులుతున్నాయి. సమాధానాలు కనిపించడంలేదు. ఈ సంచలనంవల్ల భారం ఎక్కువయింది.

కాఫీ తెప్పించుకుని త్రాగింది ?

చక్రవర్తి మీద తానింత సానుభూతి ఎలా వ్యక్తం చేయగల్గుతోంది? అతడు తనకి అపకారం చేశాడు. తను ఉపకారం చేసింది. ఇది సంభవమా? మానవ బలహీనతలపరంగా ఇది గొప్పదే! తను ఇంత పైకి ఎలా ఎదగగలిగింది? ఎటువంటి సంపర్కము లేని లత మండిపడింది. తద్విరుద్ధంగా పూర్తిగా బాధ్యతకల తాను అతడ్ని చేరదీసింది. ఆపదలో సాయం చేసింది.

మనోరమ చాల సేపు ఆలోచించింది.

అతడు పతనమయ్యాడు. అన్నివిధాలా చితికి పోయాడు. ఇందుకు తాను పరోక్షంగా కారణం కావచ్చు. దాని పరిహారంగా ఈనాడు సేవలు చేసింది. మనోరమకీ వూహే బలం యిచ్చింది.

అదే తన ప్రశ్నలకు సమాధానంగా ఇచ్చుకుంది.

రోజులు గడిచిపోతున్నాయి. చక్రవర్తి పరిపూర్ణ ఆరోగ్యవంతుడయ్యాడు. బలం కోసం ఆమె చాల ఖరీదైన మందులు వాడింది. పాలు, వెన్న, క్రీం బిస్కట్లు, ఆపిల్స్ . . . ఒకటేమిటీ, అతడు త్వరితగతిని కోలుకోడానికి వీలైనన్ని సదుపాయాలు చేసింది.

చక్రవర్తి వీటితో పూర్తి మనిషయిపోయాడు. పూర్వం కంటే బలంగా తయారయ్యాడు.

"నన్ను పూర్తిగా మార్చేశావ్" వో రోజు మధ్యాహ్నం చక్రవర్తి భోజనం చేస్తూ అన్నాడు. మనోరమ రవుండ్సు పూర్తి చేసుకుని అప్పుడే వచ్చింది.

అతడికి భోజనం రోజూ ఇంటి దగ్గరనుంచే వస్తోంది. మనోరమ ఏర్పాటు స్వయంగా చేసింది. కనకమ్మకిది అలవాటే. పేషెంట్సుకి రామయ్య ద్వారా అప్పుడప్పుడు పంపడం వుండటం వల్ల ఆమెకేం అనుమానం రాలేదు. చక్రవర్తి విషయం ఆమెకి చెబుదామని ఉన్నా మనోరమ చెప్పలేకపోయింది.

"ఫిజికల్ ఆర్ మెంటల్?" మనోరమ కుర్చీలో కూర్చుంది.

ఎదురుగా చక్రవర్తి భోజనం చేస్తున్నాడు. "హోప్లీ ఫిజికల్!"

మనోరమ వాచీ చూసుకుంది. పన్నెండున్నర. భోజనం వేళయింది. ఆకలి కూడ బాగా వేస్తోంది. ఇంటికి వెళ్ళే ముందు ఒకసారి చూడడానికి వచ్చింది అలవాటుగా.

చక్రవర్తి భోజనం ముగించాడు. టవల్‌తో తుడుచుకుంటూ బయటికి వచ్చాడు.

"నేను రేపు బయలుదేరుతున్నాను."

ఉలిక్కిపడింది ఆమె. "ఎక్కడికి"?

"రోలింగ్ స్టోన్ హాజ్ నో మాస్. జనం ఎక్కడ కచ్చగా, అజాగ్రత్తగా వుంటారో అదే నా వూరు. ఇంతకంటే స్పష్టంగా నేను చెప్పలేను".

"అంటే పాత దారేనన్నమాట".

"అలవాటు మానెయ్యడం కష్టం"

మనోరమ కోపంగా "నీకు సిగ్గులేదా? పైగా దొంగతనాలు చెయ్యడం ఏమంత ఘనకార్యం. నలుగురు 'ఛీ' అంటారు. సంఘంలో చివాట్లు తింటూ బ్రతకటం ఏం బాగు. బాగా ఆలోచించుకో. చక్రవర్తీ ! ప్రశాంతంగా ఆలోచిస్తే నీకే తెలుస్తుంది" అంది.

చక్రవర్తి సిగరెట్టు వెలిగించాడు. "ఉపన్యాసాలు చెప్పడం చాల సులభం మనోరమా! సగటు మనిషి దగ్గర్నుంచి న్యాయస్థానం దాకా దొంగతనం తప్పంటారు. నీతులు చెబుతారు. పట్టుబడితే జైలు. అయిదారు నెలలు ఆ గోడల మధ్య వుంచి వదిలేస్తారు. కాని నేరానికిది శిక్షా. ఈ పడిన శిక్ష సరయిన దారి చూపించలేదు. మళ్ళీ దొంగతనం చెయ్యడం తప్పనిసరి. ఇదే ఒక విషవలయం. ఒకసారి అడుగు వేస్తే తప్పించుకుని రావడం అసంభవం".

"ఉద్దేశ్యముంటే ఉపాయముంటుంది".

"నీ జీవితం వడ్డించిన విస్తరి మనోరమా. నీకు సంఘం యొక్క క్రూరత్వం తెలియదు. సంఘం యొక్క ఇనుప సంకెళ్ల రాపిడి నీ కర్థంకాదు దొంగ ముద్రపడిన దాన్ని చెరుపుకోవడం అసంభవమే. ఎంత మంచిగా [illegible] దొంగ దొంగే. మార [illegible] డానికి అవకాశంలేదు. [illegible]మంది పది రాళ్లు విసురుతారు. అన్నివిధ[illegible]డాలి. ఎందుకు ఇదంతా? హాయిగా [illegible] డిపోతే మంచిది. పట్టుబడితే [illegible]

[illegible]త జీవి[illegible] తాన్ని [illegible] విని మనోరమ చ[illegible]

"అలా వీల్లేదు

"ఏం?"

"నువ్వు దొంగలా వుండిపోవటం నా కిష్టం లేదు. నీ ఆరోగ్యం బాగు చెయ్యడానికి నేనెంత బాధ్యత వహించానో తెల్సు. అలాగే ఇందులో కూడా నేను సాధిస్తాను. గాడి తప్పిన నిన్ను దారిలో పెట్టడం నా ముఖ్యమైన కర్తవ్యం".

చక్రవర్తి చప్పట్లు కొట్టాడు. "నీ ఉత్సాహాన్ని అభినందిస్తున్నాను".

"నీ కోపరేషన్ వుండాలికదా!"

"నిజమే".


చక్రవర్తి కాస్సేపు మాట్లాడలేదు. మనోరమ ధోరణి అతడ్ని ఆశ్చర్యపరుస్తోంది. ఇన్నాళ్లు చాల నిర్లక్ష్యంగా బ్రతికాడు. ఏకాకిగా జీవించాడు. మమతలు పంచుకునే మనుష్యులు లేక ఇష్టం వచ్చినట్లు నడిచాడు. ప్రతి చిన్న విషయానికి, పెద్ద విషయానికి స్వయం నిర్ణయమే. ఇది మంచి చెడ్డా వివరించేవాళ్లు లేరు. స్నేహితులు ఉన్నా వాళ్లు అవకాశవాదులు. ఈ ఏకాంతం చక్రవర్తి మీద చాల దెబ్బతీసింది. తను ఒంటరిగాడు. ఎవరూ లేరు. ఏమయిపోయినా ఎవరికీ అక్కరలేదు. దొంగయితే నేం? హంతకుడయితేనేం? బ్రతికినన్నాళ్లు సుఖంగ బ్రతకడం కావల్సింది. అందుకే చక్రవర్తి దొంగగా మిగిలిపోయాడు. గతాన్ని ఎన్నడూ అతడు పరిశోధించి చూసుకోలేదు.

"వద్దు మనోరమా. నీ స్నేహానికి నా అభినందనలు. నా బ్రతుకు ఎలా ఖరాబయినా ఫర్వాలేదు. ఎలాంటి విషాదం ఒలికినా 'అయ్యో' అనడానికి ఎవరూ లేరు. నా బాగు ఎవరికి కావాలి. నేను మంచిగా వుంటే సంతోషించేవారెవరు? నాలోని సంస్కరణకి ఆనందించేవాళ్లెవరు?" దుఃఖంతో గొంతు గాద్గదికమైనది.

మనోరమ ఓదార్చింది. "ఫర్ గెట్ ది పాస్ట్. జరిగిపోయినది రాదు. ఎంత విచారించినా ఏం ఫలితంలేదు. జరిగే దానికే మనం జాగ్రత్తపడాలి. ఎవరూ లేరన్న ధోరణిలో నిన్ను నీవు కాల్చుకున్నావు. ఎవరయినా వుంటే . . ."

చక్రవర్తి సూటిగా చూశాడు. మనోరమ ధోరణి ఏం తెలియలేదు. ఆమె ముఖం నిశ్చలంగా వుంది. ఏ భావమూ గోచరించలేదు.

(44 వ పేజీ చూడండి)



విప్లవం వర్థిల్లాలి

చక్రవర్తుల వెంకటేశ్వరరావు

అది ఒక ప్రభుత్వ ఆసుపత్రి ...

ప్రతీవార్డు దగ్గర జనం క్యూలో వున్నారు...

ప్రతీవార్డుకి ఒక డాక్టరు వున్నాడు ...

ప్రతీ డాక్టరుకి ఒక నర్సు వుంది ...

ప్రతీ డాక్టరు చూపులు ఆ నర్సులమీదే...

బయట పేషెంట్సు బాధలతో మూలుగుతున్నారు ...

లోపల డాక్టర్లు నర్సులతో సరసాలాడుతున్నారు ...

"సార్"

"ఎవరు ?"

"నేనండి"

"నేనంటే..."

"ప్రసాదరావునండి"

"ఏ ప్రసాదరావు..."

"డి. ప్రసాదరావండి"

"ఏం చేస్తుంటావు...?"

"ఉద్యోగం..."

"ఏం ఉద్యోగం...?"

"గుమస్తా..."

"ఎక్కడ...?"

"ఆఫీసులో..."

"ఏ ఆఫీసులో...?"

"జిల్లా పరిషత్‌లో..."

"అయితే యిప్పుడు నన్నేం చేయమంటావ్...?"

"మా ఆవిడకు..."

"హు...మీ ఆవిడకు..."

"చాల సీరియస్‌గా వుందండి ..."



"అలాగా..."

"అవునుసార్..."

"యిప్పుడు మీ ఆవిడ ఎక్కడుంది...?"

"బయట బల్లమీద స్పృహ లేకుండ పడివుంది సార్..."

"ఏవయ్యా..."

"సార్..."

"యిటువంటి సీరియస్ కేసులు చూడాలంటే నీకు చాలా అ[illegible]ంది..."

"ఏమిటిసార్...'

"డబ్బు..."

"సార్...'

"ఏవయ్యా[illegible]

"యి[illegible] కదా సార్..."

"కాదని [illegible]

"ఎంత అవుతు[illegible]

"వెయ్యిరూపా[illegible]

"వెయ్యిరూపా[illegible]సార్..."

"అవును..."

"నే నంత యిచ్చుకోలేను సార్..."

"యూ గెటువుట్..."

"సార్..."

"ఐ. సే. ఫస్ట్ యూ గెటువుట్..."

* * *

అది ఒక ప్రభుత్వ ఆఫీసు...

ఆ రోజు అక్కడ యింటర్‌వ్యూ జరుగుతుంది...

బయట క్యూలో యింటర్‌వ్యూకి వచ్చిన వారు నిలబడి వున్నారు...

లోపల గదిలో ఆఫీసరుగారు ఒకొక్కరితో యింటర్‌వ్యూ జరుపుతున్నారు...

"నీ పేరేమిటి...?"

"నారాయణరావండి..."

"ఏం చదువుకున్నావు...?"

"అప్లికేషన్‌లో వ్రాశాను కదాసార్..."

"షటప్ ... నేనడిగినదానికి జ వాబు చెప్పు..."

"బి. ఏ. ప్యాసయ్యానండి..."

"మీ దేవూరు...?"

"నిడదవోలండి..."

"నీ వయస్సెంత...?"

"యిరవై ఒకటిసార్..."

"పెళ్ళయిందా...?"

"లేదుసార్..."

"యింతకు ముందు ఏ యింటర్‌వ్యూకి అయినా వెళ్ళావా...?"

"లేదుసార్..."

"ఎక్కడయినా ప్రయివేటు కంపెనీలో టెంపరవరీగా పని చేశావా...?"

"లేదుసార్..."

"అయితే యిప్పటివరకు ఎక్కడా పని చేయలేదన్నమాట..."

"అవునుసార్..."

"టైపు ప్యాసయ్యావా...?"

"అయ్యానుసార్..."

"ఏం ప్యాసయ్యావు...?"

"లోయర్, హయ్యర్, మెకానిజం, షార్ట్ హేండు..."

"అయితే నీకుఉద్యోగంకావాలంటావు..."

"తమరి దయండి..."

"నీకుచూస్తే ఏ అనుభవమూ లేదూ..."


"ఏ అనుభవం సార్..."

"ఉద్యోగ అనుభవం..."

"అనుభవం లేకపోయినా నాకు తెలుసు సార్..."

"ఏమిటి తెలుసు పప్పులుసు..."


"క్షమించండి సార్..."



"నీ పేరేమిటన్నావ్.."
"నారాయణండి..."
"చూడు నారాయణా..."
"సార్..."
"నీకు తప్పక ఉద్యోగం కావాలంటావ్..."
"అవునుసార్..."
"ఒక పోష్టుకోసం బయట ఎంతమంది యింటర్వ్యూకి వచ్చారో చూశావుకదూ ?"
"అవునుసార్..."
"అర్థమయిందా...?"
"ఏమిటిసార్..."
"నీకీ ఉద్యోగం కావాలంటే అయిదు వేలవుతుంది..."
"సార్..."
"యిచ్చుకోగలవా లేదా ఒకటే మాట..."
"సార్... ఆ అయిదువేలూ వుంటే నేను ఏదో వ్యాపారం పెట్టుకునేవాడిని..."
"గెటవుట్..."
"సార్... నా బి.ఏ. డిగ్రీ యిక ఎందుకూ పనికిరాదా..."
"గెటవుట్..."
"సార్... నేను చాలా బీదవాడిని. నాకీ పోష్టు యిప్పించండి సార్..."
"ఐ. సే. ఫస్టు యూ గెటవుట్..."

*　　*　　*

అది ఒక ప్రభుత్వ కళాశాల...
కొత్తగా డిగ్రీ తరగతులలో చేరేవారికి యింటర్వ్యూ జరుగుతుంది...
— టు స్టూడెంట్స్ క్యూలో నిలబడి వున్నారు...
లోపల ప్రిన్సిపాల్‌గారు ఫేన్ క్రింద కుర్చీలో కూర్చున్నారు...
బయట స్టూడెంట్స్‌కి గాలి తగలక చస్తున్నారు...
లోపల ప్రిన్సిపాల్‌గారికి గాలి ఎక్కువై చలేస్తుంది...
"నీ పేరేమిటి..."
"అప్పారావండి..."
"వయస్సు..."
"పంతొమ్మిదండి..."
"ఏ ఊరు..."
"రాజమండ్రి అండి..."
"యిక్కడి కెందుకొచ్చావ్..."
"యీ ఊరు మా నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయిందండి..."
"మీ ఫాదర్ ఏం చేస్తుంటారు...?"
"ఆర్. అండ్. బి. డిపార్టుమెంటులో యల్. డి. సిగా పనిచేస్తున్నారండి..."
"యింటర్‌మీడియట్‌లో నీదేం గ్రూప్?"
"సి.యి.సి. య్యండి..."
"క్లాసు వచ్చిందా...?"
"ఫస్టుక్లాసులో ప్యాసయ్యానండి..."
"యిప్పుడు దేనిలో చేరుతానంటావ్...?"
"బి. ఏ. లోనండి..."
"ంగా సంవత్సరం బి. ఏ. తరగతికి సీట్లు తగ్గించామే..."
"ప్లీజ్ సార్... నా కెలాగైనా సీటు యిప్పించండి..."
"సీటులేనిది ఎలా యివ్వమంటావు...?"
"నా చదువుమీదే మా కుటుంబం ఆధారపడివుంది సార్..."
"అయితే ఏం చేయమంటావు...?"
"సీటు సార్..."
"నో సీటు"
"సార్... మీ కా　పట్టుకుంటాను... నాకు సీటు యిప్పిం　ర్..."
"నో సీట్...నో　సీట్..."
"సార్. ..క　మార్కులు చూడం
"　.."
"నేను　డా ఫస్ట్ క్లాసులో ప్యాస　.."
"ఆ సోదం　వెవడడిగాడు ... నో సీట్..."
"సార్...మీకు పుణ్యం వుంటుంది నాకు సీటు యిప్పించండి సార్..."



"నీక్కాదు చెబుతుంట...నో సీటు"
"సార్...నా పైనే యింటిలోని వారంతా ఆశ పెట్టుకున్నారు సార్..."
"అయితే నీకు సీటు కావాలంటావ్..."
"అవునుసార్..."
"తప్పకుండ కావాలంటావ్..."
"అవును సార్..."
"నీ పేరేమిటన్నావ్... ?"
"అప్పారావండి..."
"చూడు అప్పారావు. నువ్వు బి.ఏ. లో చేరాలంటే అయిదు వందలు అవుతుంది. యిచ్చుకోగలవా...?"
"సార్...మేము చాల బీదవారమండి... మేము డబ్బు యిచ్చుకోలేమండి."
"గెటవుట్..."
"సార్... మీ కాళ్ళు పట్టుకుంటాను నాకు సీటు యిప్పించండి సార్..."
"నో సీటు... నో సీటు... నో సీటు... ఐ సే ఫస్టు యూ గెటవుట్..."

*　　*　　*

అది ఒక ప్రభుత్వ చౌకడిపో...
ఫర్లాంగు దూరంవరకు జనం క్యూలో నిలబడ్డారు...
అయ్యా, సరుకులు ఎవరికీ అమ్మటం లేదు...
కాళ్ళల్లో సత్తువ లేకపోయినా కూడ జనం అలా నిలబడే వున్నారు...
"సార్..."
"ఎందుకు...?"
"జనమంతా పొద్దుట నుండి యిక్కడ నిలబడ్డారు..."
"ఆ సంగతి నాకూ తెలుసు..."
"వారికి కావలసిన సరుకులు యివ్వ కూడదూ...?"
"వారికి యివ్వవలసిన సరుకులు ఏమీ యిక్కడ లేవు..."
"సార్... ఒక్కసారి బయటకువచ్చి ఆ జనాన్ని చూడండి..."
"చూసానయ్యా చూసాను... వారిని వెళ్ళి పొమ్మని నేనెప్పుడో చెప్పాను..."
"సార్..."
"ఏవయ్యా..."
"మీ చౌకడిపోలో బియ్యం లేవా...?"
"లేవు..."
"పప్పులు...?"
"లేవు..."

విప్లవం వర్ధిల్లాలి

"గోధుమలు...?"
"లేవు..."
"మైదా...?"
"లేదు..."
"రవ్వ...?"
"లేదు..."
"కిరసనాయిలు...?"
"లేదు..."
"సబ్బులు...?"
"లేవు..."
"అయితే మీ డిపోలో ఏమీ లేవన్న మాట..."
"ఏమీ లేవు... లేవు... లేవు..."
"యీ జనమంతా త్రాగి చావటానికి కాస్త ఎండ్రిన్ చుక్కకూడ లేదా...?"
"... ... ..."
"ఏమిటిసార్ ~గా~ల్లాడరే... వీరంతా పస్తులతో చావవ~ ~గా..."
"నేనెవడి ~వమంటానికి..."
"అయితే ~న్య ప్రజలు ఎలా బ్రతకాలం~"
"బ ~ అమ్మ తున్నారు ."
"యీ డిపి ~వారు...?"
"ప్రభుత్వం.
"ఎందుకు..
"ప్రజలకు అమ్మమని..."
"కాని యీ డిపో తెరిచాక మీరెప్పుడైనా సరుకులు అమ్మారా...?"
"అది మీ కనవసరం..."
"చూడండి... ఆ లోపల గదిలో చా బస్తాలు కనబడుతున్నాయి..."
"అవి మీకు అమ్మవలసినవి కావు..."
"యింకెవరికి అమ్మవలసినవి...?"
"అది మీ కనవసరం..."
"అవి బ్లాక్‌లో అమ్మేవారికి అమ్మవలసినవి అవునా...?"
"గెటవుట్..."
"యిది మీకు న్యాయమేనా...?"
"ఐ. సే. ఫస్ట్ యూ గెటవుట్..."

* * *

ఉద్యోగుల అలజడి ...
"మాకు కరువుభత్యం ..."
"పెంచాలి..."
"మాకు కరువుభత్యం..."
"పెంచాలి..."
"రిట్రెంచిమెంటు చేసిన ఉద్యోగులను వెంటనే పనిలో..."
"చేర్చుకోవాలి..."
"ది స్టేట్ ఎంప్లాయీస్ యూనియన్.."
"జిందాబాద్..."
"ది స్టేట్ ఎంప్లాయీస్ యూనియన్.."
"జిందాబాద్..."
"యస్. జి. ఓస్..."
"వర్ధిల్లాలి..."
"యస్. జి. ఓస్ ..."
"వర్ధిల్లాలి..."
"కరువుభత్యం..."
"పెంచాలి..."
"కరువుభత్యం..."
"పెంచాలి..."
విద్యార్థుల అలజడి ...
"స్టూడెంట్స్ యూనియన్..."
"జిందాబాద్..."
"స్టూడెంట్స్ యూనియన్..."
"జిందాబాద్..."
"విద్యార్థుల కోర్కెలు..."
"నెరవేరాలి..."
"విద్యార్థుల కోర్కెలు..."
"నెరవేరాలి..."
"డొనేషన్లు తీసుకునేవారిని..."
"శిక్షించాలి..."
"డొనేషన్లు తీసుకునేవారిని..."
"శిక్షించాలి..."
రైతుల అలజడి ...
"మన దేశానికి వెన్నెముక ఎవరు ...?"
"కిసాన్"
"మన దేశానికి వెన్నెముక ఎవరు ...?"
"కిసాన్..."
"ప్రతి రైతుకు ప్రభుత్వం ఋణ సహాయం..."
"చేయాలి..."
"ప్రతి రైతుకు ప్రభుత్వం ఋణ సహాయం..."
"చేయాలి..."
"పన్నులు..."
"తగ్గించాలి..."
"పన్నులు..."
"తగ్గించాలి..."

రైతులకు ఎరువులను తక్కువ రేట్లతో...''

''అమ్మాలి...''

''రైతులకు ఎరువులను తక్కువ రేట్లతో...''

''అమ్మాలి...''

''రైతుల కోర్కెలను వెంటనే...''

''నెరవేర్చాలి...''

''రైతుల కోర్కెలను వెంటనే ...''

''నెరవేర్చాలి...''

కూలివారి అలజడి ...

''లేబర్ యూనియన్ ...''

''జిందాబాద్ ...''

''కూలిరేట్లు ...''

''పెంచాలి...''

''కూలిరేట్లు...''

''పెంచాలి...''

''యాజమానుల అమానుష చర్యలు...''

''నశించాలి...''

''యజమానుల అమానుష చర్యలు ...''

''నశించాలి...''

''ఏడాదికి రెండుసార్లు బోనస్‌లు ...''

''యివ్వాలి...''

''ఏడాదికి రెండుసార్లు బోనస్‌లు... ''

''యివ్వాలి...''

''లేబర్ యూనియన్...''

''జిందాబాద్...''

''లేబర్ యూనియన్...''

''జిందాబాద్...''

ముష్టివారి అలజడి ...

''ది బెగ్గర్స్ యూనియన్ ...''

''జిందాబాద్ ...''

''ది బెగ్గర్స్ యూనియన్ ...

''జిందాబాద్ ...''

''ప్రతి యింటిదగ్గర మాకు ధర్మం...''

''చేయాలి ...''

''ప్రతి యింటిదగ్గర మాకు ధర్మం...''

''చేయాలి ...''

''అయిదు పైసలలోపు నాణాలను ప్రభుత్వం ...''

''ముద్రించకూడదు ...''

''అయిదు పైసలలోపు నాణాలను ప్రభుత్వం ...''

''ముద్రించకూడదు ...''

''ది బెగ్గర్స్ యూనియన్ ...''

''జిందాబాద్ ...''

''ది బెగ్గర్స్ యూనియన్ ...''

''జిందాబాద్ ...''

* * *

''ఆకలి... ఆకలి... ఆకలి...''

''అయ్యా, ఆకలి గుప్పెడు మెతుకులు పెట్టించండయ్యా ...''

''లేదు... లేదు... లేదు...''

''అయ్యా కడుపు మాడిపోతుంది... గెంజినీళ్లంటే పోయయ్యా...''

''లేదు... లేదు... లేదు...''

''ఆకలి... ఆకలి... ఆకలి...''

* * *

''సార్, నేను ఎమ్. ఏ. చదివాను. నాకేదైనా ఉద్యోగం యిప్పించండి. మీ ఋణం జన్మ జన్మలకు తీర్చుకోలేను ...''

''నో వేకెన్సీ... నో వేకెన్సీ... నో వేకెన్సీ...''

''నాయందు దయవుంచి ఏదో చిన్న పోష్టయినా యిప్పించండి సార్...''

''నో వేకెన్సీ... నో వే [illegible]... నో వేకెన్సీ!''

* *

మన దేశానికి [illegible]ర్యం వచ్చి సుమారు యిగనయ[illegible]గాలయినా కూడ, [illegible] యిప్ప[illegible] మానవుడి జీ[illegible] లేదు. యీ నాడు [illegible]తి సామాన్య మానవుడికి బ్రత[illegible] కలుగుతుంది. కారకు లెవరు ... . మనమంతా ఒక్కసారి ప్రశ్నించు[illegible]ంటే, స్వార్థపరులైన మన నాయకులే ... అన్న ఒక్క సమాధానమే మనకు మిగులుతుంది. యిటువంటి స్వార్థపరులు మనకు నాయకులు కావటం బహుశా అది మన దురదృష్టమేమో!... నేడు ప్రభుత్వ రంగంలో, ఉద్యోగ రంగంలో, విద్యారంగంలో యింకా అనేక రంగాలలో ఎన్నో అన్యాయాలు జరుగుతున్నాయి. అటువంటి అన్యాయాలకు ఎందరో అమాయకులు బలయి పోతున్నారు. యిటువంటి స్వార్థపరుల పరిపాలనలో సామాన్య మానవుడు మనిషిగా ఎలా బ్రతకగలడు...? అన్నపూర్ణగా ఘనతికెక్కినమనదేశం యీనాడు అన్యదేశాలను దేహీఅని అడుగుతున్నదే...? ఏమిటి ఘోరం... యిది ఎవరుపెట్టినశాపం యీ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి కడుపు నిండా తిండితినే అదృష్టం లేదా...? వీరంతా ఆకలి మంటతో కడుపు మాడి చావవలసినదేనా ..? సామాన్య మానవుడుకూడా మనిషిగా బ్రతకటానికి అతనిచుట్టూ గల భయంకర సమస్యలకు నిష్కృతి లేదా . . . ? యీ సమస్యలకిక పరిష్కారం లేదా...? లేదా...? లేదా...?

''వుంది. . .''

'యీ మన సమస్య లన్నింటికి ఒకటే పరిష్కారం...'

''అదే విప్లవం...''

''సామాన్యుడు కూడ మనిషిగా బ్రతకాలంటే ...''

'విప్లవం రావాలి ...''

''అందరికీ కూడు గుడ్డ దొరకాలంటే ...''

''విప్లవం రావాలి ...''

''అధిక ధరలు తగ్గాలంటే...''

''విప్లవం రావాలి ...''

''నిజమైన సోషలిజం రావాలంటే ...''

''విప్లవం రావాలి ...''

''బ్లాక్‌మార్కెటు దారుల ఆటలు అరికట్టాలంటే ...''

''విప్లవం రావాలి...

''స్వార్థపరులలో చైతన్యం రావాలంటే ...''

''విప్లవం రావాలి ...''

''సమ సమాజ స్థాపనకై పునాదులు వేయాలంటే ...''

''విప్లవం రావాలి ...''

''పేదవాడి కష్టాలు తీరాలంటే ...''

''విప్లవం రావాలి ...''

''విప్లవం రావాలి ... విప్లవం రావాలి... విప్లవం రావాలి ...''

''విప్లవం వర్ధిల్లాలి...విప్లవంవర్ధిల్లాలి... విప్లవం వర్ధిల్లాలి ...''



"లేనిది ఎక్కడ్నుంచి వస్తుంది మనోరమా?" నాకెవరూ లేరు. లేరు. లేరు. స్నేహ ధర్మంగా నువ్వు ఆకాంక్షించినా అది తాత్కాలికం. నీ జీవితం వేరు. నాది వేరు.',

"రెండూ ఒకటయితే . . ."

"అంటే."

"నీతో జీవితాన్ని పంచుకుంటాను. నీలోని మార్పుకి సంతోషిస్తాను. ఎవరూ లేరన్న భావం నీలో తుడిచివేస్తాను" ఆవేశంతో వణికింది.

"మనో . . .నో . . .ర • . . మా' ఆశ్చర్యం, ఆనందం, ఆవేశం, ఆలోచనా అన్నీ చక్రవర్తి గద్దింపులో స్పష్టమయ్యాయి.

"ఎందుకరుస్తావ్?"

చక్రవర్తి సిగరెట్ పడేసి ఆమె దగ్గరికి వచ్చాడు. "నీ గొప్ప జీవితాన్ని నాతో ముడిపెట్టుకుని పాడుజేసుకోకు మనోరమా. ఆవేశంలో జీవిత నిర్ణయాలు తీసుకోకు. నేను దొంగని. సమాజంలో హీన స్థానంలో ఉన్నాను. అన్ని విధాల అర్హమైన జీవితం నీది. ఆ వెలుగుని ఈ చీకటితో పాడుచెయ్యకు నాలో అంత స్వార్థంలేదు"

ఉద్వేగం వల్ల మనిషి ఎరుపు ఎక్కాడు. డ్రాయర్ మీద కూజాలోని మంచినీళ్ళు త్రాగాడు. అప్పటికి కాస్త ప్రశాంతత కల్గింది.

"నేనో నిశ్చయానికి వచ్చాను. ఇది నాకు నేనుగా వచ్చిన నిర్ణయం. ఇందులో ఎవరి బలవంతంలేదు. ఇది నీమీద జాలితోగాని, సంస్కారిగా పేరు తెచ్చుకుందామని దురాశతోకాని చెయ్యడంలేదు. ఆవేళ రైలులో ఏమన్నావో తెలుసా . . . నావల్ల చెడిపోయానన్నావ్. అందుకు నావల్లే తిరిగి బాగుపడు నువ్వు".

"వద్దు మనోరమా! నాకిష్టం లేదు."

"మరి ప్రేమ లేఖ రాశావ్!" నవ్వుతూ అడిగింది.

"ఆ ఉద్వేగం, ఆ పరిస్థితి వేరు. నేను మనిషిగా ఉన్నప్పుడు నిన్ను కోరుకున్నాను. పొందలేకపోయాను. వదిలెయ్. ఆ గొడవ ఇప్పుడు వద్దు. నీ ఉన్నత జీవితానికి తగిన వారసుడ్ని నేను కాదు. నాపై ఉన్న సానుభూతికి చాల ఆనందిస్తున్నాను. ఇంతటి గౌరవాన్నిచ్చి నన్ను సిగ్గుపర్చకు. పైగా నువ్వు దానివల్ల ఎన్నో ఛాలెంజీలు ఎదుర్కోవాలి".

భవబంధాలు

(39వ పేజీ తరువాయి)

"నేను సిద్ధమే!"

చక్రవర్తి వితాకుపడి పోయాడు. ఈవాతావరణం రేపే సంఘర్షణకి అతడు తట్టుకోలేకపోయాడు. మనోరమ ధోరణి అతడ్ని వివశుడ్ని చేస్తున్నాయి.

గడియారం ఒంటి గంట చూపుతోంది.

మనోరమ లేచింది. చక్రవర్తిని తన ఎడం చేత్తో స్పృశిస్తూ: "డోంట్ వర్రీ. నేను బాగా ఆలోచించుకొనే చెబుతున్నాను. మన చుట్టూరా చీకటి వుంది. నిజమే. దాన్ని తిట్టుకుంటూ కూర్చోవటంలో అర్థంలేదు. ఏదో దీపం వెలిగించగలగాలి. అదే మనకి ఉపయోగం. నిన్ను మనస్ఫూర్తిగా ఇష్టపడి నా జీవితంలోకి చోటిస్తున్నాను. అది నాకు పూర్తిగా సమ్మతమయినది. దీనివల్ల నీకుపయోగమే కల్గుతుందని నా నమ్మకం" మృదువుగా చెప్పింది.

"మరోసారి ఎ [illegible]ంచుకో" బేలగా చూశాడు.

"నువ్వేదో [illegible]వసుకున్నాను" నవ్వింది.

చక్రవర్తి [illegible]కి పరవశించిపోయాడు దగ్గరగా వచ్చి [illegible]దృష్టానికి పొంగిపోతు న్నాను [illegible]చానవని భావిస్తున్నాను. ఇంటిః [illegible]లోచిం[illegible]కూ సమం జసమో [illegible]

"నాకు ర[illegible]తో వేళాకోళం ఆడడానికి నాకు [illegible]ంటూ వరండాలోకి వచ్చింది. వ[illegible]ంగా వుంది.

దూరంగా [illegible]వర్ కారు హారన్ మోగిస్తున్నాడు.

"మరి వెళ్ళిరానా?" అతడికేసి చూసింది. తలూపాడు. "నీ నిర్ణయాన్ని మరోసారి సమీక్షించుకోవడం ఎంతయినా అవసరం మనోరమా? ఇంతకంటె నేనేం చెప్పలేను".

"నేను కూడా ఏం వినలేను. సాయంత్రం సిద్ధంగా వుండు. ఇద్దరం కలిసి ఇంటికి వెళదాం."

చక్రవర్తి ఆమె చెయ్యిని నొక్కి వదిలేశాడు. "వో. కె."

మనోరమ కారెక్కింది.

3

కేశవయ్య నిర్ఘాంతపోయాడు. మనోరమ నోటి నుంచి ఈ రకం సంభాషణ వినడానికి ఆయన సిద్ధంగా లేడు. విన్నప్పట్నుంచి ఎంతో ఆశ్చర్యం వేస్తోంది. మనవరాల్ని కృద్ధంగా చూస్తూ.

"నీకుగాని పిచ్చి ఎక్కలేదు కదా !"

"నేను చెప్పినది నిజం తాతయ్యా."

మనోరమ నిశ్చలంగా సమాధానమిచ్చింది కేశవయ్య ఉదయం బట్టలకొట్టుకు పోవడాని సిద్ధంగా వున్నాడు. కాఫీత్రాగి వక్కపొడి నములుతున్నాడు. రాత్రినుంచి ఆలోచించి మనోరమ అప్పుడు చెప్పింది. అదే సరయిన అవకాశంగాతోచింది.

కనకమ్మ కాఫీ పట్టుకు వచ్చింది మనోరమకి. ఇద్దరూ ఏదో లోకంలో వుండటం చూసి ఆమె లోపలికి వెళ్ళిపోయింది.


నడిరాత్రి సూర్యుడ్నిచూసినట్లు కలవరపడిపోయాడు కేశవయ్య. ఆలోచనలు అలలుగా లేచి పడుతున్నాయి. మనోరమ మీదకోపం వరద గోదారిలా పడుతోంది. ప్రజలచేత, ప్రభుత్వంచేత, 'కేటు' ముద్ర వేయించుకున్న ఒక వెధవ మనోరమ మొగుడు. ఆపైన మరి ఆలోచించలేకపోయాడు.

"ఇన్నాళ్ళు నువ్వుచెప్పినట్లు వినడంవల్ల, ఇప్పుడు నువ్వుచెప్పింది వినవస్తోంది. నువ్వుపడిన పొరపాటుని మేం కూడ సమర్థిస్తే లోకం నవ్వుతుంది. మా పెద్దరికాన్ని తూర్పార పెడుతుంది. నీ పెళ్ళి కోసం మేమంతా ఎంతో ఆరాటపడుతున్నాం. ఎంతమంచి సంబంధమయినా నీకు సమర్థించడానికి తక్కువగానే తోస్తోంది. కాని నువ్వింత తెలివితక్కువగా ఆలోచిస్తావని మేం వూహించలేకపోయాం." కేశవయ్య కంఠం రుద్ధమయింది. అంతరాంతరాల్లో పొంగిపొరలుతున్న బాధ వ్యక్తమయింది.

మనోరమ మాట్లాడలేకపోయింది. తాతయ్య కోపం ఎలా వుంటుందో యిన్నేళ్ల జీవితంలో మొదటిసారిగా చూసి భయపడిపోయింది. సిరికితన్న ఆవరించింది.

కాని తనకుతానే ధైర్యం చెప్పుకుంది. లోటిలో తలదూర్చింది. ఇప్పుడు భయపడితే లాభంలేదు. తను సాహసంతో ఒక నిర్ణయానికి వచ్చింది. అన్ని వైపుల ప్రతిఘటన వుంటుంది. అందర్నీ ఒప్పించి తనదారికి తెచ్చుకోవడమే సాధించవల్సిన కార్యం. ఈ సమయంలో తను కూడ ఆవేశపడితే ఎలా ?

(ఇంకా వుంది)



హైదరాబాద్ నోట్ బుక్ — తిరుమల రామచంద్ర

శ్రీ నరసింహరావుకు ఘనస్వాగతం

అఖిలభారత కాంగ్రెస్ సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వి నరసింహారావుకు డిసెంబర్ 21న ఘన స్వాగతమివ్వబడింది. విమానాశ్రయంలో జనం, దండలు పట్టుకున్న చేతులు మాత్రమే కనిపించాయి. ఆయనను పుష్పమాలలతో ముంచెత్తడానికి జనం ఉరకలు వేసుకొంటూ ముందుకు తోసుకొని రావడం, కొంత గోలకు అవకాశమిచ్చినా వారి వుత్సాహాతిశయానికి దృష్టాంతమయింది. ఆయనను వూరేగింపుగా తెచ్చిన వీథులలో తోరణాలు కట్టారు. గాంధీభవన్ వరకు తెలంగాణా అభివృద్ధి సంఘాధ్యక్షుడు శ్రీ జగన్నాథ రావు అధ్యక్షులుగా ఏర్పడిన స్వాగత సంఘం స్వాగత సన్నాహాలు చేసింది. గాంధీభవన్ సమావేశంలోను యువజన కాంగ్రెస్ వారికి, ప్రదేశ్ కాంగ్రెస్ వారికి ఘర్షణ జరుగడంవల్ల కొంత గందరగోళం అయినా, శ్రీ నరసింహారావు ప్రసంగిస్తూ, తనపై ప్రజలు మహోత్సాహంతో ప్రేమ విశ్వాసాలు కురిపించినందుకు ధన్యవాదాలు సమర్పించారు. సాయంకాలం శ్రీ దిగంబరరావు బిందూ అధ్యక్షతన వివేకవర్ధని ఆవరణలో జరిగిన బ్రహ్మాండమైన సన్మాన సభలో శ్రీ నరసింహారావు ప్రసంగిస్తూ, ప్రజాస్వామ్యాన్ని దేశప్రజలు పరిరక్షించాలని, అదే స్థిరమైన ఆర్థిక విధానానికి, జాతీయాభివృద్ధికి ఏకైక మార్గమని ఉద్బోధించారు. పలువురు మంత్రులు, ప్రముఖులు, శ్రీ నరసింహారావును ప్రశంసించారు.

'చీకటి బలాలు'

కేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డి డిసెంబర్ 22న సరోజినీదేవి హాలులో ఒక కార్మిక సమాఖ్యల సమావేశంలో ప్రసంగిస్తూ, కార్మికులు, భారత దేశంలోని ప్రజాస్వామ్య పద్ధతిని ధ్వంసం చేయడానికి కంకణం కట్టిన "చీకటి బలాలకు" ఎరకారాదని హితవు చెప్పారు. ఈ "చీకటిబలాలు" ప్రజాస్వామ్యాన్ని తొలగించి ఫాసిస్టు పరిపాలనను నెలకొల్పడానికి యత్నిస్తున్నాయని, ఆయన అన్నారు. ఈ చీకటి బలాలు ఏవో ఆయన స్పష్టపరచలేదు.

విదేశాలకు, విదేశాలనుంచి :—

ఇటీవల పలువురు విదేశాలకు వెళ్ళారు. శిక్షణతో, విజ్ఞానానుభావంతో కొందరు తిరిగి వచ్చారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం సంస్కృత శాఖాధ్యక్షులు డాక్టర్ బి. ఆర్. శాస్త్రి అమెరికాలోని విశ్వవిద్యాలయాలలో సంస్కృత భాషా సాహిత్యాలపై ప్రసంగించడానికి, ప్రపంచ తెలుగు మహాసభ కార్యక్రమాన్ని అమెరికాలో వ్యాప్తి చేయడానికి డిసెంబరు 21 న వెళ్ళారు. డాక్టర్ కె. ప్రభాకర శాస్త్రి లిబియాలోని షెబాలో వున్న ఆస్పత్రిలో శరీరశాస్త్రాచార్యుడు గాను, సర్జన్ గాను పని చేయడానికి వెళ్ళారు. ప్రముఖ నాట్యాచార్యులు శ్రీ నటరాజ రామకృష్ణ ఫ్రాన్సు, తదితర దేశాలలో భారతీయ, ముఖ్యంగా ఆంధ్ర నృత్య ప్రదర్శన, శిక్షణ నిమిత్తం బయలుదేరారు. ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు కీర్తిశేషుడు సర్దార్ జమలాపురం కేశవరావు కుమారుడు డాక్టరు హరగోపాల్ వైద్య శాస్త్రంలో ప్రత్యేక శిక్షణ నిమిత్తం లండన్‌కు వెళ్ళారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆంగ్ల శాఖలో లెక్చరర్ శ్రీ మొదలి నాగభూషణశర్మ దాదాపు సంవత్సరం అమెరికాలో వుండి థియేటర్ ఆర్ట్స్ (రంగస్థలశాస్త్రం)లో ఎం. ఎ. పట్టా పుచ్చుకొని వచ్చారు. అక్కడవున్నప్పుడే భారతీయ నాటకాలను గురించి ఇల్లినాయ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. మిడ్‌వెస్ట్ జోన్ పక్షాన పెక్కుచోట్ల చెకోవ్ నాటకాలకు, ఇతర నాటకాలకు దర్శకత్వం వహించి అక్కడివారితో ప్రదర్శింపజేశారు. ఈయన ఇదివరకే తెలుగు నవలావికాసం, తెలుగుసాహిత్యం, గాంధీజీ ప్రభావం, చలో ... త్రి నరసింహం, రంగస్థలశాస్త్రం మొద ... లు రచించారు. విదేశ రంగస్థల ... తో పెక్కు గ్రంథాలు రచిస్తారని ...

ఉపశ్న

"పిల్లలు ... కాంగ్రెస్ నాయకులు అంటూ ... సభలో ముష్టియుద్ధాలు చేశారెం ... అడిగాడు నూన్ క శ్రోత. నేను తలగోక్కుంటుండగా, పక్కతను "పురాణం చెప్పడానికి వచ్చుల్లిపాయ తినడానికి ఆనే సామెత ఎరగవటయ్యా?" అని ఎదురు ప్రశ్న వేశా ●

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. ఎన్. ఆర్. కాంటాబంజి

అక్కా మన ముందు మంచిగా మాట్లాడుతూ, వెనుక గోతులు తీసే మనుష్యుల నేమనాలి ?

వాళ్ళనెందుకు తమ్ముడూ, ఆడిపోసుకోవడం— ఆ ద్వంద్వ వ్యక్తిత్వం గ్రహించలేని మన చేతకానితనానికి సిగ్గుపడాలి గాని !

ఎ. పి. ఆర్. జనగాము

గొప్పవారింట శుభకార్యాలలో ఎంతో డబ్బుతో గాన కచేరీ వినిపిస్తారు. దానివలన ఎవరికి లాభం ?

గానకచేరీ చేసిన వారికి !

సి. హెచ్. జి. కె. వేలివెన్ను


అక్కయ్యా, స్త్రీ వాంఛ ఏమిటి ?

చెల్లెలా! నేనే రాణినైతే... ఏలనె యీ ధర ఏకధాటిగా ? ఇంతకు మించిన వాంఛేముంటుంది చెప్పు ?!

కె. ఎస్. బి. బెంగుళూరు

తెలుగు భాష యీ దేశంలో రెండో స్థానంలో వుండి కూడా పైకి రాక పోవుటకు వీరాలాంటి మాతృ భాషా ద్రోహులు కారణం అని మరి వురి రాయనవసరం లేదు. వీరు తెలుగు పత్రికనుండి తొలగి అందరు అమ్మలక్కల వలె ఇంటి పనులు చూచుకొనండి . . .

తెన్న బల్కితివి బసప్పా!! ఇంతకీ— అమ్మలక్కల గప్ప నీ తెలుగు దేశంలో ఉండక పోయినా వారికి తీసిపోనులే— నని పాటలలో!! ఎటొచ్చి వ్యక్తిత్వం



ప్రశ్నావళి

కలం నా మాటలకీ, చేతలకీ, కత్తిలాంటి పదును మెరపులాంటి వేగం వుంది. అది తమ బోటి భాషాభిమానులకి కంటక ప్రాయంగావుంది. అవునా? నిజమాడితే నిష్ఠూరమే కదా!!

బి. ఆర్. ఆర్. విశాఖపట్నం

ఏ పని లోనూ జయం కల్గడం లేదు.

ఏడుస్తూ వ్యవసాయం చేయకూడదు తమ్ముడూ ఉత్సాహం అనే ఆయుధం చేత వుంటే— ఏ రోగాన్నైనా గెల్వవచ్చు. ఏ పనైనా సాధించవచ్చు.

వి. వి. ఆర్. న్యూఢిల్లీ.

మా ఢిల్లీ తెలుగు అసోసియేషన్ తరపున మీతో సంగీత కచేరి ఏర్పాటు చేద్దామనుకుంటున్నాం అంగీకరిస్తారా?

బాబోయ్! తీరా నే ఒప్పేసుకుంటే బాధపడాలి. పోనీ . . . ఆ వూళ్ళోనే నాకంటే బాగా పాడే నా స్నేహితురాళ్ళున్నారు. ఎడ్రసు చెప్పనా? ఖర్చులు కలిసివస్తాయి!!

ఆంధ్రపత్రిక రాగానే మీరిచ్చే జవాబుల కోసం అందరూ ఆత్రంగా చూస్తారు కారణం? అంత ఆకర్షణ ఏంటండీ?

ఏంలేదు వెంకటేశ్వరరావుగారూ, 'ఆడదానికింత పొగరేమిటు'ని తిట్టుకుంటూ యీ వారం ఎవరి మీద విరుచుకుపడిందోనన్న కుతూహలాన్ని చంపుకోలేక కొందరు చూస్తారు. 'ఏముందీ, ఈ మాత్రం నేను రాయలేనా' అంటూ ఎలావున్నాయో చూద్దామని చదివి చూస్తారు కొందరు . . . ఇంకా కొందరున్నారు . . వారం వారం చంపుతోంది, అబ్బ ఈ వారం లేదు బ్రతికాం అనుకుని హఠాత్తుగా ప్రశ్నావళి చూసి వళ్ళు కొరికి చదివి—తిన్నగా ఎడిటరుగారికి రాస్తారు— ఈవిడ నోరు మూయించండి అని . . . లోకోభిన్నరుచికదా!

జి. బి. ఎస్. వైదన.

మీకు మూడు వైసన్‌లు ఉన్నారు కదా?

నాకు ఆడదానికి వైసన్ గుర్తు వేయడం మా నాన్న నేర్పించలేదు. కళ్ళాలు కాకపడి అమ్మాయిలు పోయి అబ్బాయిలు వైసన్‌లుగాని అమ్మాయిలెలా అవుతారండీ?

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna

నాణ్యమైన పురుగుమందులకు పెట్టింది పేరు

SPI

SPI





మీ పంటలను చీడపురుగులనుండి
రక్షించుటకు అధిక శక్తివంతమైన
పురుగుమందులు అవసరం.
నాణ్యమైన
S. P. I. బ్రాండ్
పురుగుమందులను, తెగుళ్ళమందులను వాడి
మీ పంటలను
తెగుళ్ళనుండి, చీడపురుగులనుండి
రక్షించుకొండి.
అధికలాభాలను పొందండి.

తయారుచేయువారు: శ్రీపద్మజా ఇన్‌సెక్టిసైడ్స్, గుంటూరు.3

PHONES, OFFICE: 21947, FACTORY: 20166, RES: 21066.

సంక్రాంతి పండుగ సందర్భములో మా ఖాతాదారులకు శ్రేయోభిలాషులకు శుభాభినందనలు. పద్మజా యిన్సెక్టిసైడ్సుతో అధిక లాభములు పొందండి.

Regd. No. H/VJ - 41 ANDHRA SACHITRA VARA PATRIKA

